మన సమగ్ర

# ప్రజావాణి

తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | శనివారం | 19.07.2026 | సంపుటి : 01 | సంచిక : 196 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 19.07.2026 | Volume : 01 | Issue : 196 | Pages : 12 | Cost : 2/- |


# 'విక్రమ్-1'ప్రయోగం విజయవంతం





భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం

స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం

తొలుత ఇంధన ప్రక్రియలో సాంకేతిక లోపం

అరగంటలోపే సరిదిద్ది పూర్తి చేసిన షార్

ప్రైవేట్ రంగంలో తొలి రాకెట్ కావడంతో సర్వత్రా హర్షం

ప్రయోగాన్ని వీక్షించిన లోకేశ్, ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు

2లో.

# జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన



72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రకటించిన కేంద్రం

ఉత్తమ నటులుగా మమ్ముట్టి, కార్తీక్ ఆర్యన్.. ఉత్తమ నటిగా యామి గౌతమ్

తెలుగులో పలు విభాగాల్లో సత్తా చాటిన 'పుష్ప 2', 'ఖల్కి', 'కమిటీ కుర్రోళ్లు'

ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా 'ఆర్టికల్ 370', ఉత్తమ వినోదాత్మక చిత్రంగా 'ఖల్కి'

ఉత్తమ దర్శకుడిగా 'అమరన్' చిత్రానికి రాజ్ కుమార్ పెరియసామి



**న్యూఢిల్లీ,జూలై 18 :**
72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు చిత్రాలు అదరగొట్టాయి. 2024 సంవత్సరానికి గానూ వివిధ కేటగిరీల్లో పలు తెలుగు చిత్రాలకు అవార్డులు దక్కాయి. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అంతేకాదు, ఉత్తమ మేకప్ విభాగంలోనూ అవార్డు వరించింది. కొత్త నటులతో దర్శకుడు యదువంశీ రూపొందించి ఈ చిత్రానికి మెగా డాటర్ మిగతా 2లో...

# గోదావరిలో విషాదం..

## చేపలు పట్టేందుకు వెళ్లి ఐదుగురు గిరిజనుల మృతి



చంద్రబాబు, పవన్ దిగ్భ్రాంతి

పోలవరం జిల్లా ఎటపాక లో విషాదకర ఘటన

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న చంద్రబాబు

ఈ ఉదంతం కలచివేసిందన్న పవన్

**పోలవరం జూలై 18 :**
పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు స్థానికులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు ఇలా మృత్యువాత పడటం అత్యంత విచారకరమని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మిగతా 2లో...

# లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

## బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ ఘాటు విమర్శలు



జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏవీ

కొలువుల కుంభమేళా కాదు.. కుంభకోణాల కుంభమేళా

ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయి

తెలంగాణలో లూటీ జరుగుతోంది

మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోంది

చాయ్ పే చర్చాను మరచిన రాహుల్

**హైదరాబాద్,జూలై 18 :**
ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తానని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీకి తెలుగు రాదు.. మన బాధ తెల్వదు అని అన్నారు. అశోక్‌నగర్‌లో చాయ్‌పే చర్చా పెట్టింది

మిగతా 2లో...

# సోనమ్ వాంగ్ చుక్ నిరాహారదీక్ష భగ్నం

హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం

సఫ్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించి చికిత్స



2లో.

# ఆహార కల్తీ నిరోధానికి పటిష్టమైన చట్టం



ప్రజల ప్రాణాలతో చెలగామడితే కఠిన చర్యలు

ప్రపంచ దేశాల్లో అమలవుతున్న విధానాలపై అధ్యయనం

సేంద్రియ ఉత్పత్తుల పేరుతో విచ్చలవిడిగా అమ్మకాలు

వాటి స్వచ్ఛతపైనా ఇకనుంచి పరిశీలిన

అసెంబ్లీలో చర్చించి సమగ్ర చట్టం రూపకల్పన

ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,జూలై 18 :**
ఆహార, ఔషధాల కల్తీని నిరోధించేందుకు కఠిన చట్టం రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు, ఆహార పదార్థాల కల్తీ వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు.

మిగతా 2లో...

# పవన్ కళ్యాణ్‌కు లోకేశ్ పరామర్శ

## త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



**హైదరాబాద్‌జూలై 18 :**
కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. హైదరాబాద్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్‌ను కలిసిన ఆయన.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటించి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఇటీవల ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో పవన్ కల్యాణ్ శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ దిన్షా పార్థీవాలా నేతృత్వంలో వైద్యుల బృందం పవన్ కుడి భుజానికి సర్జరీ చేసింది.

# అందెశ్రీని, గద్దర్‌ను అవమానించిన కెసిఆర్




దొరల గడీల ముందు మోకరిల్లని కవి అందెశ్రీ -వేల ఎకరాల్లో ఫామ్‌హౌజ్‌లతో కులకుతున్న నేతలు

నేనున్నంత వరకు బిఆర్ఎస్ అధికారంలోకి రావడం కల్ల -నిరుద్యోగులను మోసం చేసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు

అందెశ్రీ స్మృతివనం శంకుస్థాపనలో సిఎం రేవంత్ విమర్శలు

**హైదరాబాద్,జూలై 18 :**
దొరల గడీల ముందు మోకరిల్లనని ధైర్యంగా చెప్పిన కవి అందెశ్రీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవిగా, గాయకుడిగా తెలంగాణ సమాజానికి సుపరిచితులైన ఆయన.. తనకు ఆత్మబంధువని చెప్పారు. ఆయన జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్‌లో 'అందెశ్రీ స్మృతివనం' నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందెశ్రీని ఆనాటి ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజా గాయకుడు గద్దర్‌ను కూడా ప్రగతిభవన్ గేటు మిగతా 2లో...

# అందెశ్రీని, గద్దర్‌ను అవమానించిన కెసిఆర్

**మొదటిపేజీ తరువాయి**

ఎదుట ఎర్రటి ఎండలో నిలబెట్టారని విమర్శించారు. వారిద్దరన్నీ అవమానించినప్పుడే దొరలను సాగనంపాలని జనం నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం, ఆయన తనకు ఆత్మబంధువని, కుటుంబ సభ్యుడిగా, పెద్దన్నగా భావించానని అన్నారు. అందెశ్రీ పాటలు లక్షలాది మందిలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపాయని, తనలోనూ ఉద్యమ చైతన్యాన్ని రగిలించాయని పేర్కొన్నారు. గడీల ముందు మోకరిల్లనని చెప్పిన కవి అందెశ్రీ ఎప్పుడూ దొరల గడప తొక్కలేదని, ఆయన గానంలో గొప్పతనం, సమాజానికి మార్గనిర్దేశం చేసే శక్తి ఉందన్నారు. ఒకప్పుడు నిర్బంధానికి గురైన అందెశ్రీ పాటే నేడు తెలంగాణ రాష్ట్ర గీతంగా మారడం చారిత్రక విషయమని చెప్పారు. ఆనాటి ప్రభుత్వం అందెశ్రీని అవమానించిందని, అలాగే ప్రజాకవి గద్దర్‌ను ప్రగతిభవన్ ఎదుట ఎండలో నిలబెట్టిన ఘటనను కూడా సీఎం గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గ్రూప్ పరీక్షలు నిర్వహించి నిజంగా ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. కేవలం నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్లు లీక్ చేయడం ద్వారా కోట్లు



సంపాదించారని ఆరోపించారు. తమ కుటుంబ సభ్యులు, బంధువులకే ఉద్యోగాలు, పదవులు కట్టబెట్టారని, కష్టపడి చదివిన నిరుద్యోగులను నిరాశపరిచారని విమర్శించారు. గతంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలను ప్రస్తావించిన సీఎం, తెలంగాణను శవాలమయంగా మార్చింది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్న ఆయన, గత ప్రభుత్వం రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి ఫామ్‌హౌస్ రాజకీయాలు చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ నోటిఫికేషన్లు ఇస్తే ఈ ప్రభుత్వం ఉద్యోగాలిచ్చిందని ప్రతిపక్ష నేతలు నిస్సిగ్గుగా చెబుతున్నారని సీఎం మండిపడ్డారు. నిరుద్యోగులు, ఉద్యోగ నియామకాల గురించి ఒక్క రోజైనా బీఆర్ఎస్ పాలకులు ఆలోచించారా? 16 ఏళ్ల తర్వాత.. మేం అధికారంలోకి వచ్చాక గ్రూప్-1 నిర్వహించాం. బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలిచ్చాం. తల్లిదండ్రుల సాక్షిగా వారందరికీ ఉద్యోగ నియామక పత్రాలిచ్చాం. కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం శ్రీమంతుల్ని చేసింది. అలాంటి రాష్ట్రానికి వాళ్లు తిరిగి ఏమిచ్చారు? ఉన్నదంతా దోచుకున్నారు. కేసీఆర్ 1000 ఎకరాల్లో, కేటీఆర్ 100 ఎకరాల్లో, హరీశ్‌రావు 50 ఎకరాల్లో, కవిత 25 ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. మీరు

నిజాం రాజును మించిన ధనవంతులుగా ఎలా మారారు? కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు అప్పుడే క్షమించారని అనుకుంటున్నారా? నేను ఉన్నంతవరకు మరోసారి మీ సర్కారును రానివ్వను. తెలంగాణను దోచుకోవాలని చూస్తే.. అందెశ్రీ మళ్లీ పాటై పుడతాడని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఆహార కల్తీ నిరోధానికి పటిష్టమైన చట్టం

**మొదటిపేజీ తరువాయి**

ఆహార, ఔషధ కల్తీ నియంత్రణపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు.. పండ్లు త్వరగా మగ్గేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండటంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వాడటంతో పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకోవడానికి విదేశాలు నిరాకరిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. మార్కెట్‌లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో భారీ ధరలకు అమ్ముతున్నారని, అవి సేంద్రియ ఉత్పత్తులేనని నిర్ధరించేందుకు సరైన వ్యవస్థలు లేవన్నారు. ఈ నేపథ్యంలో కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలకు వెళ్లి అక్కడి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రంగా చర్చించడంతో పాటు.. ప్రజల అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. కల్తీలకు సంబంధించి సమాచార సేకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కల్తీల నిరోధానికి సంబంధించి ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టులో వచ్చే లోటుపాట్ల ఆధారంగా ముందుకు సాగాలని సీఎం దిశానిర్దేశర చేశారు.ఈ క్రమంలో తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ చట్టంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరించిన అనంతరం బిల్లుకు తుది రూపం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. కల్తీల నియంత్రణలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో అమలవుతున్న చట్టాలు, విధానాలను అధ్యయనం చేసి వాటిలో ఉత్తమ పద్ధతులను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలి దశలో 'క్యూర్' ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ వ్యవస్థను అమలు చేసి, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపింది. సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. రసాయన అవశేషాలు, కల్తీ కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని సీఎం పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, కల్తీలకు పాల్పడే వారిపై ఇకపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సమీక్షలో డిజిపి ఆనంద్, సిఎస్ సంజయ్ జాజు తదితరులు పాల్గొన్నారు.

# 'విక్రమ్-1'ప్రయోగం విజయవంతం

**శ్రీహరికోట,జూలై 18**

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. శ్రీహరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి చేపట్టిన ప్రయోగం విజయవంతం అయ్యింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రైవేట్ స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ రూపొందించింది. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైంది. దీంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంతరిక్ష కార్యక్రమాలు సహా భారత ప్రైవేటు రంగం కూడా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపగల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటినట్లు అయ్యింది. వాస్తవానికి ఉదయం 11.30 గంటలకు ప్రయోగం జరగాల్సి ఉండగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగానికి స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు పరిశీలనలు చేపట్టి ఇంధన ప్రక్రియలో తలెత్తిన సమస్యను గుర్తించి సరిచేశారు. 35 నిమిషాల తర్వాత తిరిగి రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్.. సాంకేతిక పేలోడ్‌లు సహా ప్రధాని నరేంద్ర మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అని రాసి పంపిన ప్రత్యేక పోస్ట్‌కార్డును అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. వీటితో పాటు కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన 'కాస్మిక్ బ్లూమ్' ఆర్ట్‌వర్క్, విక్రమ్-1 రాకెట్ సూక్ష్మ ప్రతిరూపాన్నీ నింగిలోకి పంపారు. దీనిపై సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖుల సూక్ష్మరూపాలను చెక్కారు. అంతేకాకుండా.. ఈ ప్రయోగం విజయవంతం కావాలని కాంక్షిస్తూ స్కైరూట్ టీమ్ సహా ఇస్రో మాజీ ఛైర్మన్లు, శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు, ఇతరులు పంపిన డజన్ల కొద్దీ చేతిరాత పోస్ట్‌కార్డులనూ ప్రత్యేక పేలోడ్ బాక్స్‌లో భద్రపరిచారు. స్కైరూట్ సంస్థ 'మిషన్ ఆగమన్' పేరిట ఈ ప్రయోగం చేపట్టింది. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటాల్ ప్రయోగాల యుగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ మిషన్‌కు ఆ పేరు పెట్టింది. విక్రమ్-1 ద్వారా గ్రహాస్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్‌డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ పేలోడ్‌లు సహా స్కైరూట్‌కు చెందిన 'స్కోప్'ను కూడా అంతరిక్షంలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్‌లోని ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును అంతరిక్ష ప్రయాణంలో పరీక్షించి తద్వారా కీలక సమాచారం రాబట్టనున్నారు. దీంతో రానున్న కాలంలో వాణిజ్య ప్రయోగాల అవసరాలకు సాంకేతిక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా స్కైరూట్ ముందడుగేస్తోంది.ఇక.. సుమారు ఏడంతస్తుల భవనం ఎత్తులో రూపొందిన విక్రమ్-1 పూర్తిగా కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో తయారైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన 3డీ ప్రింటెడ్ ఇంజిన్లు, ఘన ఇంధన బూస్టర్లతో పనిచేసే ఈ రాకెట్ 350 కిలోల వరకు చిన్న ఉపగ్రహాలను 450 కిలోమీటర్ల ఎత్తులోని లోఎర్త్ ఆర్బిట్ లో ప్రవేశపెట్టే సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2022లో విక్రమ్-ఎస్ ద్వారా తొలి ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా కక్ష్యలోకి పంపిన స్కైరూట్.. ఇప్పుడు విక్రమ్-1తో తొలి దేశీయ ప్రైవేట్ ఆర్బిటాల్ ప్రయోగం చేపట్టింది. ఈ ప్రయోగాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా వీక్షించారు. కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శ్రీహరికోటకు వెళ్లిన లోకేశ్.. ఇస్రో గ్యాలరీ నుంచి 'విక్రమ్-1' ప్రయోగాన్ని వీక్షించారు.

ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన

**మొదటిపేజీ తరువాయి**

నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. బాక్సాఫీస్‌తో పాటు ఓటీటీలోనూ అదరగొట్టిన ఈ మూవీ ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యత, మతసామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన చిత్రంగా వివిధ విభాగాల్లో మెరిసింది. ఇక నాగ్ అశ్విన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులను దక్కించుకుంది. అద్భుతమైన సెట్స్, విజువల్స్‌తో అలరించినందుకు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ అవార్డుతో పాటు, ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. 'ఎంత గొప్పగా ఆడావు అన్నది ముఖ్యం కాదు.. ఎప్పుడు ఆపావన్నదే ముఖ్యం, 'ఒక్క రోజులో ఒక అరగంట నాకు నచ్చినట్టు గడవలేదు. దానికి జీవితాంతం ఏడుస్తూ కూర్చోలేను కదా' వంటి సంభాషణలతో అలరించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. ఇలాంటి అద్భుతమైన సంభాషణలను రాసి జీవిత సత్యాలెన్నో చెప్పిన దర్శకుడు వెంకీ అట్లూరి ఉత్తమ రచయితగా జాతీయ అవార్డు దక్కింది. మాస్‌నే కాదు, బాక్సాఫీస్‌ను ఓ ఊపు ఊపేసిన చిత్రం 'పుష్ప2'. ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఈ మూవీని ఆద్యంతం అలరించేలా తీర్చిదిద్దిన దర్శకుడు సుకుమార్ ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత కేటగిరిలో అవార్డుకు ఎంపిక కాగా, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా దీపాలి నూర్, సీతల్ శర్మలకు అవార్డు దక్కింది. చిన్న చిత్రం కాదు.. ప్రతి ఒక్కరి మనసుల్ని హత్తుకునేంత పెద్ద చిత్రమనించింది '35- చిన్న కథ కాదు'. ఇప్పుడు జాతీయ అవార్డుల్లో ఉత్తమ బాలల చిత్రంతో పాటు, ఉత్తమ బాల నటుడిగా అరుణ్‌దేవ్ పోతుల అవార్డుకు ఎంపికయ్యారు.

# గోదావరిలో విషాదం..

**మొదటిపేజీ తరువాయి**

ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే చంద్రబాబు అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందిన తుర్రం భారతి, ఊకే సుశీల, ఊకే లక్ష్మి, బాసిబోయిన బాలరాజు, ఊకే రమేశ్ అనే ఐదుగురు ఈ దుర్ఘటనలో మరణించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. బాధిత కుటుంబాలకు తక్షణమే అవసరమైన ఆర్థిక, నిత్యావసర సహాయ సహకారాలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ దారుణ ఉదంతం తనను తీవ్రంగా కలిచివేసిందనిపవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆయన పోలవరం జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి, ఘటనకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. ప్రభుత్వం తరఫున వారికి ఎలాంటి లోటు రాకుండా సహాయ చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ ప్రమాదంపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఆమె ఫోన్‌లో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సాధారణంగా చేపల వేటకు వెళ్లే ప్రాంతంలో ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తక్షణ ప్రభుత్వ సాయం అందేలా చూడాలని జిల్లా యంత్రాంగానికి స్పష్టం చేస్తూ... మృతుల కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు.

# సోనమ్ వాంగ్ చుక్ నిరాహారదీక్ష భగ్నం

## హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం

## సప్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించి చికిత్స

**న్యూఢిల్లీ,జూలై 18,** ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 21 రోజులుగా నిరాహారదీక్ష చేస్తోన్న పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను శపోలీసులు బలవంతంగా శనివారం ఆసుపత్రికి తరలించారు. ఆయనకు తగిన వైద్యసహాయం అందించాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో నిరసన ప్రాంతం నుంచి పోలీసులు బలవంతంగా తీసుకెళ్లారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో లోపాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో గత నెలాఖరులో దీక్ష ప్రారంభించగా.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆయన్ను సప్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. కోర్టు ఆదేశాల ప్రకారం వాంగ్‌చుక్‌ను తరలిస్తోన్న సమయంలో నిరసనకారులు అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉంది. జంతర్‌మంతర్ వద్ద నిరసనకారులు శాంతియుతంగా వ్యవహరించా లని, వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని కోరుతున్నామని ఢిల్లీ పోలీసులు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తన అనుమతి లేకుండా తన భర్తకు ఎలాంటి చికిత్సా అందించొద్దని వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జె ఆంగ్మో డిమాండ్ చేశారు. ఆయన సప్దర్‌జంగ్ ఆసుపత్రిలో ఉన్నారు. నా అనుమతిలేకుండా చికిత్స ప్రారంభించవద్దు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రతిఒక్కరిని బాధ్యుల్ని చేస్తాను. ఆయన నిన్న బాగానే కనిపించారు. ఆసుపత్రికి తీసుకురావాల్సిన అవసరం లేదు. మా వైద్యుడి అనుమతి లేకుండా ఏ చికిత్సా అందించడానికి వీలు లేదు. అది మా హక్కు అని మీడియాతో మాట్లాడారు.

### వాంగ్‌చుక్ తరలింపుతో దీక్షకు దిగిన దీప్కే

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆసుపత్రికి తరలించడంతో ఈ ఉద్యమం ఆగిపోదని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. ఇక నుంచి తాను నిరవధిక నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారు. ఈ రోజు నుంచి దీక్ష ప్రారంభిస్తున్నాను. వెనకడుగు వేయొద్దని మద్దతుదారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి ఒక్కరు జంతర్‌మంతర్‌కు రావాలని కోరుతున్నాను. జులై 20న జరగాల్సిన పాదయాత్రను కొనసాగిస్తాం అని వెల్లడించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కొన్ని వారాల క్రితం కాక్రోచ్ పార్టీ తొలుత ఢిల్లీలో నిరసనలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే వాంగ్‌చుక్ నిరాహార దీక్ష ప్రారంభించారు. జులై 20న పార్లమెంట్‌కు శాంతియుత మార్చ్ 'చలో సంసద్'ను నిర్వహించనున్నట్లు కాక్రోచ్ పార్టీ ఇప్పటికే ప్రకటించింది. ఆ రోజునే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం వాంగ్‌చుక్‌ను ఉంచిన సప్దర్‌జంగ్ ఆసుపత్రి వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ప్రకటన విడుదల చేశారు. నిరాహార దీక్ష కారణంగా ఆయన బలహీనపడ్డారు. డీహైడ్రేషన్‌కు గురయ్యారు. నిరంతర వైద్యపర్యవేక్షణ, చికిత్స అందిచాల్సిన అవసరం ఉందని వెల్లడించారు.

# లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

**మొదటిపేజీ తరువాయి**

అసలు రాహుల్‌గాంధీకి గుర్తుందా అని ప్రశ్నించారు. యువత తలరాత మారుస్తానని అబద్ధపు హామీలు ఇచ్చారని.. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీశారు. డిగ్రీ విద్యార్థినులకు స్కూటీలు ఏమయ్యాయి? విద్యా భరోసా ఏమైందని అడిగారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయని.. తెలంగాణలో లూటీ జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోందని ఆరోపించారు. కొలువుల కుంభమేళా అని చెప్పి.. కుంభకోణాల కుంభమేళా చేస్తున్నారని మండిడ్డారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు అడిగితే ఉరికించి కొడుతున్నారని కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ మండిపడ్డారు. డిసెంబర్ 9 నుంచి ఉద్యోగ పర్వం కాదు.. ఉన్మాదపర్వం చూపిస్తున్నారని అన్నారు. నిరుద్యోగుల పట్ల దౌర్జన్య కాండ కొనసాగుతోందని తెలిపారు. రాహుల్ గాంధీకి నిరుద్యోగుల ఆక్రోశం కనబడటం లేదా అని నిలదీశారు. నిరుద్యోగ అభ్యర్థుల శోకాలు వినిపించడం లేదా అని ప్రశ్నించారు. సిటీ సెంట్రల్ లైబ్రరీలో దాడులు, ఓయూలో నిర్బంధాలు కనిపించడం లేదా అని అడిగారు. ఢిల్లీలో రాజ్యాంగం చేత పట్టుకుని రాహుల్ గాంధీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. హైదరాబాద్ నడిబొడ్డున ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే పట్టించుకునే వారే లేరని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు వదిలిపెట్టనని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. నవంబర్ 22న అవినీతి సొమ్ముతో జాబ్ క్యాలెండర్‌పై యాడ్‌లు వేశారని గుర్తుచేశారు. కానీ ఇవాళ జాబులు లేవు.. జవాబులు లేవని విమర్శించారు. ఉద్యోగాలు లేవు.. క్యాలెండర్ మారినా.. జాబ్ క్యాలెండర్‌కు దిక్కు లేదని అన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితాలుగా మారిందని విమర్శించారు. చరిత్రను మరిచిపోతే భవిష్యత్ తరాలు క్షమించవని హెచ్చరించారు. చరిత్రలు, ఇతిహాసాలు, పురాణాలు చదవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. తెలంగాణ ఉద్యమాల్లో చావగొట్టిన వాళ్లే మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. కాంగ్రెస్ అలవిగాని హామీలు నమ్మి తెలంగాణ యువత మోసపోయింద్రు అని తెలిపారు. 1952, 1969లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ యువత గుండెల్లో గుణపాలు నింపిందని గుర్తుచేశారు. వేలమంది యువత ప్రాణాలు తీసుకున్నా కాంగ్రెస్‌కు రక్తదాహం తీరడం లేదని అన్నారు. మన రక్తం పొలాల మీద చల్లాలని చిల్లరమాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతు, యూత్, మహిళ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ అనేక



హామీలు ఇచ్చిందని తెలిపారు. ఓటు కోసం కోటి మోసాలు చేస్తున్న కాంగ్రెస్ తీరు దేశానికి తెలియాలన్నారు. రేపటి తెలంగాణ నిర్మాతలు మీరు.. భవిష్యత్ నిర్ణేతలు మీరే అని యువతను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అలాంటి యువతను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తున్నదని మండిపడ్డారు. మీకు జరిగిన మోసం, వంచనను గుర్తుచేసుకుని కాంగ్రెస్‌కు

బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సరిగ్గా 38 నెలల కింద ఇదే సరూర్ నగర్ స్టేడియం సాక్షిగా తెలంగాణ యువత దగా పడిందని తెలిపారు. నిరుద్యోగులను వంచించిన దగాకోరులు కాంగ్రెస్ నాయకులు అని పేర్కొన్నారు. హైకమాండ్ తరలివచ్చి మాయామశ్చీంద్ర కార్యక్రమం ఇక్కడ చేశారని ఎద్దేవా చేశారు. యూత్ డిక్లరేషన్ పేరిట దుర్మార్గమైన వాగ్దానాల వరద పాటించారని మండిపడ్డారు. పాత కేటుగాళ్లు.. కొత్త డూప్లికేట్లు వచ్చి యువతపై లేని ప్రేమను కనబరిచారని తెలిపారు. యూత్‌కు ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చారా అని నిలదీశారు. ప్రైవేటు కంపెనీల్లో 75 శాతం రిజర్వేషన్ వచ్చిందా అని అడిగారు. కాలేజీ విద్యార్థినులకు స్కూటీలు వచ్చాయా? యువతకు రూ.10లక్షల రుణాలు వచ్చాయా? ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వచ్చాయా? అని ప్రశ్నించారు. నాలుగు ట్రిపుల్‌ఐటీలు, మూడు యూనివర్సిటీలు వచ్చాయా? నెలకు రూ.4వేల భృతి వచ్చిందా? పదో తరగతిలో రూ.10వేలు, ఇంటర్ పాసైతే రూ.15వేలు వచ్చాయా? డిగ్రీ ఉత్తీర్ణులతై లక్ష వచ్చాయా? పీహెచ్‌డీ పాసైతే రూ.5లక్షలు వచ్చాయా? అని ప్రశ్నించారు. ఇంత మోసానికి పాల్పడిన వారిని ఏమనాలో ఆలోచించాలని సూచించారు. దగుల్బాజీలా.. దోకేబాజ్‌లు అనాలో మీరే



ఆలోచించాలన్నారు. జిత్తులమారి ముసలి నక్క కాంగ్రెస్ యువజనాన్ని తెలివిగా చిత్తు చేసిందని కేటీఆర్ విమర్శించారు. 60 ఏళ్లు నెత్తురు మరిగిన కాంగ్రెస్ యువతను ఎలా మోసం చేసిందో గుర్తించాలన్నారు. కాంగ్రెస్ మోసపు వలలో పడిపోయి గోసపడుతున్నారని తెలిపారు. 31 నెలలు గడిచాయి.. నిరుద్యోగులకు కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. మాటతప్పి వంచించి, నమ్మించి నట్టేట ముంచి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. యువతరంతో

## మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా చిన్నరోల్ల భువనచేంద్ర నియమకం



**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి జూలై. 18** మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు సూచనల మేరకు మెదక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మదుగుల గంగాధర్ నియమిక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా భువనచంద్రకు నియమిక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భువన చంద్ర మాట్లాడుతూ. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. సోషల్ మీడియా వేదికల ధార కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు. ప్రజా సమస్యలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరియు పార్టీ చేపట్టే కార్యక్రమాలని ప్రజల్లోకి మరింత తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. పార్టీ బలోపేతానికి యువతను సోషల్ మీడియా కార్యకర్తలను సమన్యాయం చేస్తూ ప్రజలకు పార్టీ కార్యక్రమాలను చేరవేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ బాధ్యత అప్పగించిన డా. మైనంపల్లి రోహిత్ రావు గారికి. మెదక్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్ తో పాటు పార్టీ రాష్ట. జిల్లా నాయకత్వాన్ని ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా నిజాయితీతో పని చేస్తూ సంస్థ బలోపేద్దానికి తనవంతు కృషి చేస్తానని చిన్నారోళ్ల భువనచేంద్ర పేర్కొన్నారు..

## సరూర్ నగర్ వేదికగా కాంగ్రెస్ వంచనను ఎండగట్టిన బీఆర్ఎస్

- యువ సంగ్రామ సదస్సు లో ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి







**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 18 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** యూత్ డిక్లరేషన్ పేరుతో రాష్ట్ర యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మకద్రోహానికి పాల్పడిందని ఆరోపిస్తూ ముఖ్య అతిథిగా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సు శనివారం నాడు ఘనంగా జరిగింది. ఈ సదస్సుకు ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. యువత సమస్యలు, నిరుద్యోగుల ఆవేదనలు, ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నాయకత్వం గళం విప్పగా, పెద్ద సంఖ్యలో యువత, పార్టీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన హామీలపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చెట్టును ఢీకొన్న ద్విచక్ర వాహనం యువకుడి దుర్మరణం

- జేపీ తండాకు చెందిన భూక్యా గణేశ్ నాయక్ మృతి
- కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు





**ప్రజావాణి,నంగునూరు, జూలై 18:** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేటలో నంగునూరు సిద్దిపేట రహదారిపై శనివారం మధ్యాహ్నం చోటు చేసుకున్న విషాదకర రోడ్డు ప్రమాదం జేపీ తండా గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. జీవితంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఓ యువకుడు క్షణాల్లో మృత్యువాత పడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. జేపీ తండా గ్రామానికి చెందిన భూక్యా గణేశ్ నాయక్ (27) శనివారం తన ద్విచక్ర వాహనంపై నంగునూరు వెళ్తుండగా సిద్ధన్నపేట సమీపంలోని పెట్రోల్ బంకు సమీపంలో ప్రమాదానికి గురయ్యాడు. ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. దీంతో భూక్యా గణేశ్ నాయక్ తీవ్ర గాయాలపాలై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ప్రమాదం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో గణేశ్ నాయక్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్ధిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. యువకుడి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యుల రోదనలు అక్కడున్న వారిని కలచి వేశాయి. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు భూక్యా బుజ్జమ్మ, భూక్యా శంకర్ విలపించిన తీరు హృదయ విదారకంగా మారింది. ఐటీఐ చదివిన తమ కుమారుడు ఆసరాగా నిలబడే సమయంలో రహదారి ప్రమాదంలో మృతి చెందడం ఆ కుటుంబంలో విషాదం నింపింది. గ్రామానికి చెందిన యువకుడు కావడంతో ఈ విషాద వార్త తెలిసిన వెంటనే జేపీ తండా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. గణేశ్ నాయక్ మృతి జీపీ తండా గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. చిన్న వయస్సులోనే యువకుడు ప్రాణాలు కోల్పోవడం పట్ల గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఒక్క క్షణం నిర్లక్ష్యం.. ఓ కుటుంబంలో తీరని విషాదాన్ని మిగిల్చింది. గణేశ్ నాయక్ మృతి జేపీ తండా గ్రామ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

## వీర్నపల్లి నుండి చలో సరూర్ నగర్

- బి ఆర్ ఎస్ పార్టీ యువసంగ్రామ సభకు

**వీర్నపల్లి జూలై 18 ప్రజావాణి:** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం నుండి సరూర్ నగర్ లో జరుగుతున్నా బి ఆర్ ఎస్ పార్టీ యువసంగ్రామ సభకు వీర్నపల్లి మండల యువజన విభాగం అధ్యక్షులు సామల్ల దేవరాజ్ ఆధ్వర్యంలో వెళ్లిన నాయకులు కార్యకర్తలు సభకు తరలి వెళ్లారు




## నాణ్యమైన విద్యుత్ అందించాలి

- నాణ్యమైన విద్యుత్ అందించాలి
- సబ్‌స్టేషన్ ఎదుట రైతుల భారీ నిరసన




**జైపూర్,జూలై 18,ప్రజావాణి:** వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండలంలోని కుందారం గ్రామానికి చెందిన రైతులు శనివారం స్థానిక సబ్‌స్టేషన్ ఎదుట భారీ నిరసన చేపట్టారు. విద్యుత్ కోతలను నిరసిస్తూ అధికారులకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ.. ఒకవైపు వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయే దశకు చేరుకుని దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు మార్కెట్‌లో రసాయన ఎరువులు సకాలంలో దొరకడం లేదని, అధికారుల పర్యవేక్షణా లోపం వల్ల ఎరువులన్నీ బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయని మండిపడ్డారు.

పెట్టుబడులు భారం.. ఎరువుల కొరతతో అల్లాడుతున్న రైతాంగం ఎరువుల కొరతతో అల్లాడిపోతున్న తరుణంలో,విపరీతంగా పెరిగిన పెట్టుబడులు తమను మరింత కుంగదీస్తున్నాయని రైతులు కన్నీటిపర్యంతమయ్యారు. ఇలాంటి సంక్షోభ సమయంలో తోడైన విద్యుత్ కోతలు తమ ఉనికికే ముప్పు తెస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించాలి ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. చేతికందివచ్చిన పంటలను కాపాడుకునేందుకు వీలుగా విద్యుత్ అంతరాయాలను పూర్తిగా అరికట్టి, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని కోరారు.

## మెదక్ ఖిల్లా ను సందర్శించిన ప్రముఖ సినీ నటుడు మంచు విష్ణు

**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి జూలై 18.** తెలంగాణలోనే పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెదక్ పట్టణంలోని చారిత్రాత్మక మెదక్ ఖిల్లా ను ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ సిఎస్ఐ చర్చ్ ను సందర్శించారు. ఖిల్లా లోని చారిత్రిక నిర్మాలను పరిశీలిస్తూ వాటి విశిష్టతను. చర్చి గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంచు విష్ణు మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యత కలిగిన మెదక్ ఖిల్లా ను రాష్ట్రంలోని ప్రముఖ పర్యటనక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటే దేశ విదేశీయుల నుంచి పర్యాటకులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే తాను నిర్మించబోయే తదుపరి సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను మెదక్ ఖిల్లాలో చిత్రీకరించే ఆలోచన ఉందని తెలిపారు. అనంతరం చర్చిను సందర్శించుకోవడం తదుపరి సినిమాకు సంబంధించిన కొన్ని సమావేశాలను మెదక్ లో చిత్రీకరించే ఆలోచన ఉంది అని తెలిపారు. చర్చ్ ను సందర్శించుకోవడం చాలా సంతోషంగా



ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు "కలెక్టర్ నాగేష్ " టూరిజం జిల్లా అధికారి రమేష్. మున్సిపల్ చైర్ పర్సన్ " కానుగు రాధిక భూపతి రాజ్ " వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు. మందుగుల్ల గంగాధర్. గంట



సంపత్. అఖిల్. హరిత. అరుణ. బాల్రాజ్. నవీన్. కో ఆప్షన్ తహేర్ నాయకులు బొజ్జ పవన్. రాగి అశోక్. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

## ఘనంగా ప్రజాకవి అందెశ్రీ జయంతి వేడుకలు

**జైపూర్,జూలై18,ప్రజావాణి:** జైపూర్ మండలంలోని ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అధికారిక గేయ రచయిత, ప్రజాకవి అందెశ్రీ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కె. రమేష్ బాబు మాట్లాడుతూ... అందెశ్రీ సాహిత్యం సమాజ చైతన్యానికి ఊపిరి పోసిందని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆయన రాసిన పాటలు ప్రజల్లో ఎంతో స్ఫూర్తిని రగిల్చాయని, ఆయన




జీవిత ప్రస్థానం విద్యార్థులందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు.

పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలి:ఇదే వేదికగా పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపించాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ క్రమంలో, విద్యార్థులను ప్రతిరోజూ బడికి పంపిస్తామని తండ్రుల చేత ప్రత్యేకంగా వాగ్దానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. మంజుల, ఎం. విజయలక్ష్మి, ఎం. సత్తిరెడ్డి, జి. చక్రధర్, డి. సహదేవ్, జి. సంధ్యారాణి, ఎన్. పద్మ, జి. రవీందర్, బి. నవీన్ కుమార్, కనకయ్య, అరుణ్ లతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక దృష్టి సారించాలి:

- కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 18** పెండింగ్ సంక్షేమ నిధుల వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశం గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలల్లో ఒక్క సీటు కూడా ఖాళీ ఉండొద్దు ఐడీఓసీలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ రాంరెడ్డి, అదనపు కలెక్టర్లు బి. శ్రీరాములు, జె. అరుణశ్రీలతో కలిసి జిల్లా అధికారులతో ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరించారు. గురుకులాలు, సంక్షేమ, గిరిజన రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీలు), మోడల్ పాఠశాలల నిర్వహణ, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో చర్చించి ఎస్సీ, ఎస్టీ బాధితుల పరిహారానికి సంబంధించిన 50 శాతం నిధులను విడుదల చేయించినట్లు తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఓవర్సీస్ విద్యా పథకం, ఎస్సీ, ఎస్టీ బాధితుల పరిహారం, గురుకుల విద్యాసంస్థలకు సంబంధించిన పెండింగ్ నిధుల పూర్తి



వివరాలను వెంటనే కమిషన్‌కు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రితో సమావేశం ఉండనున్నందున పెండింగ్ నిధుల విడుదల అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి, మిగిలిన నిధులను విడుదల చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలోని గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలల్లో ఒక్క సీటు కూడా ఖాళీ లేకుండా పూర్తి సామర్థ్యంతో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల భర్తీలో ఎస్సీ, ఎస్టీలకు అమలులో ఉన్న రిజర్వేషన్లను



తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఉపాధి కల్పన కార్యాలయం,వారధి సొసైటీ ద్వారా ఔట్‌సోర్సింగ్ విధానంలో చేపట్టే అన్ని నియామకాల్లో రిజర్వేషన్ నిబంధనలను పారదర్శకంగా అమలు చేసి అర్హులైన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం కింద ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి,నిబంధనల ప్రకారం సత్వర విచారణ జరిపి ఛార్జిషీట్ దాఖలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కమిషన్ సూచనల మేరకు పెండింగ్ నిధుల పూర్తి వివరాలను సేకరించి నిర్ణీత సమయంలో సమర్పిస్తామని, విద్య, ఉపాధి, సంక్షేమం, జీవనోపాధి, గురుకుల విద్యాసంస్థల బలోపేతం కోసం జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్, ఆర్డీవోలు బి. గంగయ్య, సురేష్,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రవీందర్,ఏసీపీ రమేష్,వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## ధర్మారం మండలంలో రూ.20 లక్షల అభివృద్ధి పనులకు

- ఎంపీ గడ్డం వంశీకృష్ణ శంకుస్థాపన

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 18** బోర్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం తెలంగాణ హక్కులు, పెండింగ్ ప్రాజెక్టులపై పార్లమెంట్‌లో పోరాడతామని స్పష్టం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ధర్మారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సుమారు రూ.20 లక్షల నిధులతో బోర్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధర్మపురి-కోటిలింగాల ఆలయాలకు వేల ఏళ్ల చరిత్ర ఉందని, ఈ ప్రాంతాన్ని "టెంపుల్ సిటీ"గా అభివృద్ధి చేసి ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయంతో ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. రాజకీయ అంశాలపై స్పందిస్తూ, అయోధ్య రామాలయ నిర్మాణంలో అవినీతి ఆరోపణలు ఉన్నాయని, రాముడి పేరును బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని



విమర్శించారు. అలాగే, పార్లమెంట్‌లో మెజారిటీ కోసం ఇతర పార్టీల ఎంపీలను ఆకర్షించే రాజకీయాలు జరుగుతున్నాయని, సీబీఐ, ఈడీ, ఏసీబీ వంటి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్ష నాయకులపై వినియోగిస్తున్నారని ఆరోపించారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణకు రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్ర హక్కులు, అభివృద్ధి అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని ఎంపీ స్పష్టం చేశారు. అనంతరం ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్



కార్యకర్తలు పాలకుర్తి చిన్న రాజేశం గౌడ్, అమరగోని అంజయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు బొమ్మగాని తిరుపతి గౌడ్ను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంకల్ప ఫౌండేషన్ " ద్వారా" sureify " సంస్థ వారు విద్యార్థులకు ఇస్తున్న స్కూల్ కిట్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వివేక్....

**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంటలో జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారీ పర్యటన లో భాగంగా చేగుంట పట్టణ కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "సంకల్ప ఫౌండేషన్ " ద్వారా" ంబతీవఱటఎ " సంస్థ వారు విద్యార్థులకు ఇస్తున్న స్కూల్ కిట్స్ కార్యక్రమానికి మరియు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఏర్పాటు చేసిన రైతు వేదికలో రైతుతో సమావేశానికి""" ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారు మరియు దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.ముందుగా ఓజూప్త్రం విద్యార్థులకు కిట్లు ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ చదివే విద్యార్థులకు సహాయం అందించి సంస్థను అభినందించారు. విద్యార్థులకు ప్రభుత్వం తరుపున అధిక నిధులు కేటాయించి రాష్ట్రంలో విద్యను బలోపేతం చేస్తున్నాము.అలాగే స్థానికులు దుబ్బాక ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డి చేగుంటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని,ఒక ఎకరం స్థలము అందుబాటులో ఉందని విజ్ఞప్తి చేశారు. దానికి మంత్రి గారు సానుకూలంగా సభముఖంగా హామీ ఇచ్చారు.మరియు చేగుంట పాఠశాల,కళాశాల అధ్యాపకులు వారికి కావాల్సిన పనులను






వినతి పత్రంను మంత్రిని అందించారు. తర్వాత రైతు వేదికలో రైతుతో సమావేశానికి హాజరైన మంత్రి రైతులకు ఈ సారి ఎల్ నినో కారణంగా వర్ష కాలం వానలు తక్కువ శాతం ఉండడం వలన వరి సాగు కాకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటలు పండించాలని రైతులకు వివరించారు తరువాత రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు,చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,రెడ్డిపల్లి పాక్స్ ఛైర్మెన్ మ్యకల పరమేష్, చేగుంట ఉపసర్పంచ్ రఫీ,ఙషెష ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్,ఙషెష జనరల్ సెక్రటరీ భాగ్యరాజ్, చేగుంట ఎఎంసి డైరెక్టర్లు,వివిధ గ్రామ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు,సీనియర్ నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దుబ్బాక అభివృద్ధి లక్ష్యం - దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెఱకు శ్రీనివాస్ రెడ్డి.



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట గ్రామ ఎస్సీ కాలనీలో 10 లక్షల నిధులతో మంజూరైన డ్రైనేజ్ ను చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ గారితో కలిసి పనులు ప్రారంభించిన దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో చేగుంట ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు,చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్, ఙషెష జనరల్ సెక్రటరీ భాగ్యరాజ్,ఎఎంసి డైరెక్టర్లు స్టాలిన్ నర్సింలు,మొజామిల్, దొంతి రెడ్డి బాల్ రెడ్డి,అన్నం ఆంజనేయులు,మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్,మహేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్,గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి,పుర్ర ఆగం,సంద్రుగు శ్రీకాంత్, కౌంశెట్టి సతీష్ నలీల్,వివిధ గ్రామ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# యాలాల మండలంలో గంజాయి సాగుపై జిల్లా టాస్క్ ఫోర్స్ సంయుక్త దాడి..

- 36 గంజాయి మొక్కలుసుమారు 28 కిలోలు స్వాధీనం.
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపిఎస్

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూలై 18:**వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపిఎస్ ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా పర్యవేక్షణలో, తాండూర్ పోలీస్ అధికారులతో కలిసి నిర్వహించిన సంయుక్త దాడిలో ఆశ్రమంలో గంజాయి సాగు చేస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసి,36 గంజాయి మొక్కలు (సుమారు 28 కిలోల బరువు) స్వాధీనం చేసుకున్నారు.పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు యాలాల మండలం గోవిందరావుపేట గ్రామ శివారులోని సర్వే నెం.410లో ఆశ్రమం నిర్వహిస్తున్న జై శ్రీరామ్ గిరి (43) అనే వ్యక్తి తనతో పాటు సాధ్వి సంగం గిరి (45) సహకారంతో రహస్యంగా గంజాయి మొక్కలు సాగు చేస్తూ వాటిని వినియోగిస్తున్నట్లు సమాచారం అందింది.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐ పి ఎస్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు,ఎక్సైజ్ అధికారులు,పంచుల మరియు పోలీసు బృందంతో కలిసి ప్రణాళికాబద్ధంగా దాడి నిర్వహించారు.పోలీసు బృందం సంఘటన స్థలానికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకుని పరిశీలించగా,ఆశ్రమ ప్రాంగణంలో అక్కడక్కడా పెంచిన 36 గంజాయి మొక్కలు గుర్తించారు. ఎక్సైజ్ అధికారుల ద్వారా అవి గంజాయి మొక్కలేనని నిర్ధారించగా,వాటి ఎత్తు సుమారు 2 నుండి



8 అడుగుల వరకు ఉన్నట్లు గుర్తించారు.అనంతరం మొక్కలను వేర్లతో సహా తొలగించి స్వాధీనం చేసుకోగా, వాటి మొత్తం బరువు సుమారు 28 కిలోలుగా నమోదైంది.సంఘటన స్థలంలో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ నిర్వహించి,చట్టపరమైన నిబంధనల ప్రకారం పంచనామా రూపొందించారు.ప్రాథమిక విచారణలో ఏ1 జై శ్రీరామ్ గిరిడ,విశ్వ గిరి మహారాజ్,వయస్సు 43 సంవత్సరాలు,స్వస్థలం--సరోయి గ్రామం, రాజస్థాన్ రాష్ట్రం, ప్రస్తుతం గోవిందరావుపేట గ్రామం,యాలాల మండలం)మరియు ఏ2 సాధ్వి సంగం గిరి లేట్ సురేష్, వయస్సు 45 సంవత్సరాలు, స్వస్థలం--జల్గావ్ గ్రామం,బసర్ మండి మండలం,రాజస్థాన్ రాష్ట్రం,(ప్రస్తుతం గోవిందరావుపేట గ్రామం,యాలాల మండలం)గతకొంతకాలంగా గంజాయి వినియోగిస్తున్నట్లు, సుమారు ఏడాది క్రితం గోవిందరావుపేటలో ఆశ్రమం ఏర్పాటు చేసుకుని గంజాయి సాగు చేస్తునట్లు విచారణలో వెల్లడైంది.విచారణలో భాగంగా సర్వే నెం.410లోని భూమి పప్పులాల్ కుమావత్డ బన్వర్లాల్ కుమావత్) పేరుపై నమోదై ఉన్నట్లు రెవెన్యూ అధికారుల ద్వారా నిర్ధారించారు.భూ యజమాని పప్పులాల్ కుమావత్ను కూడా ఈ కేసులో నిందితుడిగా చేర్చి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ కేసులో A1, జై శ్రీరామ్ గిరి, A2 : సాధ్వి సంగం గిరి, A3, పప్పులాల్ కుమావత్(భూ యజమాని) పై ముగ్గురు నిందితులపై ఎన్ డి పిఎస్ యాక్ట్ కింద యాలాల్ ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.నిందితుల వద్ద నుండి 36 గంజాయి మొక్కలు(సుమారు 28 కిలోలు)ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీస్ మాట్లాడుతూ,జిల్లాలో గంజాయి సాగు,మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై జీరో టాలరెన్స్ విధానంతో కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు.గంజాయి సాగు చేస్తున్నా,అక్రమంగా నిల్వ ఉంచినా,రవాణా చేసినా లేదా విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని, గంజాయి సాగు లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా జిల్లా పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ దాడిలో జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా,తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్,సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి,యాలాల ఎస్ఐ విట్టల్ రెడ్డి,యాలాల పోలీస్ సిబ్బంది,ఎక్సైజ్ శాఖ అధికారు లు,రెవెన్యూ శాఖ అధికారులు,పంచ సాక్షులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చర్లపల్లి లో ఎస్ ఐ ఆర్ ప్రచార రథం ప్రారంభం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి










చర్లపల్లి డివిజన్ లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్ ప్రచార రథాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం నాడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పకుండా పరిశీలించుకోవాలని సూచించారు. పేరు నమోదు, మార్పులు, చిరునామా సవరణలు, తొలగింపులు వంటి అవసరమైన సేవలను గడువులోగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తమ ఓటు హక్కును పరిరక్షించుకునేలా అవగాహన కల్పించడమే ఈ ప్రచార రథం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కుటుంబాన్ని చేరుకుని ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు ఈ ప్రచార రథం పనిచేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ డంప్ యార్డ్ అభివృద్ధి పనులకు రూ. 49 లక్షలు మంజూరు: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- మున్సిపల్ కమిషనర్, అధికారులతో కలిసి డంప్ యార్డ్ పరిశీలన
- పట్టణ అభివృద్ధిలో ప్ర జలందరూ భాగస్వాములు కావాలని పిలుపు

**ప్రజావాణి వేములవాడ టౌన్ 18 జులై 2026**వేములవాడ పట్టణ సమీపంలోని డంప్ యార్డ్ ప్రధాన రహదారి మరియు మరుగుదొడ్ల నిర్మాణ పనుల కోసం 49 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. ఈ నిధులతో చేపట్టబోయే పనులకు త్వరలోనే ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి మున్సిపల్ పాలకవర్గం



శంకుస్థాపన చేసి, పనులను అధికారికంగా ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర అధికారులతో కలిసి చైర్మన్ పుల్కం రాజు శుక్రవారం డంప్ యార్డ్ పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల నిర్వహణపై సమీక్షించారు.

స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ,పూర్తి సహాయ సహకారాల వల్లే ఈ నిధులు మంజూరయ్యాయని మున్సిపల్ చైర్మన్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృత్వంలో వేములవాడ పట్టణ అభివృద్ధి రూపురేఖలను పూర్తిగా మారుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తమ పాలకవర్గం ప్రత్యేక కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు, అభివృద్ధి పనుల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యువ సంగ్రామ సభకు భారీ ఎత్తున బయలుదేరిన

- బిఆర్ఎస్ పార్టీ నాయకులు
- రేవంత్ రెడ్డిని గెలిపించింది మేమే ఓడగొట్టేది మేమే
- తెలంగాణ నిరుద్యోగ యువత






**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 18 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మారెడ్డి సూచనల మేరకు తెలంగాణ యువ సంగ్రామ సభకు మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు ప్రశాంత్ ఆధ్వర్యంలో 250 మంది నిరుద్యోగుల విద్యార్థులతో కలిసి భారీ ఎత్తున సరూర్నగర్ లోని సభకు బయలుదేరారు. అనంతరం మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ బిఆర్ఎస్వి నాయకులు ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ పేరుతో తెలంగాణ యువతను పూర్తిగా మోసం చేశారని వారిని నట్టేట ముంచారని, అబద్ధపు హామీలతో డిక్లరేషన్ల పేరుతో, జాబ్ క్యాలెండర్ లో వంకతో విద్యార్థులను మరియు నిరుద్యోగులను అన్ని రకాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నయవంచన చేసిందని దానికి యావత్ తెలంగాణ ప్రజలకు తెలవడానికి ఈరోజు కె టీ ర్ సరూర్నగర్ స్టేడియంలో తలపెట్టిన యువ సంగ్రామ సభలో ఉప్పల్ నియోజకవర్గం నుంచి నిరుద్యోగ యువతను విద్యార్థుల తో పెద్ద ఎత్తున సభకు బయలుదేరుతున్నామని అన్నారు.

# ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలి

- ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిచేసి ఓటు హక్కును పొందాలి.
- ఎల్నినో దృశ్య రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగుచే యాలి.
- మాజీ ఎమ్మెల్యే యెండాల లక్ష్మీనారాయణ.
- పోతంగల్లో బీజేపీ పార్టీ మండల కార్యవర్గ సమావేశం.

**కోటగిరి/ప్రజావాణి:**-స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో ప్రజలందరు భాగస్వామ్యమై తమ అమూల్యమైన ఓటు హక్కును పొందాలని బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ అసెంబ్లీ ఇంచార్జ్ యెండాల లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. శనివారం పోతంగల్ మండల కేంద్రంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు మండల స్థాయి బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యుల ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ



సందర్భంగా యెండాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర,జిల్లాల,నియోజక వర్గాల,మండలాల వారిగా కార్యవర్గ సమావేశాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా నేడు పోతంగల్ మండల బిజెపి పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించుకోవ డం జరిగిందన్నారు.ప్రజలందరు ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న సర్ ప్రక్రియలో పాల్గొని ఎన్యూమరేషన్ ఫారాలను తప్పులు లేకుండా పూర్తిచేసి ఓటు హక్కును పొందాలని పిలుపు నిచ్చారు.ఎల్నినో ప్రభావం ఉన్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలు పండించాలని కోరారు.రైతులందరు ప్రత్యామ్నాయ పంటలను వేసి తమ ఖర్చులను తగ్గించుకోవాలన్నారు.కరువు పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనువైన నిర్ణయాలు చేసేవిధంగా ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలుచేసి రైతును భాగస్వామ్యం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు భజరంగ్,ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మక్కయ్య, బాన్సువాడ నియోజక ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,బాన్సువాడ బీఎల్ఏ అసెంబ్లీ ఇంచార్జ్ సుధాకర్ గౌడ్,కోటగిరి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు ఏముల నవీన్,పోతంగల్ మండల బీజేపీ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి విజయ్,శంకర్,పోతంగల్ మండల మైనార్టీ మోర్చ మండల అధ్యక్షులు నైముద్దీన్,కోటగిరి మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి సాయిగౌడ్,సీనియర్ నాయకులు ఓమన్న పటేల్,మక్కన్న, సంతోష్ పటేల్,వీరేశం,మారుతి పటేల్, సాయిప్రసాద్,వినోద్,రమేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరాపూర్ గ్రామకాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా చుక్క హరీష్ ఎన్నిక

**బెజ్జంకి,జూలై 18 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని వీరాపూర్ గ్రామ నూతన కమిటీల ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా చుక్క హరీష్



ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ ప్రకటించారు.ఈ సందర్భంగా లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ, నూతన గ్రామశాఖ అధ్యక్షుడు పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తూ,పార్టీ సిద్ధాంతాలు, నియమావళికి కట్టుబడి ప్రజలకు సేవ చేయాలని సూచించారు.అనంతరం నూతన గ్రామశాఖ అధ్యక్షులు చుక్క హరీష్ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, యూత్ ప్రెసిడెంట్ కర్రావుల సందీప్, ఉపాధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి, మిట్టపల్లి చెన్నారెడ్డి, గుండారం గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, చుక్క సమీకృత్, చిలుముల మల్లేశం, చిలుముల ప్రశాంత్, చిలుముల రాహుల్, పంది వంశీ, చిలుముల రవి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

● మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు,





**ప్రజావాణి మిర్యాలగూడ జులై18** మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జగదీష్ రెడ్డికి , జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలు మరింత కొనసాగాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలిగి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి,చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి,దుర్గంపూడి నారాయణ రెడ్డి,ఎండి.యూసుఫ్,జొన్నలగడ్డ రంగా రెడ్డి,ధనావత్ చిట్టిబాబు నాయక్,బైరం సంపత్,ఎండి.మగ్దూం పాషా, అంగోతు హాతిరాం నాయక్,మట్టపల్లి సైదులు యాదవ్, చౌగాని బిక్షం గౌడ్,పెద్ది శ్రీనివాస్ గౌడ్,చిర్ర మల్లయ్య యాదవ్, అమరావతి సైదులు,వేలిచేటి రామకృష్ణ,బంటు శ్రీనివాస్, పాశం నరసింహా రెడ్డి,పెండ్యాల పద్మ,షహనాజ్ బేగం,దైద సత్యం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జీలు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జగదీష్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలులి తెలిపారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి

● కాంగ్రెస్ శ్రేణులకు మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 18 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** సర్ ప్రక్రియ సాఫీగా, వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మల్లాపూర్ భవాని నగర్ లోడివిజన్ అధ్యక్షులు జమీలా బేగం ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శనివారం నాడు పరిశీలించారు. నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు.కార్యక్రమంలో ఉమ్మడి మల్లాపూర్ డివిజన్ కోఆర్డినేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి ,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు జెమిలా బేగం ,శక్తి సాయి నగర్ డివిజన్ అధ్యక్షులు కిట్టు ,మేడ్చల్ జిల్లా కార్యదర్శి లు దంతురి రాజు గౌడ్ ,పర్వతాలు బాలరాజ్ గౌడ్ ,సినియర్ నాయకులు బొంగోని ఉమేష్ గౌడ్ సుదర్శన్ కప్పర సాయి కిరణ్ గౌడ్, నెమలి అనిల్ ,మక్తల బాలరాజ్ ,సురేష్ బెల్లం శ్రీను ,జానీ భాయ్ జానీ టిల్లు ముదిరాజ్ శ్రీనివాస్ విజయ్ రెడ్డి మనోహర్ రాజేష్ శివ నవీన్ శైలజ లావణ్య సునీత ఇంతియాజ్ ఫిరోజ్ శ్రీను వినేష్ సాయి జయంత్ మని సతీష్ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ప్రతి ఓటును కాపాడటం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త బాధ్యత

● మాజీ మంత్రి పువ్వాడ అజయ్




**ఖమ్మం నియోజకవర్గం** -- టూ టౌన్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమావేశం ఖమ్మం నియోజకవర్గం టూ టౌన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రక్రియపై పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలతో విస్తృత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్ గడువు పొడిగించబడిన నేపథ్యంలో ప్రతి కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో పని చేయాలని, ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా, దరఖాస్తుల పరిశీలన, అవసరమైన పత్రాల సమర్పణ, అభ్యంతరాల పరిష్కారం వంటి అంశాలపై కార్యకర్తలకు సమగ్రంగా అవగాహన కల్పిస్తూ పలు సూచనలు, సలహాలు అందించారు.

## ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి

● బీజేపీ సర్ జోనల్ కన్వీనర్ ఆంటోనీ రెడ్డి



**బెజ్జంకి,జూలై 18 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియను శనివారం బీజేపీ సర్ జోనల్ కన్వీనర్ ఆంటోనీ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఎన్నికల అధికారులతో పాటు పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంటోనీ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడు ా×= ప్రక్రియను సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తన పేరు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు.18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఓటరు జాబితాలో ఉన్నవారు తమ వివరాలను పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమని పేర్కొన్న ఆయన, ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ప్రజలందరూ సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కొలిపాక రాజు, బూత్ అధ్యక్షుడు సాయిరాం, తుమ్మ రాజు, పోలవేణి వెంకటేష్, చిట్టి మధు తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సరూర్‌నగర్ యువ సంగ్రామ సభకు పటాన్‌చెరు నుంచి భారీ కాన్వాయ్

● ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 1,200 వాహనాల్లో 5 వేల మందికి పైగా బీఆర్ఎస్ శ్రేణుల తరలింపు






**పటాన్‌చెరు, జూలై 18 (ప్రజావాణి):** హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంగ్రామ సభకు పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లాయి. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్), పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ నుంచి సుమారు 1,200 వాహనాల్లో 5 వేల మందికి పైగా యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కాన్వాయ్‌గా సభా ప్రాంగణానికి చేరుకున్నారు.జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఉదయం నుంచే వేలాది మంది పార్టీ శ్రేణులు సమీకరించగా, పార్టీ జెండాలు, బ్యానర్లు, నినాదాలతో ఆ ప్రాంతమంతా బీఆర్ఎస్ కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. వాహనాల భారీ ర్యాలీ పటాన్‌చెరు నుంచి హైదరాబాద్ వరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, యువతే రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే శక్తి అని, నిరుద్యోగ యువత సమస్యలు, ఉద్యోగాల భర్తీ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం నిర్వహిస్తున్న యువ సంగ్రామ సభను విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. సభ ద్వారా యువత గొంతుకను బలంగా వినిపిస్తామని అన్నారు.నిరుద్యోగ యువత సమస్యలు, ఉద్యోగాల కల్పన, యువతకు ఇచ్చిన హామీల అమలును డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ సభలో పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ సంఘీభావాన్ని చాటారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాలు తక్కువ.. రైతులు మెట్ట పంటల వైపు దృష్టి సారించాలి....!

● కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని,ఈ పరిస్థితుల్లో రైతాంగం సాంప్రదాయ సాగు మొండిపట్టు వీడి,మారుతున్న ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలని, అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపే దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో మంత్రి,జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మండల పర్యటనలో భాగంగా మంత్రి, పలు చోట్ల శంకుస్థాపనలు చేశారు. మల్లాయిగూడెంలో రూ. 2.52 కోట్లతో పెరికసింగారం ఎన్ఎస్పీ కెనాల్ నుంచి భగవాన్ తండా మీదుగా మల్లాయిగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, రూ. 20 లక్షలతో నిర్మించే గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి భూమిపూజ చేశారు. అనంతరం కోక్యా తండాలో రూ. 1.69 కోట్లతో లింగారం తండా నుంచి లోక్యా తండా ఎన్ఎస్పీ కాలువ వరకు నిర్మించే బీటీ రోడ్డు పనులకు, అగ్రహారంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా సంక్షేమ చెక్కుల పంపిణీ జరిగింది. మండల వ్యాప్తంగా 66 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా వివిధ అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 111 మంది బాధితులకు రూ. 35.16 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, ఇప్పటికే 'రైతు భరోసా' అందించి అన్నదాతలకు అండగా నిలిచామని స్పష్టం చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం అత్యంత ఆవశ్యకమని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌజింగ్ పిడి శ్రీనివాస్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం రూ.20 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

● మారేపల్లి ప్రభుత్వ పాఠశాలకు ల్యాప్‌టాప్‌లు.. విద్యార్థులకు శౌచాలయాలు.. కొత్తకుంటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్న మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి.





**కొండాపూర్, జూలై 18:** తండ్రి పట్లోళ్ల నారాయణ రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన ఆశయాలను కొనసాగిస్తూ గ్రామాభివృద్ధికి తమ వంతు సేవలు అందిస్తామని మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొండాపూర్ మండలంలోని మారేపల్లి గ్రామంలో నిర్వహించిన నారాయణ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆయన సోదరులు భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తమ సొంత నిధుల నుంచి రూ.20 లక్షలు వెచ్చించి మారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేసి అభినందించారు.అదేవిధంగా గ్రామంలో మురికికూపంగా మారిన కొత్తకుంటను అభివృద్ధి చేసి, బతుకమ్మ ఉత్సవాల కోసం ప్రత్యేక బతుకమ్మ మెట్లు నిర్మించి, ఆ ప్రాంతాన్ని పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూ.5 లక్షల వ్యయంతో ఆధునిక శౌచాలయాల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ, తండ్రి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలుస్తూ గ్రామాభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఎంఈఓ దశరథ్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి నారాయణ రెడ్డి కుటుంబం అందిస్తున్న సహకారం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.అనంతరం స్టేట్ బ్యాంక్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్లో శిక్షణ పొందిన మహిళలకు డైరెక్టర్ రాజేష్తో కలిసి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ తాసిల్దార్ అశోక్, మండల విద్యాధికారి దశరథ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరావు, మాజీ సర్పంచులు వెంకటేశం గౌడ్, రుక్మొద్దీన్, సొసైటీ చైర్మన్ రాజు, ఉపసర్పంచ్ పట్నం శ్రీకాంత్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 3 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన...

● శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 18** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామం నుండి యాపగాని తండా వరకు సుమారు రూ.3 కోట్ల వ్యయంతో చేపట్ట నున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శని వారం రోజు భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాలతో పాటు తండాల సమగ్ర అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. తండాల ప్రజలకు మెరు గైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల మౌలిక సదు పాయాలు , ఉపాధి అవకాశాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించిన ఎమ్మెల్యే, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం , అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగు తుందన్నారు. ఉద్యోగాల పేరుతో ప్రజలను తప్పు దోవ పట్టించే రాజకీయా లకు ప్రజలు సమాధానం చెబుతారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు , కొత్త రేషన్ కార్డులు , మహిళా సంక్షేమ పథకాలు , గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వంటి కార్య క్రమాలను వేగంగా అమలు చేస్తోందని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం , ప్రతి తండా అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ పిఎసిఎస చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , మండల , గ్రామాల ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

ఆదివారం, జూలై 19, 2026 | ప్రజావాణి తెలుగు డైలీ | 6

# కొమ్మిడి నర్సింహా రెడ్డి సేవలు చిరస్మరణీయం...

- త్వరలో కుమ్మరి నర్సింహారెడ్డి కాంస్య విగ్రహం ఏర్పాటు.
- భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 18**యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం రోజు ఏర్పాటు చేసిన భువనగిరి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కొమ్మిడి నర్సింహా రెడ్డి దశదిన కర్మ కార్యక్రమం లో భువనగిరి నియోజక వర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని నరసింహారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభలో పాల్గొని వారి సేవలను స్మరించు కున్నారు. ఈ సందర్భంగా కొమ్మిడి నర్సింహా రెడ్డి స్మారక సంచికను స్థానిక ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ మాట్లాడుతూ , స్వర్గీయ కొమ్మిడి నర్సింహా రెడ్డి ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకు డని కొని యాడారు. సుమారు 300 ఎకరాల భూమిని ప్రజా ప్రయోజనాల కోసం దానం చేసిన మహోన్నత వ్యక్తి అయినప్పటికీ , ఆయనకు స్వంత ఇల్లు కూడా లేక పోవడం ఆయన త్యాగ నిరతికి నిదర్శనమని పేర్కొన్నారు. 2001 సంవత్సరంలోనే పిల్లాయిపల్లి--బునాది కాలువ సర్వే పనుల కోసం స్వంత డబ్బులను వెచ్చించి అభివృద్ధికి బాటలు వేసిన దూరదృష్టి గల నాయకుడు కొమ్మిడి నర్సింహా రెడ్డి అని గుర్తు చేశారు. వారి సేవలకు గుర్తింపుగా బొల్లెపల్లి కాలువకు స్వర్గీయ కొమ్మిడి నర్సింహా రెడ్డి పేరును పెట్టేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే భువనగిరి పట్టణ కేంద్రంలో స్వర్గీయ కొమ్మిడి నర్సింహా రెడ్డి గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసు కుంటామని ప్రకటించారు. ప్రజా సేవలో ఆయన చూపిన నిబద్ధత , త్యాగం , అభివృద్ధి పట్ల ఉన్న అంకితభావం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత, టెస్కాబ్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి , భువనగిరి నియోజకవర్గ ప్రజా ప్రతి నిధులు , పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు అభిమానులు పాల్గొన్నారు.

# వృద్ధ రైతు భూమిని అక్రమంగా దున్ని బెదిరింపులు.. ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని

- రామగుండం ఏసీపీకి ఫిర్యాదు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 18వెంకటాపూర్, జూలై 18:**వెంకటాపూర్ గ్రామ శివారులో తన వారసత్వ వ్యవసాయ భూమిని కొంతమంది అక్రమంగా దున్ని, వ్యవసాయం చేయకుండా అడ్డుకోవడంతో పాటు ప్రాణహాని బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధిత వృద్ధ రైతు శనగల గంగయ్య ఆరోపించారు. ఈ మేరకు శనివారం రామగుండం ఏసీపీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని కోరారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపూర్ గ్రామ శివారులో తనకు వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని తన కూతురు రామిడి పద్మ, అల్లుడు బుచ్చయ్య, మనవడు రామిడి మనోజ్, కోడలు సుశీలతో కలిసి వివాదాస్పదం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలోని కొందరు వ్యక్తులు, రాజకీయ నాయకులు డబ్బు, మద్యం తీసుకుని వారికి మద్దతుగా నిలుస్తూ తనను చంపేస్తామని బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.అలాగే, వ్యవసాయ బావి వద్ద ఉన్న మోటార్ వైర్లు, స్టార్టర్ సామగ్రిని దొంగిలించారని, తనను వ్యవసాయం చేయకుండా అడ్డుకుంటూ జాన్ డియర్ ట్రాక్టర్‌తో అక్రమంగా తన భూమిని దున్నేశారని తెలిపారు. గతంలో కూడా తన పంటకు నష్టం కలిగించారని, ప్రస్తుతం తనకు ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.తనకు, తన వ్యవసాయ భూమికి పోలీసు రక్షణ కల్పించి, దౌర్జన్యాలకు పాల్పడుతూ బెదిరింపులకు దిగుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనగల గంగయ్య రామగుండం ఏసీపీని కోరారు.

# కొండాపూర్‌లో కాంగ్రెస్ కొందరి చేతుల్లో బందీగా మారింది: తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడు నీరడి ఆంజనేయులు.

- తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతమే లక్ష్యం - - రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్.




**కొండాపూర్, జూలై 18:**మండలంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని మల్కాపూర్ శివారులో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కొండాపూర్ మండల అధ్యక్షుడిగా నీరడి ఆంజనేయులుకు జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు నీరడి ఆంజనేయులు మాట్లాడుతూ, తాను 13 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీలో పనిచేశానని తెలిపారు. అయితే ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కొండాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాకపోవడం, ఎంపీడీవో కార్యాలయం ద్వారా అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరగకపోవడం, అధికారులు ప్రజలకు అందుబాటులో లేకపోవడం వంటి పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు జరుగుతున్నప్పటికీ వాటిపై చర్యలు తీసుకునే పరిస్థితి లేదని, ఈ విషయాన్ని పలుమార్లు కాంగ్రెస్ నాయకత్వం, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా స్పందన రాలేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం వల్ల ప్రయోజనం లేదనే భావనతో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరినట్లు వెల్లడించారు. బీసీ, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే తన లక్ష్యమని, కొండాపూర్ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులను ప్రశ్నిస్తూ నిరంతరం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. అవినీతిని నిలదీయడం, ప్రజల హక్కుల కోసం ఉద్యమించడం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు నవాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, నాయకులు గుజ్జరి శంకర్, నరేష్, మైనారిటీ మండల అధ్యక్షుడు హాజీ, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి జాలాభిషేకం

- మండలంలో విస్తరమైన వర్షాలు కురియాలి
- పాడిపంటలు సమృద్ధిగా పండాలి
- మాజీ సర్పంచ్ గుగులోతు భారతి శ్రీరాం నాయక్



**వీర్నపల్లి జూలై 18 ప్రజావాణి:** మండలంలోని భూక్య తాండ గ్రామ మాజీ సర్పంచ్ గుగులోతు భారతి శ్రీరాం నాయక్ ఆధ్వర్యంలో గిరిజన మహిళలు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లి మండలంలో విస్తరమైన వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని మండల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కొరుతూ ఆంజనేయ స్వామికి జాలాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది

# యువ సంగ్రామ సదస్సుకు సంగారెడ్డి నుంచి భారీగా తరలిన విద్యార్థులు, యువజన నాయకులు




**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి జులై :18**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన “యూత్ డిక్లరేషన్” హామీలను అమలు చేయకుండా విద్యార్థులు, నిరుద్యోగ యువతను మోసం చేసిందని ఆరోపిస్తూ, భారత్ రాష్ట్ర సమితి (BRS) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “యువ సంగ్రామ సదస్సు”లిలో పాల్గొనేందుకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచి విద్యార్థులు, యువజన నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరారు. సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు, యువ కిశోరం చింతా సాయినాథ్ పర్యవేక్షణలో విద్యార్థులు, యువజన నాయకులు ఉత్సాహంగా సదస్సుకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, పరీక్షల నిర్వహణ, యువత సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. యువత సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసి, వారి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న యువ సంగ్రామ సదస్సు విజయవంతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు శ్రీహరి, జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్ నాయక్, కౌన్సిలర్ సోమశేఖర్, యువజన విభాగం అధ్యక్షుడు వాజీద్, నాని, సదాశివపేట, కొండాపూర్, కంది, సంగారెడ్డి మండల, పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు పాండు నాయక్, రోషన్, నాగేష్, ఏజాజ్, అఖిల్, చిన్నా, అక్షయ్, కార్తిక్, నవీన్, సందీప్ గౌడ్, పవన్, యువ సర్పంచులు హరిప్రసాద్, వినోద్, సందీప్, ఖాదర్, సుభాష్, అలాగే నాయకులు చక్రి, నగేష్, బాబుజీ, శేఖర్, పర్వేద్ ప్రభాకర్ రెడ్డి, దప్పు నర్సింహులు, అహ్మద్, సాయి కిరణ్ రెడ్డి, చందు, వికాస్ తదితరులు పాల్గొన్నారు

# రూ.2.55 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ప్రభుత్వ విప్ విజయరమారావు




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 18**బొంపెల్లి--తెనుగుపల్లి బీటీ రోడ్డుకు శంకుస్థాపన.. ప్రభుత్వ విద్య బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం పెద్దపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ. 2.55 కోట్ల డీఎంఎఫ్‌టీ డి ఎం ఎఫ్ టి నిధులతో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు శంకుస్థాపన చేశారు. పెద్దకల్వల, నిట్టూరు, తుర్కల మద్దికుంట, బొంపెల్లి, రాగినేడు, అప్పన్నపేట గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం పెద్దకల్వల గ్రామంలో రూ.5 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును ప్రారంభించారు. అలాగే బొంపెల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి తెనుగుపల్లి వరకు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ పాఠశాలలు వెనుకబడ్డాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం పెద్దకల్వలకు రూ.19 లక్షలు, నిట్టూరుకు రూ.45 లక్షలు, తుర్కల మద్దికుంటకు రూ.48 లక్షలు, బొంపెల్లికి రూ.25 లక్షలు, రాగినేడుకు రూ.58 లక్షలు, అప్పన్నపేటకు రూ.60.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. పెద్దపల్లి మండలం, పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మొత్తం రూ.5.70 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులతో పాటు మధ్యాహ్న భోజనం, ఉదయం అల్పాహారం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్నాయని, అందరూ కలిసి ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు పెంపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి...

- స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కరరావు.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూలై 18**రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారి ప్రాణాలు రక్షించ వచ్చు నని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు శనివారం రోజు కలెక్టరేట్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీరాజ్ శాఖ వారిచే రక్తదాన శిబిరం జరిగింది. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయ డానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటుగా ఆపదలో ఉన్న వారిని ప్రాణాలను రక్షించే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినంద నీయమని అన్నారు. రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యదర్శి, సీఈవో ప్రొఫెసర్ శ్రీరాములు మాట్లాడుతూ అందులో సగం కూడా దాతలు నుంచి సేకరించ బడటం లేదన్నారు. రాష్ట్రంలో 8 బ్లడ్ బ్యాంకు లు ఉన్నాయని , 9వ బ్లడ్ బ్యాంకుగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో త్వరలోనే భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం రాష్ట్ర రెడ్ క్రాస్ రెండు కోట్ల మేర ఎక్విప్మెంట్ను తమ కూర్చనిందని భవన నిర్మాణం కోసం దాత శ్రీధర్ రెడ్డి అయిదు కోట్ల మేర వితరణ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని వివరించారు రాష్ట్ర గవర్నర్ , రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్ సూచనల మేరకు రాష్ట్రంలో లక్ష రెడ్ క్రాస్ సభ్యత్వం చేయాలన్న లక్ష్యంలో ఇప్పటివరకు 42 వేల సభ్యత్వాన్ని పూర్తి చేసినట్లు శ్రీరాములు వివరించారు. రెడ్ క్రాస్‌లో సభ్యులుగా చేరి స్వచ్ఛంద సేవ చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛంద కార్యకర్తలు యువకులు ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ఆదనపు కలెక్టర్ వెంకారెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం లో యువత ముందుండాలని కోరారు ఈ సందర్భంగా హైదరాబాద్ విద్య నగర్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది 86 మంది రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి , జెడ్పి సీఈవో శోభారాణి , చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి , డి ఆర్ డి ఓ నాగిరెడ్డి , అదనపు పిడి సురేష్ , డిహెచ్ఎంఓ మనోహర్ , డిప్యూటీ సీఈవో శ్రీనివాస్ , పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ , జిల్లా ప్రధాన కార్యదర్శి హరి శివ ప్రసాద్ , రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి. లక్ష్మీనరసింహారెడ్డి , స్టేట్ ఎంసీ మెంబర్ ఆర్ మహేందర్ రెడ్డి , డివిజన్ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి , జిల్లా డైరెక్టర్లు శేక్.హమీద్ పాశ , పి శ్రీనివాస్ రెడ్డి , ఎస్.ఎన్. చారి ,టౌన్ అధ్యక్షుడు వై. పురుషోత్తం రెడ్డి , డివిజన్ ప్రతినిధులు రామ్ రెడ్డి , చంద్రశేఖర్ , లావణ్య , కవిత , భాగ్యలక్ష్మి , వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కనగర్తి గ్రామంలోఒంటరిగా ఉన్న మహిళపై కిరాయి గుండాల దాడి




**జమ్మికుంట జులై 18 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లాఇల్లందకుంట మండలం లోని కనగర్తి గ్రామానికి చెందిన రామిడి లక్ష్మి అనే మహిళా ఒంటరిగా ఇంట్లో వున్న సమయంలో పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని ఆమె మరిది రామిడి రాజిరెడ్డి (హైదరాబాద్ లో నివాసం ఉంటాడు) శుక్రవారం రోజున మధ్యాహ్నం 12 గంటల సమయం లో బాధితురాలు ఇంట్లో వున్న సమయం లో రాజిరెడ్డి, అతను తీసుకువచ్చిన కిరాయి గుండాలు మొదటి అంతస్తుకు పోయి అక్కడ వున్న సీసీ కెమెరా లను ధ్వంసం చేసి ఇంటి తాళం పగలగొట్టి అక్రమంగా ఇంట్లోకి చొరబడడం జరిగిందనిశబ్దం రావడంతో కింద ఇంటిలో ఉన్న లక్ష్మి పైకి వెళ్లి మీరందరూ ఎవరు ఎందుకు తాళం పగుల కొట్టారు అని ప్రశ్నించగా అక్కడ వున్న రాజి రెడ్డి అతను తీసుకు వచ్చిన కిరాయి గుండాలు ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ దూర్భాష లాడుతూఆమెను కొట్టుకుంటూ ఎన్నటికున్న నీకుటుంబాని చంపేస్తామని బెదిరించారనిఎలాగోలా వారి చెర నుండి తపించుకొని కేకలు వేస్తూఏడుస్తూ కిందికి రావడంతో ప్రాణాపాయం తప్పిందని,లేకపోతే రాజిరెడ్డి,అతనితో వచ్చిన గుండాలు తనను చంపేవారని,లక్ష్మి మీడియాకు తెలిపింది.దీనిపైన ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో రాజిరెడ్డి, అతనితో వచ్చిన వ్యక్తులపైన లక్ష్మి పిర్యాదు చేసిందిగతంలో కూడా ఈ గుండాలు తమ ఇంటి వద్దకు వచ్చి తన కుటుంబ సభ్యులను బెదిరించారని,అప్పుడు కూడా సిసి కెమెరాలో రికార్డయిన వాటిని సమర్పిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశామని కానీ ఎందుకో పోలీసులు వారి పైన కేసు నమోదు చేయలేదని బాధితురాలు వాపోయారు రాజిరెడ్డి అతను తీసుకువచ్చిన గుండాలతో తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని మీడియా ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు లక్ష్మి విజ్ఞప్తి చేసింది. ఈ సంఘటనతో గ్రామస్తులు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. సిటీలల్లో ఉండే మాఫియా కల్చర్ గ్రామాలకు కూడా పాకిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ఐటీ మంత్రి మాటకు విలువ లేదా?

● పింఛన్ కోసం ఓ అభాగ్యుడి ఆరాటం.



**మన ప్రజావాణి. మంతని ప్రతినిధి.** మంథని మండలం చిల్లపల్లి గ్రామంలోని దళిత కుటుంబానికి చెందిన కాశిపేట చిరంజీవి ప్రమాదంలో కాలు కోల్పోయి ఆరు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అతనికి పింఛన్ రావడం లేదు 80% మార్కులతో సదరన్ సర్టిఫికెట్ తెచ్చుకున్నాడు పింఛన్ కోసం అప్లికేషన్ కూడా పెట్టుకున్నాడు అయినా పింఛన్ రావడం లేదు ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు దగ్గరికి వెళ్లి తన బాధ చెప్పుకోగా మంథని ఎంపీడీవోకు రిక్వెస్ట్ లెటర్ శ్రీధర్ బాబు రాశాడు అయినా పింఛన్ రావడం లేదు ఒక ఐటీ మినిస్టర్ మాటకు విలువ లేదా? అసలు ఎందుకు పింఛన్ రావడం లేదు?అధికారుల నిర్లక్ష్యమా? ఆరేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న రావడం లేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి అతనికి పింఛనివ్వగలరని వేడుకుంటున్నాడు

# ప్రమాదవశాత్తు చెరువులో మునిగి వృద్ధుడి మృతి



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జులై 18(ప్రజావాణి)::**బర్రెలను తోలడానికి చెరువులోకి దిగిన ఓ వృద్ధుడు ప్రమాదవశాత్తు నీట మునిగి మరణించిన సంఘటన వెల్గాటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ గ్రామంలో చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎలుక లస్మయ్య (68) బర్రెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 17న (శుక్రవారం) ఉదయం 10 గంటల ప్రాంతంలో ఆయన బర్రెలను మేపడానికి గ్రామ శివారులోకి తీసుకెళ్లాడు. లస్మయ్య రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు అతని కోసం పరిసర ప్రాంతాల్లో వెతికసాగారు. శనివారం ఉదయం 6 గంటల సమయంలో గ్రామ శివారులోని చెరువులో మృతదేహం లభ్యమైంది. మేతకు వెళ్లిన బర్రెలు చెరువులోకి వెళ్లడంతో, వాటిని బయటకు తోలడానికి లస్మయ్య చెరువులోకి దిగి, ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఊపిరాడక మరణించినట్లు తెలుస్తోంది. మృతుడి భార్య దేవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్గటూర్ ఎస్సై పులిచర్ల ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమన్వయంతోనే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి.



**నేరేడుచర్ల, ప్రజావాణి జూలై 19:** పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నేరేడుచర్లలో శనివారం తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ఏఏపీసీ చైర్మన్ ఇంజమూరి శ్రావణి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమన్వయం విద్యార్థుల హాజరు మెరుగుదల, క్రమశిక్షణ, విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని, తల్లిదండ్రులు పాఠశాలపై నమ్మకం ఉంచి అధిక సంఖ్యలో తమ పిల్లలను చేర్పించడం హర్షణీయమని పేర్కొన్నారు. పాఠశాల మెరుగైన నమోదు సాధిస్తున్నందుకు ఉపాధ్యాయులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ, విద్యార్థికి కుటుంబమే మొదటి పాఠశాల అని, తల్లిదండ్రులే తొలి గురువులని అన్నారు. తల్లిదండ్రుల సహకారం ఉంటే విద్యార్థులు విద్యా, నైతిక రంగాల్లో అద్భుత ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాఠశాల సమావేశాలకు హాజరై పిల్లల విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నేత్రదానం మహాదానంకీ.శే. ఆకినపల్లి వెంకటలక్ష్మి (70) చూపు సజీవంనేత్రదానంతో ఇద్దరి అందులకు చూపు

● అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు

● నేత్రాలను సేకరించిన వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు కరీంనగర్ .





**జమ్మికుంట జులై 18 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం పాత గ్రేయిన్ మార్కెట్ రోడ్ నివాసి అయిన ఆకినపల్లి వెంకటలక్ష్మి(70)18--7--2026 శనివారంరోజున ఉదయం 7గంటలకు గుండెపోటుతో మృతి చెందడం జరిగినది ఎలిమిళ్ళ రాజేంద్రప్రసాద్ సమాచారం మేరకుసదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలోవాసన్ ఐ బ్యాంక్ చందు సహకారంతో నేత్రాలను సేకరణ చేసి హైదరాబాద్ వాసన్ ఐ బ్యాంక్ కు పంపడం జరిగింది కీర్తిశేషులు ఆకినపల్లి వెంకట లక్ష్మినేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్తఅకినపల్లి కాశీ విశ్వనాథ్ కుమారులు కోడళ్ళు, కిషోర్ కుమార్-భాగ్యలక్ష్మి, కిరణ్ కుమార్-హర్షిత కుటుంబ సభ్యులకుసహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లుచిటి కేసి శివానందయ్య ముత్యాల జగదీశ్వర్ చిదురాల శ్రీనివాస్ వంగల రమేష్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు లగిశెట్టి చంద్రమౌళి బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్కు చిల్లపల్లె దళితుల ఫిర్యాదు.





**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంతిని మండలం చిల్లపల్లె గ్రామంలోని దళితులు ఈరోజు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేశారు సిరిపురం శివారులోని 170 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని చిల్లపల్లి గ్రామ దళితులకు 15 కుటుంబాలకు 1960లో బతుకుతెరువు కోసం అప్పటి ప్రభుత్వం 50 ఎకరాల భూమిని ఇచ్చింది అప్పటినుండి మేము అందరం ఆ భూమిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాం కానీ చుట్టుపక్కల భూమి ఉన్న పట్టా భూమి వారు మా యొక్క భూమిని కబ్జా చేసి మేము మాది అనగా మీరు ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్నారు కావున మాయందు దయ తలచి మా యొక్క భూమిని సర్వే చేపించి మాకు ఇప్పించగలరని కోరుకుంటున్నాం

# బాలవికాస స్వచ్ఛంద సంస్థఆధ్వర్యంలో కోరపల్లిలో ఉచిత వైద్య శిబిరం

- వైద్యులు డాక్టర్ భరత్ డాక్టర్ శ్రీనివాస్. డాక్టర్ మహిపాల్ డాక్టర్ గ్రీష్మ
- బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన కోఆర్డినేటర్ఆసియా
- గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్ ఉపసర్పంచ్ బక్కతట్ల రాజు వార్డు సభ్యులు





**జమ్మికుంట జులై 18 (ప్రజావాణి)**జమ్మికుంట మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జమ్మికుంట ఆదిత్యఅమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో శనివారం కోరపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారుఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ శ్రీనివాస్.డాక్టర్ మహిపాల్ డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనిఆధునిక జీవనశైలి కారణంగా పెరుగుతున్న మానసిక ఒత్తిడి గుండె జబ్బులు క్యాన్సర్ బ్రెయిన్ స్ట్రోక్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారుప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయనిపేర్కొన్నారు శిబిరంలో గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్ ఉపసర్పంచ్ బక్కతట్ల రాజు వార్డు సభ్యులు గ్రామ పాలకవర్గ సభ్యులు బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన కోఆర్డినేటర్ఆసియాఆదిత్యఅమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి పీఆర్వోలు రఫిక్ దుర్గాప్రసాద్ ఆసుపత్రి సిబ్బంది అనిల్ రావు మహేష్ శ్రావణ్ రంజిత్ పూజ సుచిత్ర శిల్ప శృతి రమేష్ సత్యనారాయణతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ముందడుగు.....

● పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ




**మంచిర్యాల జిల్లా ప్రజావాణి జులై 18 దండేపల్లి మండలం,**ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని, ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున మంజూరు చేసిన స్కూల్ బ్యాగులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 150 మంది విద్యార్థులకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున స్కూల్ బ్యాగులను అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో 110 మంది విద్యార్థులకు అందించడం జరిగిందని, మిగిలిన వారికి పంపిణీ చేస్తామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు క్రింద కూర్చోకుండా విద్యార్థులకు సరిపడా బెంచీలు అందించేందుకు ట్రస్ట్ తరఫున చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున నీటి సౌకర్యం కల్పించేందుకు బోర్ వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# ఉద్దాన ప్రాంతలోని గ్రామీణ ప్రాంతాల్లో కనుమరుగు అవుతున్న రాయి తిరగళ్ళు

● మరచిపోతున్న సాంప్రాయ విధానము.

● ఆరోగ్యానికి మేలు సహజ వ్యాయామం!





**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఉద్దాన ప్రాంతలకు ఎంతో పరిచయము ఉన్న తిరగాలి నేడు కనుమరుగవుతున్న పరిస్థితి నెలకొంది. ఒకప్పుడు ప్రతి ఇంట్లో కనిపించిన తిరగలి (ఇసుర్రాయి) నేడు అంతరించిపోతున్న సంప్రదాయంగా మారింది. బియ్యాన్ని పిండి చేసే ఈ రాతి పరికరం ఒకవైపు సహజ వ్యాయామాన్ని అందించగా, మరోవైపు గ్రామీణ సంస్కృతి, స్వయం సమృద్ధికి ప్రతీకగా నిలిచిందని చెప్పక తప్పదు.ఒకప్పుడు ప్రతి గ్రామీణ ఇంట్లో కనిపించే తిరగలి (ఇసుర్రాయి) నేడు మ్యూజియంలలో, కొద్దిమంది పెద్దల జ్ఞాపకాలలో మాత్రమే మిగిలిపోతోంది. విద్యుత్ గ్రైండర్లు, ఫ్లోర్ మిల్లులు అందుబాటులోకి రావడంతో ఈ సంప్రదాయ రాతి పరికరం వాడకం దాదాపు కనుమరుగైంది. ఎక్కడో మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు మాత్రమే ప్రస్తుతం వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే తిరగలి కేవలం ధాన్యాన్ని పిండిగా మార్చే సాధనం మాత్రమే కాదు.. ఆరోగ్యం, సంప్రదాయం, కుటుంబ జీవన విధానానికి ప్రతీకగా కూడా నిలిచింది.మిక్స్ లు వల్ల తిరగలి కనుమరుగై పొయ్యింది.

# ఆరెంద లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 18, ప్రజావాణి:**మంథని మండలం ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో వివిధ అంశాలను చర్చించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రగతి మరింత మెరుగుపడేలాగా అందరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు సూచించారు. అదేవిధంగా తల్లిదండ్రుల చేత ఈ క్రింది అంశాలతో వాగ్దానాలు చేయించడం జరిగింది. 1)పిల్లలను ప్రతిరోజు బడికి పంపవలెను 2)పిల్లలు పాఠశాలకు రాకపోతే ఉపాధ్యాయుడికి తెలియజేయాలి. 3)ప్రతిరోజు ఇంటి వద్ద చదివించడం జరగాలి 4)ఈ విద్యా సంవత్సరం జరిగే ప్రతి తల్లిదండ్రుల సమావేశానికి హాజరై విద్యార్థుల ప్రగతి పై చర్చించాలి. 5) ప్రతి నెల పాఠశాలకు వెళ్లి విద్యార్థి ప్రగతి గురించి ఉపాధ్యాయులతో చర్చించడం 6) ప్రతిరోజు పాఠశాలలో ఏమి జరిగిందో ఇంట్లో విద్యార్థులతో చర్చించడం. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులు చేత ఆయా సబ్జెక్టుల వారిగా ప్రదర్శనలు నిర్వహింప చేశారు. భౌతిక శాస్త్రంలో న్యూట్రలైజేషన్ గురించి చేసిన ప్రయోగం చూసిన తల్లిదండ్రులు ఎంతగానో అభినందించారు. గణితంలో ఇంటిజర్స్ గురించిన కృత్యం మరియు ఇంగ్లీషులో నో వాటర్ నో లైఫ్ అనే అంశంపై విద్యార్థులు ఇచ్చిన ఉపన్యాసం, హిందీ లో ఆరవ తరగతి విద్యార్థులు ఇచ్చిన స్వయం పరిచయం తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జే.రామస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు బి శ్రీలత, ఎండి గియాజుద్దీన్, వి సహేందర్, పి పద్మజ, ఎ మమత, కె శ్రీవాణి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దానము లోకి నకిలీ ఐదు వందలు. హావా.?

● అమాయకులను లక్ష్యము చేసుకొని నకిలీ నోట్లు చాలామనీ జరుగుతుంది? ● ఓ వ్యాపారికి టోకరా వేయడం పై వెలుగు చూసిన నకిలీ నోట్లు చాలామనీ సమస్య





**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రశాంత ఉద్దానములో. అశాంతి లేపే విదంగా నకిలీ ఐదు వందకు నోట్లు చలా మణి దోపిడి జరుగుతుంది అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అధిక వడ్డీలకి అప్పులు ఇచ్చే వారినుంచి నకిలీ నోట్లు చాలామనీ జరుగుతుందని ప్రచారము సాగిస్తున్నారు. రేషన్ బియ్యము కొన్న వ్యాపారులు ఆలాగే మద్యము కొనుగోలు చేసే వారు కొందరు నకిలీ ఐదు వందల నోట్లు చాలామనీ జరుగుతుందని ప్రచారము సాగిస్తున్నారు.. అసలు నిజాలు వెలుగులోకి తేవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు..

# ముచ్చటగా "మూడవ" మత్స్య శాఖ సహాయ సంచాలకులు..?

- రెండు సంవత్సరాలుగా రికవరీ ని మరిచిన మత్స్యశాఖ అధికారులు...?
- సర్వసభ్య సమావేశాలలో చేసిన తీర్మానాలకు నెలలు గడిచే..?
- ఇంతకీ... చర్యలు తీసుకుంటారా వదిలేస్తారో...? లేక మరో కాకరవాయిని చేస్తారో...?
- ఇంచార్జ్ మత్స్య శాఖ సహాయ సంచాలకులను కలిసిన పందిళ్ళపల్లి బొప్పారం మత్స్యకారులు...!
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో నిధుల దుర్వినియోగం పాలకవర్గ తీర్మానాలకు వ్యతిరేకంగా పెత్తందారులుగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని రెండు సంవత్సరాలుగా మత్స్యకారులు జిల్లా రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో ఇటీవల పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించి మాజీ అధ్యక్షుడు రికవరీ చెల్లించాలని దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వం ఇచ్చే చేప పిల్లలను పందిళ్ళపల్లి పెద్ద చెరువు ఊరకుంట మరో2 కుంటల్లో వదులుకోవాలని మత్స్యకారులు మెజార్టీ ప్రకారం తీర్మానం చేసి గత మూడు నెలల క్రితం నుండి అనేకమార్లు జిల్లా స్థాయి అధికారులను కలిసి వినతి పత్రాలు విజ్ఞాపనలు అందించారని తెలిసింది. మత్స్య సొసైటీలో కాంట్రాక్టుగా చలామణి అవుతున్న మత్స్యకారులు కొందరు గత కొన్ని సంవత్సరాలుగా పెత్తనం చెలాయిస్తూ మత్స్యకారులను

## మాజీ అధ్యక్షుడు రికవరీ నిర్లక్ష్యం పై మత్స్యశాఖ ఏడికి ఫిర్యాదు...!



ఇబ్బందులు గురి చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులకు దరఖాస్తులు ఫిర్యాదులు అందించారు. ఆ మేరకు చర్యలు తీసుకోవాల్సిన మత్స్య శాఖ అధికారి ఇటీవల బదిలీ అయ్యారు మరో అధికారి జిల్లా కేంద్రానికి వచ్చి విధులు నిర్వహిస్తున్న సందర్భంలో వ్యక్తిగత సెలవులో వెళ్ళినట్లు సమాచారం. సూర్యాపేట జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న మత్స్య శాఖ ఏడి ఆంజనేయులు ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో పందిళ్ళపల్లి బొప్పారం మత్స్యకారులు శనివారం ఖమ్మం కలెక్టరేట్ సముదాయంలో మత్స్య శాఖ ఏడిని కలిసి పాలకవర్గం జనరల్ బాడీ సమావేశం తీసుకున్న నిర్ణయాలు చేసిన తీర్మానాలను ఏడి దృష్టికి తీసుకువెళ్లారు. కాగా రికవరీ కాంట్రాక్టర్ వ్యవస్థ అంశం గత సంవత్సర కాలంగా జిల్లా స్థాయిలో ఫిర్యాదులు అందుతున్నప్పటికీ సంబంధిత జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు పెద్దగా పట్టించుకోలేదని మత్స్యశాఖ కార్యదర్శి సైజానీ మత్స్యకారులు సింగారపు వీరభద్రం లింగం నాగేశ్వరరావు సింగారపు వీరమల్లు ఒక ప్రకటనలో ఆరోపిస్తున్నారు. కాగా ఇటీవల ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం కాకరవాయి మత్స్య సొసైటీలో మత్స్యకారులు రెండు వర్గాలుగా విడిపోయి ఇటీవల దాడులకు దిగిన వ్యవహారంలో మత్స్యశాఖ అధికారులు సక్రమంగా స్పందించలేదని దీంతో మత్స్యకారులు వర్గాలుగా విడిపోయినట్లు సమాచారం. పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ పరిధిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఊరకుంట కుమ్మరి కుంట మరో కుంట ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులు స్పష్టం చేస్తున్నప్పటికీ దళారు లు గా అవతారమైన కొందరు ఊరకుంటను గుప్పెట్లో పెట్టుకొని పందిళ్ళపల్లి పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో కొనసాగుతూ లబ్ధి పొందుతున్నట్లు ఫిర్యాదులు విమర్శలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా ఈ విషయంపై ఇన్చార్జి ఏడి ఆంజనేయులు మాట్లాడుతూ మత్స్యకారులు పెండింగ్ తీసుకోవాల్సిన చర్యలు చేసిన ఫిర్యాదులపై వివరించారని సోమవారం పందిళ్ళపల్లి వ్యవహారంపై తీర్మానాలు ఇతర నివేదికలను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. కేవలం పది రోజులకు ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన మాట వాస్తవమేనని అన్నారు. ఇప్పటికైనా జిల్లా జిల్లా కలెక్టర్ మత్స్య శాఖ సహాయ సంచాలకులు స్పందించి ప్రభుత్వ నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని పందిళ్లపల్లి బొప్పారం మత్స్యకారులు కోరుతున్నారు.

# పురాతన ,వారసత్వ సంపదకు నిలయం మెదక్ జిల్లా

- మా అధ్యక్షుడు ,విలక్షణ హాలీవుడ్ నటుడు, సినీ నిర్మాత మంచు విష్ణు

**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి జూలై 18** మా అసోసియేషన్ అధ్యక్షుడు,సినీ నటుడు మంచు విష్ణుకు ఘన స్వాగతం శనివారం ,మెదక్ జిల్లా లో టూరిజం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంచు విష్ణు ఏడుపాయలకు చేరుకోగానే అదనపు కలెక్టర్ నగేష్ మొక్క ను అందించి స్వాగతం పలికారు. ఏడుపాయల ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మత గుడిలోకి తీసుకెళ్లరూ.సినీ నటుడు మంచు విష్ణు ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు.ఆలయ చరిత్ర , ప్రాముఖ్యాన్ని అదనపు కలెక్టర్ నగేష్ మంచు విష్ణు కు వివరించారు. అనంతరం చారిత్రక నేపథ్యం కలిగిన మెదక్ ఖిల్లాను సందర్శించి దాని చరిత్రను జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు.అక్కడినుండి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మెదక్ సీఎస్ఐ కేథడ్రల్ చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...పురాతన ,వారసత్వ సంపదకు నిలయం మెదక్ జిల్లా అన్నారు. మన చరిత్ర గురించి



పుస్తకాల్లో చదివాం,ఎన్నో విన్నాం కానీ చూసింది చాలా తక్కువ అని సినీ నటుడు మంచు విష్ణు పేర్కొన్నారు.. మనకున్న చరిత్ర 95% ప్రపంచంలో వేరే దేశాలకు ఎవరికి లేదు అన్నారు..ఆ చరిత్రను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.. ఇక్కడున్న జిల్లా యంత్రాంగం మెదక్ జిల్లాలో ఉన్నటువంటి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ కూడా తయారు చేసినట్టు తెలిపారు.మెదక్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలతో పాటు, చారిత్రిక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి.. వాటిని కాపాడుకోవాలి.. హైదరాబాద్ నుంచి మెదక్ కు



కూతవేటు దూరంలో ఉన్న చారిత్రక పర్యాటక ప్రాంతాన్ని చూడకపోవడం సిగ్గుచేటు అనిపించింది అన్నారు. మన చరిత్రను మనం తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది అన్నారు .. భవిష్యత్తులో నేను నటించే సినిమాలో కానీ ప్రొడ్యూస్ చేసే సినిమాలో అయినా మెదక్ నుంచి ఒక సినిమాకు అవకాశం ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ అధికారి రమేష్,మున్సిపల్ కమిషనర్ నవీన్ ,మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,కౌన్సిలర్లు, డి ఎస్ పి ప్రసన్న కుమార్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు .

# కూనవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి: సీపీఎంమండల కమిటీ

**ప్రజావాణి ప్రతినిధి పోలవరం మండలం జూలై. 18.** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం: మండలం ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పోలవరం జిల్లా కూనవరం మండలాన్ని ప్రభుత్వం వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని సీపీఎం కూనవరం మండల కమిటీ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గోదావరి జలాలను ఇతర జిల్లాల రైతుల అవసరాలకు వినియోగిస్తుండగా, కూనవరం మండలం గుండా ప్రవహించే సీలేరు, శబరి, గోదావరి నదుల నీటిని స్థానిక రైతులకు అందించడంలో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. జూన్ నెల నుంచి సరిపడా వర్షాలు లేకపోవడంతో మండలంలోని గిరిజన రైతులు సాగు పనులు చేపట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కూనవరం మండలంలో శబరి, గోదావరి నదులు ప్రవహిస్తున్నప్పటికీ శాశ్వత సాగునీటి ప్రాజెక్టులు,ఎత్తిపోతల పథకాలు, రిజర్వాయర్లు నిర్మించలేదన్నారు. దీంతో మెట్ట భూముల్లో పూర్తిగా వర్షాధారంగా సాగు చేసే గిరిజన



రైతులు ఈ ఏడాది తీవ్ర నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. శబరి, గోదావరి పరివాహక ప్రాంతాల్లో వరదల కారణంగా ఖరీఫ్ పంటలు సాగు చేయడం సాధ్యం కాక రైతులు రబీ పంటలపైనే ఆధారపడుతున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూనవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాలని సీపీఎం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు. కూనవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో పాటు పోలవరం ప్రాజెక్టు ప్రభావిత రైతులకు పూర్తి సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు అందించాలని, ప్రతి గిరిజన రైతుకు 90 శాతం సబ్సిడీతో పాడి పశువులు ఇవ్వాలని, మెట్ట భూములకు విద్యుత్ లేదా సోలార్ బోర్ల ద్వారా సాగునీటి సదుపాయం కల్పించాలని, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు పూర్తి సబ్సిడీతో అందించాలని, పోడు భూముల్లో పండించే పంటలకు కూడా క్రాప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, మడకం నాగమణి, మండల కమిటీ సభ్యుడు తెల్లం తమ్మయ్య, ఎంపీటీసీ ధర్మూల అమ్మోజి, మహిళా సంఘం నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విచారణ ఎదుర్కొంటున్న ఖైదీల కేసులపై సమీక్ష...

- పాల్గొన్న జైలు పోలీస్ అధికారులు.
- నవంబర్ 21 ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 18** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ , యాదాద్రి భువనగిరి అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎ.జయరాజు జిల్లా కోర్టులో విచారణ ఎదుర్కొంటున్న ఖైదీల కేసులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న పోలీసు , జైలు అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సమావేశంలో స్పెషల్ జడ్జి మిలింద్ కాంబ్లీ , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత , సబ్ జైలు సూపరింటెండెంట్ జె. నెహ్రూ , భువనగిరి ఎసిపి రవీందర్ , యాదాద్రి ఎసిపి శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు మాట్లాడుతూ నేడు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన చెక్ బౌన్స్ ప్రత్యేక లోక్ అదాలత్ లో 5 కేసులు పరిష్కరించినట్లు , రూ. 1960000/- చెల్లింపులు జరిగాయని , తిరిగి చెక్ బౌన్స్ ప్రత్యేక లోక్ అదాలత్ నవంబర్ 21 తేదిన నిర్వహించ నున్నట్లు , ప్రత్యేక లోక్ ఆదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు.



# ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే ఎన్ఎఫ్ బిఎస్ కింద రూ.20 వేల ఆర్థిక సాయం



**ఆర్మూర్ టౌన్, జులై 18 (మన సమగ్ర ప్రజావాణి)** :జాతీయ కుటుంబ ప్రయోజనమైన నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ను (ఎన్ఎఫ్ బి ఎస్) బిలో పవర్టీ లైన్ పరిధిలోనున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సురకంటీ చిన్నా రెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పల్లె (హరిపూర్) గ్రామములో లబ్ధిదారులైన ఒకరికి ఎస్ కె చిన్నా రెడ్డి సమక్షంలొ గ్రామ సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఎల్క రంజిత్ చేతుల మీదుగా లబ్దిదారులకు రూ 20 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం లొ చేపూర్ గ్రామశాఖ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ మాజీ ఎంపిటిసి జన్నేపల్లి గంగాధర్ కాంగ్రెస్ నాయకులు రాంసన్ జోరిగే ధర్మయ్య సాయంగౌడ్ కొంపల్లి సుధాకర్ అది శ్రీను దేవరాజ్ నితిన్ రాజ్ భూమేష్ సర్దా బాపి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై మండల స్థాయి అవగాహన సదస్సు

**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జులై 18 (ప్రజావాణి):** గ్రామాల సమగ్ర అభివృద్ధికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు (గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్) ఎంతో కీలకమని ఎండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీఓ అధ్యక్షతన



'జిపిడిపి' ఇతర స్థానిక అభివృద్ధి అంశాలపై మండల స్థాయి అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ దొండ కృపాకర్ మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా, అత్యంత పారదర్శకంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. ఈ సదస్సులో ముఖ్యంగా గ్రామాలలోని పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తూ, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, మండల వైద్యాధికారి డాక్టర్ లవకుమార్, మండల వ్యవసాయ అధికారి కామల్ల మహేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి, మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, ఎలక్ట్రిసిటీ ఏఈ సమ్మయ్య, వెటర్నరీ డాక్టర్ మనోజ్, ఏపిఎం తులసి మాతా, ఐసిడిఎస్ అండాలు తదితరులు పాల్గొన్నారు.

# మడికొండ గురుకుల విద్యార్థినుల ప్రతిభకు మరోసారి నిదర్శనం

- నీట్--2026లో విశేష ఫలితాలు.. ఉన్నత విద్యా సంస్థల్లో సీట్లు సాధించిన విద్యార్థినులు



**నడి కూడా ప్రజావాణి జూలై 18 మడికొండ:** నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, విలువలతో కూడిన బోధన అందిస్తూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్), మడికొండ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. నీట్--2026లో ఈ విద్యాసంస్థ విద్యార్థినులు ప్రతిభ కనబర్చి పాఠశాల ఖ్యాతిని మరింత పెంచారు.పరీక్షలో ఎన్. శ్రీలేఖ 447/720 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరచగా, కె. సైనా 322, జి. భవాని 318, ఎన్. స్నేహిత 313, చైత్ర 312, మేరీ 303 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. అంతేకాకుండా విద్యార్థిని ఆర్. స్పందన ఎన్ఐటీ వరంగల్‌లో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులో ప్రవేశం పొందగా, దివ్య ప్రతిష్ఠాత్మక ఐఐటీ భిలాయ్‌లో సీటు సాధించడం సంస్థకు మరో గర్వకారణంగా నిలిచింది.గ్రామీణ, సామాన్య కుటుంబాలకు చెందిన విద్యార్థినులు తమ పట్టుదల, కృషి, ఆత్మవిశ్వాసంతో ఈ విజయాలను అందుకోవడం అభినందనీయం. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి, పోటీ పరీక్షలకు సమర్థంగా తీర్చిదిద్దడంలో మడికొండ గురుకుల అధ్యాపక బృందం నిరంతరం కృషి చేస్తోందని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ జి. జ్యోతి, అధ్యాపకులు అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గదర్శకత, విద్యార్థినుల అంకితభావమే ఈ విజయాలకు మూలమని పేర్కొన్నారు.మడికొండ గురుకులం గత కొన్నేళ్లుగా విద్య, క్రీడలు, పోటీ పరీక్షల్లో విశిష్ట ఫలితాలు సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. ఈ ఏడాది సాధించిన ఫలితాలు కూడా ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, భావి విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

# ఘనంగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**దేవరకొండ ప్రజావాణి, జూలై 18:** ఉమ్మడి గుడిపల్లి--పి.ఏ.పల్లి మండలాల పరిధిలోని అంగడిపేట ఎక్స్‌రోడ్ వద్ద ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం నల్లగొండ జిల్లా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా



బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యుడు రామావత్ రవీంద్ర కుమార్ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, దూదిపాల అశ్విని, రాజేందర్ రెడ్డి, రాయనబోయిన శ్రీనయ్య, ఆడెపు నాగేష్, రామావత్ కిషన్, రామావత్ హరినాయక్, ఉమ్మడి మండల మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, బీఆర్ఎస్ మండల నాయకులు తోటకూరి పరమేష్, శ్రీను నాయక్, వంగాల కృష్ణారెడ్డి, గన్నెబోయిన వెంకటయ్య, ఓర్సు సత్యనారాయణ, కొమర రాంబాబు, శ్రీరాములు, మారపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# పాపయ్యపేట హెల్త్ సెంటర్ లో సర్పంచ్ ఆకస్మిక తనిఖీలు..

- పంచాయతీ సిబ్బందితో స్వయంగా పారిశుధ్య పనులు
- సమస్యల పరిష్కారానికి హామీ.




**చెన్నారావుపేట జూలై 18 ప్రజావాణి** చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామ హెల్త్ సెంటర్‌ను శనివారం సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది అటెండెన్స్, పేషంట్స్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన గడ్డి, చెత్తాచెదారాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి శుభ్రం చేయించారు. నీటి వసతి లేక మరుగుదొడ్లు వినియోగంలో లేవని ఆశా కార్యకర్త గూగులోతు కమలాదేవి సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే కాంట్రాక్టర్‌తో మాట్లాడి మోటార్ వేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల సారంగం, వార్డు మెంబర్ గుర్రం రవి, కార్యదర్శి కత్తెరపెల్లి రాజు, మొర్రి కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి పశువైద్యశాలకు శాశ్వత వైద్యాధికారిని నియమించాలి: తహసీల్దార్‌కు వినతి



**చెన్నారావుపేట జూలై 18 ప్రజావాణి** :చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పశువైద్యశాలకు శాశ్వత పశువైద్యాధికారిని నియమించాలని కోరుతూ మాజీ సర్పంచ్ చింతకింది అశోక్ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం నాయకులు తహసీల్దార్ అబిద్ అలీ కి వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఏడాది కాలంగా ఇక్కడ పూర్తి స్థాయి పశువైద్యుడు లేకపోవడంతో ఆరు గ్రామపంచాయతీల పరిధిలోని పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సకాలంలో వ్యాక్సిన్లు అందక మూగజీవాలు మరణిస్తూ రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి శాశ్వత పశువైద్యాధికారిని నియమించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, మండల కార్యదర్శి జక్క రవి, ఎండి బాషా, సతీష్, రాజమహమ్మద్, రాంరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20వ తేదీన ప్రజావాణి రద్దు



- జిల్లా కలెక్టర్ కె హరిత

**జూలై 18, కొమ్మురం బీం ఆసిఫాబాద్ జిల్లా** ఉట్నూర్ లోని పి.ఎం.ఆర్.సి. సమావేశ మందిరంలో ఈ నెల 20వ తేదీన జిల్లా స్థాయి అధికారులతో ఉమ్మడి జిల్లా మంత్రి, రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించనున్నందున 20వ తేదీ సోమవారం రోజున జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కే హరిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు జిల్లా పౌర సంబంధాల అధికారిచే జారీ

# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట జూలై 18 ప్రజావాణి** ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించిన చెన్నారావుపేట మండలం కాలనీకి చెందిన కంజర్ల సాయిబాబు 10వ రోజు కార్యక్రమం సందర్భంగా వారి కుటుంబానికి శనివారం బిఆర్ఎస్ నాయకులు 75 కేజీల బియ్యాన్ని అందజేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు.. మాజీ ఎంపీపీ జక్కా అశోక్ 25 కేజీలు, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య 50 కేజీల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బర్ల శ్రీకాంత్, జంగిలి రాజు, నర్మెట సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్సీ కమిషన్‌కు వినతి




**ప్రజావాణి // గోదావరిఖని** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు డీవీఎంసీ సభ్యుడు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కవ్వంపెల్లి సతీష్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమక్షంలో జరిగిన సమీక్ష సమావేశంలో గురుకులాల్లో ఖాళీ సీట్ల భర్తీ, అంబేద్కర్ భవనానికి నిధులు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి, సింగరేణి సమస్యల పరిష్కారం, బకాయిల విడుదల తదితర అంశాలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని చైర్మన్ బక్కి వెంకటయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.

# కోటగిరి చిన్నారులకు క్రికెట్ కిట్ అందజేత



**కోటగిరి/ప్రజావాణి:**-నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం కోటగిరి మండల కేంద్రంలోని అంబం గల్లి చిన్నారులకు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం క్రికెట్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఏముల నవీన్,పత్తి సతీష్, సీతారాం నాయక్,మాజీ వార్డ్ మెంబర్ దుబాస్ మహేష్,అలపాటి హరికృష్ణ, కప్ప సాయిలు,దుబాష్ సాయిలు, దుబాస్ గిర్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి... !

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన మంత్రి




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** పాలేరు నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, ప్రజలకు వీటి ఫలాలు త్వరితగతిన అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.కూసుమంచి క్యాంపు కార్యాలయంలో శనివారం పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పురోగతిపై ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి మంత్రి, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి, నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ నిర్మాణ, మౌళిక వసతుల పనులను ఇంజనీరింగ్ శాఖల వారీగా సమీక్షించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్ని పనులు మంజూరయినది, వాటిలో ఎన్ని పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభమయ్యాయి, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎన్ని పనులు పురోగతిలో ఉన్నాయి,సాంకేతిక లేదా ఇతర కారణాల వల్ల ఇంకా టెండర్ కాని పనులు ఎన్ని ఉన్నాయి అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెండర్లు నిలిచిపోయిన పనులకు అడ్డంకులను తొలగించి వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాస చారి, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, నియోజకవర్గ ఎంపీడీవోలు, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో మూడు రోజుల ఉచిత జనరల్ మెడిసిన్ మెగా ఆరోగ్య శిబిరం

- అపోలో రీచ్ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్ డా ఎన్ రాజి రెడ్డి (ఎం బి బి ఎస్ డి ఎన్ బి)




**జమ్మికుంటజూలై 18 (ప్రజావాణి)** ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ వరంగల్ ఆధ్వర్యంలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్ డా. ఎన్. రాజి రెడ్డి (ఎం బి బి ఎస్ డి ఎన్ బి) సేవలతో జూలై 21 22, 23 తేదీలలో ప్రత్యేక ఉచిత జనరల్ మెడిసిన్ ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించిందిఈ శిబిరంలో మధుమేహం (డయాబెటిస్) అధిక రక్తపోటు (బీపీ) థైరాయిడ్ వ్యాధులు వైరల్ జ్వరాలు సాధారణ ఆరోగ్య సమస్యలు వంటి అనారోగ్యాలపై నిపుణుల వైద్య పరీక్షలు సలహాలు అవసరమైన చికిత్స అందించబడుతుందిఆరోగ్య శిబిరంలో భాగంగా సీబీపీ (సి బి పి) రక్తంలో చక్కెర పరీక్ష (ఆర్ బి ఎస్/హెచ్ బి ఎస్) సీరమ్ క్రియాటినిన్ పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తారు. అలాగే లిపిడ్ ప్రొఫైల్ థైరాయిడ్ ప్రొఫైల్ హెచ్‌బీఏ1సీ (హెచ్ బి ఏ1 సి ) వంటి ముఖ్యమైన రక్త పరీక్షలపై 50% ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నారుమధుమేహంబీపీ థైరాయిడ్ వంటి వ్యాధులు ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించకపోయినా నిర్లక్ష్యం చేస్తే గుండె, మూత్రపిండాలు కంటి చూపు వంటి కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వైద్యులుసూచిస్తున్నారుఅందువల్ల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి సమయానికి చికిత్స పొందాలని సూచించారుఈ శిబిరం జూలై 21, 22, 23 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ కొత్తపేట క్రాస్ రోడ్ ఆరెపల్లి వరంగల్ లో నిర్వహించబడుతుంది ప్రజలందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది అపాయింట్‌మెంట్ వివరాలకు 94598 75555.

# జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం

- ఉపాధ్యాయుల బృందంఉపాధ్యాయ బృందం కృషి చేస్తున్నామని తల్లిదండ్రులందరూ మీ యొక్క పిల్లల్ని క్రమం తప్పకుండా పాఠశాలకి రెగ్యులర్గా పంపించాలని




**జమ్మికుంట జులై 18 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట యందు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులచే సమావేశము నిర్వహించడం జరిగినదిఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు 25 మంది హాజరై వారి వారి సందేశా లను తెలియజేయడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్ మాట్లాడుతూ మన పాఠశాల గత విద్యా సంవత్సరం అనగా 2025 26 విద్యాసంవత్సరానికి పదవ తరగతిలో 47 మందికి గాను 47 మంది విద్యార్థులు అత్యున్నత మార్కులతో 100% ఉత్తీర్ణత కావడం జరిగినది. అలాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో 48 మంది విద్యార్థులు ఉన్నారు వారు కూడా 100% ఉత్తీర్ణత సాధించడానికి మా పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషి చేస్తున్నామని తల్లిదండ్రులం దరూ మీ యొక్క పిల్లల్ని క్రమం తప్పకుండా పాఠశాలకి రెగ్యులర్గా పంపించాలని పాఠశాలలో నేర్పించినటు వంటి పాఠ్యాంశాలను ఇంటి దగ్గర కూడా పరిశీలించాలని తల్లిదండ్రులను కోరడం జరిగినది. ఈ సంవత్సరం 2026-27 విద్యా సంవత్సరంలో 45 అడ్మిషన్స్ సేకరించామని మే నెలలో బడిబాట కార్యక్రమంలో గ్రామ గ్రామానికి ఇంటింటికి వెళ్లి అడ్మిషన్లను నమోదు చేయడం జరిగినదని అలాగే జమ్మికుంట ఇతర ప్రాంతాలు అయినటువంటి ప్రైవేట్ పాఠశాలల నుండి కూడా 11 అడ్మిషన్లను నమోదు చేయడం జరిగిందని, ఇంకనూ ఆగస్టు చివరి వరకు మరి 20 అడ్మిషన్ల వరకు వచ్చే అవకాశం ఉందని తెలిపారుపాఠశాల ఉపాధ్యాయులు కే జయప్రకాష్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు అందరూ మంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించా లని ఇంటి వద్ద కూడా విద్యార్థులందరినీ తల్లిదండ్రులు చక్కగా విద్యను అభ్యసించే వాతావరణాన్ని నెలకొల్పాలని కోరడం జరిగినది పాఠశాల మధ్యాహ్న భోజనంలో చిన్న చిన్న అవాంతరాలు ఉన్నాయని వాటిని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని, విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు పాఠశాలలోని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క చదువు వారి యొక్క వ్యక్తిగత పరిశుభ్రత సమస్యలు వివరించడం జరిగినది ఈ సందర్భంగా ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని కుమారి నిడిదొడ్డి శృతి తయారుచేసిన జీవశాస్త్ర కృత్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల ముందు ప్రదర్శించి మంచి మన్ననలను పొందడం జరిగినదిఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్ ఉపాధ్యాయులు కే జయప్రకాష్ సిహెచ్ వేణు కే సత్యనారాయణ జి. అన్నపూర్ణ ఏ. సురేష్ సిహెచ్. రామకృష్ణ కే. శంకర్ రాధికా రాణి ఎం ఐలయ్య డి. పరమేశ్వర్ స్రవంతి దేవేందర్ అరుణ తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంటులో ప్రవేశపెట్టే వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లును వెంటనే ఆపాలి

- పార్లమెంట్ లో వ్యతిరే కించాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి వినతి





**మేడిపల్లి జూలై 18( మన ప్రజావాణి)** పార్లమెంటులో ప్రవేశపెట్టే వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లును వెంటనే ఆపాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం డి అన్వర్ డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు 2025 రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా ఉన్నదని, ఇందులో అనేక సమస్యలు,పేద విద్యార్థుల హక్కులు కాలరాసే చట్టాలు ఉన్నాయని బిల్లుకు వ్యతిరేకంగా తమ గళం విప్పాలని ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ మాట్లా డుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు 2025ను తీవ్రంగా వ్యతిరేకిస్తుంది,ఎందుకంటే ఇది రాజ్యాంగ పరిమి తులను ఉల్లంఘిస్తూ, కేంద్ర,రాష్ట్రాల మధ్య ఫెడరల్ (సమాఖ్య) విధానాన్ని బలహీన పరుస్తుంది,సంస్థాగత స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుంది.ఉన్నత విద్య యొక్క ప్రజాస్వామ్య మరియు సమగ్ర స్వభావాన్ని ముప్పులోకి నెడుతుంది.అదేవిధంగా విద్యార్థులు,ఉపాధ్యాయుల ప్రజాస్వామ్య హక్కులపై ప్రభావాలను చూపు తుంది.దేశంలో ఉన్నత విద్యారంగ నియంత్రణ సంస్థలైన యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్,ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నాలజీ ఎడ్యుకేషన్, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ స్థానంలో ఒకే ఒక సర్వోన్నత సంస్థగా విబిఎస్ఏ ను ఏర్పాటు చేయాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తుంది.విద్యా నియంత్రణ సంస్థలు కేవలం ప్రభుత్వంలో ఒక భాగంగా మారిపోతాయని, వర్సిటీల స్వయంప్రతిపత్తి పూర్తిగా దెబ్బతిం టుందని,బిల్లు ద్వారా ఉన్నత విద్యపై రాష్ట్రాలకు ఉన్న హక్కులను కేంద్రం లాక్కుంటోందని,ఐఐటి, ఐఐఎం,ఎన్ఐటి,ఐఐఐటి, ఐఐఎస్ఈఆర్ కూడా విబిఎస్ఏ నియంత్రణలోకి వస్తే విద్యారంగానికి స్వయంకృత ఎక్కడుంటుందని,రాష్ట్ర విశ్వవిద్యాల యాల స్వయం ప్రతిపత్తికి భంగం కలిగించేలా ఈ బిల్లు ప్రతిపాదన లు ఉన్నాయని ఇది పూర్తిగా ప్రభుత్వ విద్యారంగ బలోపేతాని కి పూర్తిగా వ్యతిరేకంగా బిల్లు ఉంది.ప్రతిపాదిత బిల్లులో పై అంశాలను పరిశీలించి, ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం ఆ బిల్లును వ్యతిరేకించి,పార్లమెంట్ చర్చించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణ, సాయి, అరవింద్,మధు తదితరులు పాల్గొన్నారు.

# పలాస జంట పట్టణాల్లో నిత్యవసర సరుకులు ధరలు మండి పోతున్నాయి..

- కాయగూరలు నుంచి బియ్యం వరకు భారీగా పెరిగిన ధరలు
- పట్టించుకొని పాలకులు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వము లో నిత్యవసర సరుకులు ధరలు పై నియంత్రణ లేకుండా పోయాయి..దీంతో ప్రజలు. ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారు అయితే కొత్తగా వచ్చిన కూటమి సర్కారు అధికారము లోకి వచ్చాక నిత్యవసర సరుకులు ధరలు పెరగడం పై వినియగ దారులు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు.సామాన్య. మధ్య తరగతి కుటుంబాల్లో సంపాదన పెరిగక పోవడము. ధరలు పెరిగి పోవడము తో బడుగు వర్గాలు బతుకులు అష్టకష్టాలు పడుతున్నారూ కూరగాయల నుండి కిరాణం వరకు.. ఒక్క నెలలోనే భారీగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు!సామాన్య ప్రజలకు నిత్యావసర ధరలు షాకిస్తున్నాయి. గత నెలతో పోల్చుకుంటే.. రోజూ తినే కూరగాయల, బియ్యం, పప్పు, అల్లం అనుంచి గ్యాస్ వంటి అన్ని నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి. ఈ భారీ పెరుగుదల సమాన్యుడి నెలవారి జీవితంపై




తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతుంది. యుద్ధం పరిణామాలు, వర్షాభావ పరిస్థితులే ఈ పెరుగుదలకు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు.
అప్పటి కైన అధికారులు జోక్యం చేసుకొని నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..






# ఎల్‌నినో ప్రభావం: పంటల మార్పిడిపై రైతులకు అవగాహన

- క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) అబ్దుల్ సమీ ఆధ్వర్యంలో
- ఎల్‌నినో ప్రభావం: పంటల మార్పిడిపై రైతులకు అవగాహన



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జులై 18**అడవిదేవులపల్లి, జూలై 18:అడవిదేవులపల్లి మండలం ఉల్యాయపాలెం గ్రామంలో శనివారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) అబ్దుల్ సమీ ఆధ్వర్యంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో (El Nio) ప్రభావం వల్ల తలెత్తే పరిస్థితులు, వర్షాభావ సూచనలను దృష్టిలో ఉంచుకుని రైతులు సాంప్రదాయ పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గ చూపాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఏఈఓ అబ్దుల్ సమీ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల వల్ల నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున, ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల జోలికి వెళ్లకుండా తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇచ్చే ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. పంటల మార్పిడి ద్వారా భూసారం పెరగడమే కాకుండా తెగుళ్ల ఉధృతిని కూడా తగ్గించవచ్చని వివరించారు.రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ, ప్రభుత్వ సూచనలను పాటిస్తూ నష్టాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే పునాది

- ముల్కనూర్ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి)** :చిగురుమామిడి మండలంలోని టీజీఎస్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో శనివారం రోజున విద్యార్థులు, వారి తల్లిదండ్రుల తో పేరెంట్స్--టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సాంబారీ భారతమ్మ కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. భవిష్యత్తులో విద్య ద్వారానే అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఇంటి వద్ద టీవీ, వాట్సాప్ వంటి వాటికి ఎక్కువ సమయం కేటాయించకుండా చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ టీజీఎస్ మోడల్ స్కూల్‌లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయ బృందం ఎంతో కృషి చేస్తోందని ప్రశంసించారు.పాఠశాల ప్రిన్సిపాల్ హర్జితు కౌర్ మాట్లాడుతూ... విద్యతోనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. భవిష్యత్తులో ఏ రంగంలో రాణించాలన్నా విద్యే ప్రధాన బలం అని పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేశు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో ఆర్.ఎస్. బ్రదర్స్ షోరూం ప్రారంభోత్సవం

- పాల్గొన్న ప్రముఖ వెండితెర జంట అక్కినేని నాగచైతన్య,శోభిత ధూళిపాల

**మేడిపల్లి జూలై 18 (మన ప్రజావాణి)**దేశ వ్యాప్తంగా వినియోగదారుల విశ్వసనీయతను చేరుకున్న సంస్థలలో ఒకటిగా పేరు పొందిన ఆర్.ఎస్. బ్రదర్స్ తన బ్రాండ్‌ను మరింతగా విస్తరించేలా ముందడుగు వేస్తూ,అందులో భాగంగా తమ 19వ షోరూమ్‌ను శనివారం బోడుప్పల్, పీర్జాదిగూడ పిల్లర్ నెంబర్ 93,94 వద్ద శుభారంభం చేసుకొంది.విశ్వనగరంలో భాగంగా అభివృద్ధి చెందుతున్న బోడుప్పల్ లోని షాపింగ్ ప్రియులకు కనువిందు చేసే ఈ షోరూమ్‌ను ప్రముఖ వెండితెర జంట అక్కినేని నాగచైతన్య,శోభిత ధూళిపాల చే ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగచైతన్య మాట్లాడుతూ అటు సంప్రదాయాల్నీ,ఇటు ఆధునిక పోకడలనూ సరిసమానంగా ప్రతిబింబించేలా వస్త్ర వైవిధ్యాన్ని అందిం చడంలో ఆర్.ఎస్ బ్రదర్స్ అగ్రశ్రేణి బ్రాండ్‌గా వినియోగదారుల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదిం చుకుందని అన్నారు. దీనికి నిదర్శనంగా బోడుప్పల్ లోని 19వ షోరూమ్ అంటూ ఇందులోని ప్రత్యేకతలను నాగ చైతన్య కొనియాడారు.షోరూమ్ లోని వివిధ విభాగాల్ని సందర్శించిన శోభిత ధూళిపాళ కుటుంబంలోని వివిధ వయసుల వారి అభిరుచుల్ని,దృష్టిలో ఉంచుకుని వివాహాది శుభకార్యాలకు,ఇతర పర్వదినాలకు అచ్చంగా సరిపోయే వస్త్రాలని బోడుప్పల్ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఆర్.ఎస్. బ్రదర్స్‌ను అభినం దించారు.సరికొత్త ట్రెండ్స్‌ను ప్రతిబింబించే వస్త్రాలు ఈ షోరూమ్‌లో ఉన్నాయని ప్రశంసించారామె.ఈ సందర్భంగా పి.









వెంకటేశ్వర్లు,ఎస్. రాజమౌళి,టి.ప్రసాద రావు (ఫౌండర్ ఢ చైర్మన్ ) మాట్లాడుతూ మా 19వ షోరూమ్ బోడుప్పల్ లో నెలకొల్పడం మాకెంతో ఆనందంగానూ గర్వకారణంగానూ ఉంది. దశాబ్దాల వ్యవధిలో వైవిధ్య భరితమైన వస్త్రాలను అందించే సంస్థగా మాకు లభించిన ఖ్యాతిని మేము కొత్తగా నెలకొల్పే ప్రతీ షోరూమ్ ద్వారా మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తాము.బోడుప్పల్ వాసుల అభిరుచుల్ని ప్రతిబింబించే వెరైటీలను ఒకే చోట సమకూర్చేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటాము అని అన్నారు.

# చెన్నారావుపేట మండలంలో యూపీ బృందం పర్యటన





**చెన్నారావుపేట జూలై 18 ప్రజావాణి** ఉత్తరప్రదేశ్‌కు చెందిన శరేంద్రనాథ్ రుక్మిణి నేతృత్వంలోని 30 మంది సభ్యుల బృందం శనివారం మండలంలో పర్యటించింది. ఈ సందర్భంగా చెన్నారావుపేట ఆదర్శ గ్రామ సంఘం ఖాదర్ పేట సరస్వతి గ్రామ సమైక్య సంఘాలతో పాటు ఆశాజ్యోతి మండల సమైక్య సమావేశాలను వారు పరిశీలించారు. మహిళా సంఘాల పనితీరు, బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి రుణాల ద్వారా మహిళలు సాధించిన ఆర్థికాభివృద్ధి, వారి జీవనోపాధి కట్టుబాట్లను బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఖాదర్‌పేట సర్పంచ్‌లు,సెర్ప్ పీఎం వెంకటేశ్వర్లు, డీపీఎం అనిల్, ఏపీఎంలు రాజు, తిలక్, ఎంఎస్ ఓబీలు వెంకటలక్ష్మి, భాగ్యలక్ష్మి, పుష్ప, సీసీలు, వీఓఏలు, ఎఫ్‌పీఓ విజేందర్, సంఘాల సభ్యులు సరిత, అనుష, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి

- మనిషిని మనిషి లాగా ఉండనివ్వదు,మనిషిని మూర్ఖంగా మారుస్తుంది మూఢ నమ్మకం అందుకే నమ్మొద్దు
- డిప్యూటీ డిఎంహెచ్ఓడాక్టర్ ప్రభుదాస్
- మున్సిపల్ కౌన్సిలర్స్ ఎగిత సుజాత అశోక్ మైస శిరీష రవి ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ డాక్టర్ సంధ్యారాణి డాక్టర్ కార్తీక్ డాక్టర్

**జమ్మికుంట జులై 18 (ప్రజావాణి )** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట 13,14 వార్డులలో గత రెండు నెలల నుండి నుండి జరుగుతున్న సంఘటనలు (యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు) వార్డులలో చేతబడి బాణామతి జరుగుతుందని కీడు సోకిందని వార్డ్ ప్రజలందరూ పట్టణం విడిచి జమ్మికుంట పట్టణ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం పట్టణంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం ఈరోజు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ సారథ్యంలో ఆబాది జమ్మికుంట 13,14 వార్డులలో గడపగడపకు చేతబడి,బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ పట్టణంలో అవగాహన



ర్యాలీ నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ హుజురాబాద్ మాట్లాడుతూ చేతబడి,బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని మూఢనమ్మకం మనిషిని మూర్ఖంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరచడం జరిగింది అలాగే వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది వార్డ్




కూడలి వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్ మున్సిపల్ కౌన్సిలర్స్ ఎగిత సుజాత అశోక్ మైస శిరీష రవి ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ డాక్టర్ సంధ్యారాణిడాక్టర్ కార్తీక్ డాక్టర్ మహోన్నత పటేల్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం సూపర్వైజర్ సదానందంఏఎన్ఎంలు సరళమంజులరాధహెల్త్ అసిస్టెంట్ నరేందర్ఆశా కార్యకర్తలువార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత పెంచడమే నో బ్యాగ్ డే

- ఒత్తిడి లేని ఆచరణాత్మకంగా నేర్చుకోవటం అనేది నో బ్యాగ్ డే యొక్క ప్రధానమైన ఉద్దేశమని హెచ్ఎం రాజారావు
- పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ చిలుకూరు పాఠశాలలో ఘనంగా నో బ్యాగ్ డే





**చిలుకూరు జూలై18(ప్రజావాణి )::** చిలుకూరు మండల కేంద్రంలో శనివారం పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారావు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత ఆలోచనలు పెంచడం. అనుభవాత్మకంగా, ఆనందదాయకమైన అభ్యాసన, బ్యాగ్ భారాన్ని తగ్గించి ఒత్తిడి లేని ఆచరణాత్మకంగా విద్య నేర్చుకోవడమే నో బ్యాగ్ డే యొక్క ప్రధానమైన ఉద్దేశమని అన్నారు. విద్యార్థులు ఏకపాత్రలు,నాటికలు,పాటలు నృత్యాలు ,గణిత ప్రక్రియ నైపుణ్యాలు,భాషా నైపుణ్యాల కృత్యాలు ,క్విజ్ కార్యక్రమం,సైన్స్ ప్రయోగాలు చేసి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు అని, ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల విద్యను మరింత ఆసక్తికరంగా ప్రయోజనకరంగా తయారు చేస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కోదండ రామయ్య, కైలాస్ వెంకటేశ్వర్లు, షేక్.జానిమియా, ఆదినారాయణ, రవికుమార్ , రామారావు ,జానీ మియా , కస్తూరి అప్పారావు, అమీదాభి,జానకి రెడ్డి ,రేణుక,శాంసన్,,సజ్జన్ కుమార్,వేంకటేశ్వర్లు , సత్యం, రామకృష్ణ, అంకిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నేరెళ్ల బాధితుడి కుటుంబానికి అండగా నిలవాలి

- గోపాల్ మృతి పట్ల టీఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి మజీద్ ఆవేదన
- కొంత నగదు, బియ్యం అందజేసి కుటుంబానికి ధైర్యాన్ని నింపిన నాయకులు.
- మృతి చెంది వారం గడిచిన ప్రభుత్వం స్పందన లేదు

**తంగళ్లపెల్లి, ప్రజావాణి జూలై 18** రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల గ్రామానికి చెందిన బాధితుడు గంధం గోపాల్ మృతి చెందడం బాధాకరమని, ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టీఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి మజీద్ డిమాండ్ చేశారు.శనివారం టీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మజీద్ మృతుడు గోపాల్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బియ్యం, కొంత నగదు అందించి కుటుంబానికి ధైర్యం చెప్పారు.మజీద్ మాట్లాడుతూ, 2017 జూలై 11న నేరెళ్ల గ్రామంలో ఇసుక లారీ ఢీకొని గంధం మల్లేష్ మృతి చెందిన ఘటన అనంతరం నిరసన వ్యక్తం చేసిన గ్రామస్తులపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు



చేసి, ఎనిమిది మందిని అరెస్టు చేసి థర్డ్ డిగ్రీకి గురిచేసిందన్నారు. జైలు నుంచి విడుదలైన వారిలో గంధం గోపాల్ తీవ్ర అనారోగ్యానికి గురై, ఖరీదైన వైద్యం చేయించుకోలేక ఈ నెల 10న మృతి చెందినట్లు తెలిపారు.ఇప్పటికే వారం రోజులు గడిచినా ప్రభుత్వం గానీ, సంఘటనకు కారణమైన నాయకులు గానీ స్పందించకపోవడం బాధాకరమన్నారు. గత ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చి, ఎన్నికల అనంతరం విస్మరించాయని ఆరోపించారు.గోపాల్ కుటుంబంలో భార్య లావణ్య, వివాహిత కుమార్తె అక్షిత, వివాహానికి సిద్ధమైన కుమార్తె నిక్షిత, మైనర్ కుమారుడు అభినయ్ ఉన్నారని పేర్కొంటూ, ఈ నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సాయం అందించి అండగా నిలవాలని మజీద్ కోరారు.ఈ కార్యక్రమంలో కదిరే భాస్కర్ గౌడ్, సయ్యద్ జావిద్, మార్వాడి దేవరాజు, ఓర్సు అశోక్, మండపల్లి రవి, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన మందిరంలో 'గురువుల' కొట్లాట: పోలీస్ స్టేషన్‌కు చేరిన బండపల్లి ప్రభుత్వ పాఠశాల వివాదం

● విచారణ చేపట్టిన చందుర్తి ఎస్సైజిల్లెల్ల రమేష్.



**ప్రజావాణి వేములవాడ టౌన్ 18 జులై 2026** సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య తలెత్తిన విభేదాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. పాఠశాల నిర్వహణ,బాధ్యతల అప్పగింతకు సంబంధించిన విషయాలపై ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ రెడ్డి, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు నగరం రామచంద్రం మధ్య గత కొంతకాలంగా భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం ఇరుపక్షాల మధ్య ఈ విషయమై గట్టి వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ వివాదం మరింత పెరగడంతో, ఇరువురు ఉపాధ్యాయులు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై ఒకరు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసుకున్నారు. సమాచారం అందుకున్న చందుర్తి ఎస్సై రమేష్ పాఠశాలను సందర్శించి, అసలు ఏం జరిగిందనే అంశంపై ప్రాథమిక వివరాలు సేకరించారు. విద్యార్థులకు ఆదర్శంగా నిలవాల్సిన విద్యా మందిరంలో ఉపాధ్యాయుల మధ్య ఇటువంటి సమన్వయ లోపం, వివాదాలు చోటుచేసుకోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు కొంత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరు వర్గాల మధ్య ఉన్న అంతర్గత సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాల్సింది పోయి, పోలీస్ స్టేషన్ వరకు తీసుకెళ్లడం సరికాదని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ ఉన్నతాధికారులు మరియు జిల్లా కలెక్టర్ స్పందించి, తగిన విచారణ జరిపి పాఠశాలలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## నిజమైన పేదలకు అందని ఇందిరమ్మ ఇళ్లు..!



**తంగళ్ళపల్లి, జూలై 18 (ప్రజావాణి):** తంగళ్ళపల్లి మండలం నరసింహులపల్లె గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం లేదని ఆరోపిస్తూ గ్రామస్తులు శనివారం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, నిజంగా ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలను పక్కనపెట్టి, ఇప్పటికే ఇళ్లు, స్థలాలు, ఇతర ఆస్తులు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. అర్హత ఉన్న పేద కుటుంబాలకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు లేని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని, అర్హతలేని వారికి జరిగిన కేటాయింపులపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను గ్రామస్తులు కోరారు. ప్రభుత్వం పారదర్శకంగా అర్హుల జాబితాను రూపొందించి నిజమైన పేదలకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఏపీ ఓపెన్ స్కూల్ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్.



**చిత్తూరు జూలై 18 ప్రజావాణి:** చిత్తూరు జిల్లా కేంద్రంలోని ఏపీ ఓపెన్ స్కూల్ పోస్టర్లను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఏపీ ఓపెన్ స్కూల్ లో 10వ తరగతి ఇంటర్మీడియట్, అడ్మిషన్లు ప్రారంభమైన సందర్భంగా చిత్తూరు ఏపీ ఓపెన్ స్కూల్ కు నియమితులైన జిల్లా సమన్వయకర్త మరియు అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ వి.జయప్రకాష్ నాయుడు, శనివారం చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయము నందు చిత్తూరు ఎమ్మెల్యే శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, డీఎంహెచ్వో సుధారాణి ని కలిసి ఏపీ ఓపెన్ స్కూల్ ద్వారా నిర్వహించే 10వ తరగతి, ఇంటర్మీడియట్, కోర్సులు, అడ్మిషన్ల ప్రక్రియ వాటి నియమ నిబంధనల ను క్షుణ్ణంగా వారితో చర్చించి తెలియజేయడం జరిగింది. అనంతరం వారితో కరపత్రాలను, పోస్టర్లను ఆవిష్కరింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా సమన్వయ కర్తతో పాటు జిల్లా సైన్స్ అధికారి మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మమతా మెడికల్ కాలేజీ లో స్తంభద్రి ఐకాన్ 2026 ప్రారంభించిన మాజీ మంత్రి పువ్వాడ







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ స్టేట్ 11వ ఆప్తాంలమాలజికల్ కాన్ఫరెన్స్ జ్యోతిప్రజవల్ చేసి వర్క్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం అన్ని దానాల కన్నా నేత్రదానం మిన్న దేశం లో అనేక హాస్పిటల్స్ ఉన్న ఈ సమస్య తో ఎంతో మది బాధపడుతున్న మన ఖమ్మం లో కాన్ఫరెన్స్ పెట్టటం సంతోషంగా ఉంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మాజీ జయ ప్రకాష్ నారాయణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మమత మెడికల్ కాలేజీ డైరెక్టర్ వైద్యులు పువ్వాడ నరేన్ విజయ్ కుమార్ ప్రవీణ్ కృష్ణ నందకిషోర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారుద

## పదేళ్ల నిరుద్యోగ గోస ఎవరి పాపమో కేటీఆర్ చెప్పాలి: కన్నం సందీప్



**చెన్నారావుపేట జూలై 18 ప్రజావాణి** పదేళ్ల నిరుద్యోగ గోసకు కారణం ఎవరో కేటీఆర్ చెప్పాలని మండల కేంద్రంలోని పాపయ్యపేట గ్రామానికి చెందినా కన్నం సందీప్ డిమాండ్ చేశారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు యువ సంగ్రామం పేరిట మళ్లీ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలతో లక్షలాది మంది జీవితాలను రోడ్డున పడేసి, నోటిఫికేషన్లు ఇవ్వకుండా కోర్టుల చుట్టూ తిప్పిన చరిత్ర కేటీఆర్‌దేనని విమర్శించారు. నేడు ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ 1999 డీఎస్సీ అభ్యర్థులకు కూడా పోస్టింగ్‌లు ఇచ్చి నిరుద్యోగులను ఆదుకుంటోందని ఆయన గుర్తు చేశారు.

## సిటిజన్ న్యూస్ ఆధ్వర్యంలో ఘనంగా పాటల పోటీలు

● అధిక సంఖ్యలో పాల్గొని పాటలు పాడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి విద్యార్థులు

● ధైర్యంగా ముందుకు వచ్చి పాటలు పాడిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్






**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** సిటిజన్ న్యూస్ అధినేత డి రవిప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ నేతృత్వంలో విద్యార్థిని విద్యార్థులకు స్వరాంజలి కార్యక్రమంలో సినిమాలలోని మధురమైన పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయుటకు ఈ పాటల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజర్ డి రవిప్రసాద్ అన్నారు. అంతేకాకుండా ప్రస్తుత పరిస్థితులలో యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా చదువుతోపాటు కలలపై దృష్టి సారించాలని అప్పుడే వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఆశాభావం వ్యక్తపరిచారు. మొదటి విడతలో సీనియర్ విభాగం నుండి జిల్లాలోని ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు ఈ అవకాశం కల్పించబడిందనీ రెండో విడతలో జూనియర్ విభాగం నుండి 8,9,10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఈ పాటల పోటీలు ఉంటాయని ఆయన అన్నారు. సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా డి రవిప్రసాద్ కోరారు.. ఈ నేపథ్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పాటలు పాడారు. ధైర్యంగా ముందుకు వచ్చి పాటలు పాడిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ అభినందించిచారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతగా ఏదుల ఎంఈఓ డి ప్రభాకర్, ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్, వైస్ ప్రి న్సిపాల్ ఉమా, లెక్చరర్ రంజిత్, ప్రజానాట్యమండలి సభ్యులు నందిమల్ల రాములు, గాయకులు సాంబయ్య, గంధం రవి పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

■ మొక్కలు నాటితే భవిష్యత్ తరాలకు ఉపయోగం..

■ గజ్వేల్ ఏసీపీ నర్సింహులు..

■ బేగంపేట పోలీస్ స్టేషన్ లో మొక్కలు నాటిన పోలీసులు..







**రాయపోల్ జులై.18(ప్రజావాణి)** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ గ్రామాల్లో మొక్కలు నాటాలని గజ్వేల్ ఏసీపీ నర్సింహులు అన్నారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట గారి ఆదేశాల మేరకు వనమహోత్సవంలో భాగంగా శనివారం బేగంపేట పోలీస్ స్టేషన్ లో 60 రకాల మొక్కలను పోలీస్ సిబ్బందితో కలిసి నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత కోసం గ్రామాల్లో చెట్లను పెంచుకోవాలని. పరిసరాల పరిశుభ్రత కోసం చెట్లు పెంచాలని సూచించారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని దీంతో భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామం లో యువకులు మహిళలు విద్యార్థులు ప్రజాప్రతినిధులు ప్రజలు ముందుకు వచ్చి వారి ఇండ్ల ముందు మొక్కలు నాటే కార్యక్రమానికి ముందుకు రావాలని సూచించారు. గ్రామాల్లో మొక్కల పెంపకం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదం కలిగిస్తుందని ప్రతి వ్యక్తి ఒక మొక్క కచ్చితంగా నాటాలని వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలని సూచించారు ప్రతి పోలీస్ స్టేషన్ లో పచ్చదనం పరిశుభ్రంగా ఉండే విధంగా మొక్కలు నాటే కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. బేగంపేట పోలీస్ స్టేషన్లో 60 రకాల మొక్కలు నాటడం పట్ల సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో తొగుట సర్కిల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ కే లతీఫ్ , గజ్వేల్ టౌన్ ఎస్ఐ రవి కుమార్. గజ్వేల్ టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ సత్యనారాయణ , బేగంపేట ఎస్సై రేణుక . దౌల్తాబాద్ ఎస్సై అరుణ్ కుమార్. కుక్కునూరు పల్లి ఎస్సై బాలకృష్ణ తొగుట ఎస్సై నవీన్ .మరియు తొగుట సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు వరంరెండో కుమార్తె జననానికి రూ.30 వేల ప్రసూతి సాయం అందజేత

● సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు రాజకుమారి కృషితో లబ్ధి

● సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్మికులకు పిలుపు



**జమ్మికుంట, జూలై 18 (ప్రజావాణి)** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కార్డు పథకం మరో కుటుంబానికి ఆర్థిక భరోసాగా నిలిచింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని 7వ వార్డుకు చెందిన షావొద్దీన్ కుటుంబంలో రెండో కుమార్తె జన్మించిన సందర్భంగా తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ఆధ్వర్యంలో లేబర్ కార్డు ద్వారా రూ.30,000 ప్రసూతి ఆర్థిక సాయం మంజూరైందిఈ ఆర్థిక సహాయాన్ని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు రాజకుమారి ప్రత్యేక చొరవతో లబ్ధిదారునికి అందజేశారు. పథకానికి సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ నుంచి నిధుల మంజూరు వరకు కార్మిక కుటుంబానికి అవసరమైన సహకారం అందించి సాయం అందేలా కృషి చేశారుఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డును నమోదు చేసుకుని ఎప్పటికప్పుడు రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు. లేబర్ కార్డు ఉన్న కార్మికులకు ప్రసూతి ఆర్థిక సాయం పిల్లల విద్యా సహాయం ప్రమాద బీమా సహజ మరణం లేదా ప్రమాద మరణం సంభవించినప్పుడు పరిహారం వివాహ సహాయం అంత్యక్రియల సాయం వంటి అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారుఅర్హత ఉన్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని ఆమె పిలుపునిచ్చారుఈ సందర్భంగా లబ్ధిదారుడు షావొద్దీన్ కుటుంబ సభ్యులు సీఐటీయూ నాయకురాలు రాజకుమారికి కృతజ్ఞతలు తెలిపారు. లేబర్ కార్డు ద్వారా అందిన ఆర్థిక సాయం తమ కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు కార్మికులుకుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తుమ్మిడిహెట్టి వద్దే ప్రాజెక్టు నిర్మించాలి: కలవేన శంకర్

● గ్రావిటీ విధానంలో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు అనుసంధానం చేయాలని డిమాండ్

● వామపక్ష పార్టీల నేతల తుమ్మిడిహెట్టి సందర్శన



**మన ప్రజావాణి కొమురం భీం ఆసిఫాబాద్ జులై 18** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తుమ్మిడిహెట్టి వద్ద ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రాజెక్టును నిర్మించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ డిమాండ్ చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టును నిర్మించి, గ్రావిటీ విధానంలో ఒకే లిఫ్ట్ ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టుకు అనుసంధానం చేయడం వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగానికి శాశ్వత సాగునీటి సౌకర్యం కల్పించవచ్చని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని రైతులకు సాగునీరు అందేలా ప్రభుత్వం తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ ప్రాజెక్టు అమలైతే వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు సాధన కోసం సీపీఐ, సీపీఎం, న్యూ డెమోక్రసీ,జలసాధన సమితి ఆధ్వర్యంలో వామపక్ష నాయకులు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు నిర్మాణ అవసరాన్ని వివరిస్తూ ప్రభుత్వాన్ని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, చిరంజీవి, సీపీఎం నాయకులు గోమాస ప్రకాష్, కోట శ్రీనివాస్,ఆనంద్ కుమార్,న్యూ డెమోక్రసీనాయకులు టి. శ్రీనివాస్, లాల్ కుమార్, చాంద్ పాషా, శ్రీనివాస్, అందె మంగ, జలసాధన సమితి నాయకులు నైనాల గోవర్ధన్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై 'సర్' భారం -- చిన్నారుల భవిష్యత్తుతో చెలగాటం

● మాజీ ఎంపీటీసీ సతీష్




**నడికూడ, జూలై 18 (ప్రజావాణి):** రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ-ప్రైమరీ విద్య బలోపేతం పేరుతో అమలు చేస్తున్న "సర్" విధానం వల్ల అంగన్‌వాడీ టీచర్లపై అదనపు భారం పడుతోందని, దీని ప్రభావం చిన్నారుల విద్యాభివృద్ధిపై పడే ప్రమాదం ఉందని నడికూడ మండలంలోని కౌకొండ మరియు ధర్మారం సర్వాపూర్ ల మాజీ ఎంపీటీసీ సతీష్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే పోషకాహారం పంపిణీ, ఆరోగ్య పర్యవేక్షణ, గర్భిణీలు, బాలింతలకు సేవలు, ప్రభుత్వ సర్వేలు వంటి అనేక బాధ్యతలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బందిపై కొత్త కార్యక్రమాల పేరుతో మరిన్ని పనులు మోపడం సరికాదన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలంటే అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన మౌలిక వసతులు, బోధనా సామగ్రి, అదనపు సిబ్బంది, శిక్షణ వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. కేవలం కొత్త కార్యక్రమాలు ప్రవేశపెట్టడం వల్ల ఆశించిన ఫలితాలు రావని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వారి సేవలకు తగిన గౌరవం, ప్రోత్సాహం కల్పించాలని మాజీ ఎంపీటీసీ సతీష్ డిమాండ్ చేశారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాం ఎమ్మెల్యే జారే, ఎంపీ రఘురామిరెడ్డి

**దమ్మపేట, ప్రజావాణి న్యూస్, జూలై 18:**అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మరియు ఉమ్మడి జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి దమ్మపేట మండలంలోని నాచారం, వడ్లగూడెం, మారప్పగూడెం పంచాయితీ పరిధిలోని పాత చీపురుగూడెం, కొత్త చీపురుగూడెం గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్ల అభివృద్ధి పనులను ప్రజాపతినిధులు,అధికారులతో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు.అదేవిధంగా ఆయా గ్రామాల్లోని సీఎంఆర్ఎఫ్ (జవీ=ఖీ) లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా అందజేశారు.అనంతరం నాచారం గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను, వడ్లగూడెం గ్రామంలో 15 లక్షలతో అద్దూరి చిన్న నాగేశ్వరరావు ఇల్లునుంచి తూతా జగన్ ఇంటి వరకు నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా మారప్పగూడెం పంచాయితీ పాత చీపురుగూడెం గ్రామంలో 5 లక్షలతో నిర్మించిన పంచాయితీ సీసీ రోడ్డు నుంచి కోర్స గంగరాజు ఇంటి వరకు సీసి రోడ్లు మరియు కొత్త చిపురుగూడెం గ్రామంలో ఆర్ అండ్ బీ



రోడ్డు నుంచి పూర్ణయ్య ఇంటి వరకు గల సీసీ రోడ్డును ప్రారంభోత్సవం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు.ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడానికి



సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో దోహదపడతాయన్నారు అభివృద్ధి పనులు ప్రజలకు అనుకూలంగా ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు అధికారులు, జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులోని సభ్యులందరి ఈ కేవైసీ తప్పనిసరి...

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెనకా రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 18** యధాద్రి భువనగిరి జిల్లా వ్యక్తంగా ఉన్న సమస్త ఆహారభద్రత కార్డు దారులకు తెలియ పరుచునది ఏమనగా రేషన్ కార్డులలోని అందరి సభ్యుల యొక్క "ఈ కేవైసీ" త్వరగా 100 శాతం పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.కావున యాదాద్రి భువనగిరి సమస్త ఆహారభద్రత కార్డు దారులను కోరనైనది. మీ దగ్గరిలోని ఉన్న రేషన్ షాపులలో "ఈ కేవైసీ" ని ఉచితంగా జూలై 31 2026 లోపు అప్డేట్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తెలిపారు.

# పాఠశాలకు టీవీ బహుకరించిన పూర్వ విద్యార్థి





**రాయికల్: జూలై 18(ప్రజావాణి) :** రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002--03 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి బ్యాచ్ విద్యార్థి ఇమ్రాన్ పాఠశాలకు టెలివిజన్‌ను బహుమతిగా అందజేశారు.ప్రస్తుతం సౌదీలో నివాసం ఉంటున్న ఇమ్రాన్ పాఠశాల అవసరాలను తన మిత్రుల ద్వారా గుర్తించి, విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా ఈ టీవీని అందించినట్లు తెలిపారు.పూర్వ విద్యార్థి చేసిన సేవను పాఠశాల ఉపాధ్యాయ బృందం పొన్నం రమేష్, రవీందర్, సత్యనారాయణ, నాగరాజు, అలీ, రాజా, గంగ, జమున, తిరుమల, పద్మజ, యాస్మిన్, ఫాతిమా, శ్రీకాంత్, గంగాధర్ తదితరులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆకు నరసయ్య, అనిల్, రామకృష్ణ, సంతోష్, రవికుమార్, రాజు, వెంకటేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ హటావో -- దర్గా బచావో నినాదంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాధర్నా విజయవంతం

- సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ GO 641 నూ రద్దు చేయాలని డిమాండ్

**షాద్ నగర్ ప్రజా వాణి , జూలై 18:** సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సంబంధించిన జీవో నెం. 641ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం జే.పీ. దర్గా వద్ద నిర్వహించిన "డంపింగ్ యార్డ్ హటావో -- దర్గా బచాఓ కార్యక్రమాన్ని కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు, పెద్దలు పాల్గొని డంపింగ్ యార్డ్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ సందర్భంగా అనుమగల్ల రమేష్ మాట్లాడుతూ జే.పీ. దర్గా పవిత్రతను కాపాడటంతో పాటు పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, మత సామరస్యాన్ని రక్షించడమే ఈ ఉద్యమం ప్రధాన



లక్ష్యమని తెలిపారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో జే.పీ. దర్గా, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, పెంజర్ల శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయం, సేవాలాల్ మహారాజ్ దేవస్థానం, ఎస్.టి. గురుకుల పాఠశాల వంటి పవిత్ర స్థలాలు, విద్యాసంస్థలు కాలుష్య ప్రభావాని కి గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రభుత్వం ప్రజల మనోభావాలను గౌరవించి, జీవో నెం. 641ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ మహాధర్నాలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి సంఘీభావం ప్రకటించడం విశేషమన్నారు మహాధర్నాను విజయవంతం చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త, ప్రజా ప్రతినిధి, గ్రామ పెద్ద, మహిళలు,యువత, ప్రజలకు అనుమగల్ల రమేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,తోమిది రేకుల సర్పంచ్ బిస కవిత కరుణాకర్ రెడ్డి,సర్పంచ్ అకీల్,ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రూప్లా నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి యాదవ్,రమణ గౌడ్,బీసీ సెల్ అధ్యక్షులు రావుల పెంటయ్య, లింగం,యూత్ కాంగ్రెస్ అకిల్,సచిన్,శ్రీకాంత్,మహిళా అధ్యక్షురాలు,అనసూయమ్మ,రాణి,మల్లేష్,మనోహర్,నరసింహ రెడ్డి,బాలోజీ,చారి,ప్రకాష్,గోపాల్,నర్సింహ,సుందరయ్య,సురేష్,బి మ్మయ్య,లింగం,కాంగ్రెస్ నాయకులు అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు రక్త వర్గాలపై అవగాహన

- ప్రయోగాత్మకంగా బ్లడ్ గ్రూప్ నిర్ధారణ



**రాయికల్: జూలై 18(ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెల మూడో శనివారం "నో బ్యాగ్ డే" సందర్భంగా రాయికల్ పట్టణంలోని శ్రీని పాథలాజికల్ ల్యాబొరేటరీలో ప్రగతి హైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన 9వ తరగతి విద్యార్థులకు జీవశాస్త్రంలో భాగమైన రక్త వర్గాలు బ్లడ్ గ్రూప్ అంశంపై ప్రయోగాత్మక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ల్యాబ్ నిపుణులు విద్యార్థులకు రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించి, వారి వారి బ్లడ్ గ్రూప్‌ను నిర్ధారించి వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్యాంశాలను కేవలం తరగతి గదికే పరిమితం చేయకుండా ప్రత్యక్ష అనుభవం ద్వారా బోధించడం వల్ల అంశంపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు వైద్య రంగంపై ఆసక్తిని కూడా పెంచుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ల్యాబ్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు రక్త వర్గాల ప్రాముఖ్యత, రక్తదాన అవసరం, అత్యవసర పరిస్థితుల్లో బ్లడ్ గ్రూప్ తెలుసుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**మన ప్రజావాణి చొప్పదండి నియోజకవర్గం జూలై 18 :**ఇటీవల హత్యకు గురైన కొడిమ్యాల మండలం డబ్బుతిమ్మయిపల్లి గ్రామానికి చెందిన కాంపెల్లి హన్మయ్య గారి కుటుంబాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి బాధిత కుటుంబ సభ్యులకు పది వేల రూపాయలు (10,000/-) ఆర్థిక సహాయం అందచేసారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాను అని భరోసా కల్పించారు.కుటుంబ సభ్యుల ఆవేదనను విని ధైర్యం చెప్పి నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన చేసిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం వెంట కొడిమ్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి.కోడిమ్యాల పాక్స్ చైర్మన్ రాజనర్సింగ రావు.సీనియర్ నాయకులు ఏలేటి కవిత కమలాకర్ రెడ్డి అజయ్ రెడ్డి ముత్యం రెడ్డి.కవ్వం మధు ఉపసర్పంచులు సంతోష్ . నరేష్ .కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయాలి

**రాయికల్; జూలై 18(ప్రజావాణి)** ఈనెల 19 ఆదివారం కోరుట్ల పట్టణంలోని కావేరి గార్డెన్స్ లో నిర్వహించే తెలంగాణ రక్షణ సేన -పాంచజన్య సంకల్ప సభ-కు టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత పాల్గొంటున్న సందర్భంగా ప్రజలు, యువత, అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకులు రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన కొల్లూరి వేణు విజ్ఞప్తి చేశారు.



# ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు దుర్మరణం, ముగ్గురికి తీవ్ర గాయాలు



**పటాన్‌చెరు, జూలై 18 (ప్రజావాణి):**సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)లో సుల్తాన్‌పూర్ ఎగ్జిట్ వద్ద శనివారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారని అమీన్‌పూర్ పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హర్యానా రిజిస్ట్రేషన్ నంబర్ HR70H4568 గల ఫార్చ్యూనర్ కారు ముగ్గురు ప్రయాణికులతో పటాన్‌చెరు వైపు వెళ్తుండగా, డ్రైవర్ అదుపు తప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది. అనంతరం కారు పల్టీలు కొడుతూ ఎదురుగా ఉన్న రహదారిపైకి వెళ్లింది.అదే సమయంలో బొల్లారం వైపు వెళ్తున్న TG08G9450 నంబర్ గల ఎంజీ ఆస్టర్ ఈవీ కారును ఫార్చ్యూనర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎంజీ ఆస్టర్ ఈవీ కారులో ప్రయాణిస్తున్న నలుగురికి ఎలాంటి గాయాలు కాకపోగా, వాహనం మాత్రమే దెబ్బతిన్నట్లు పోలీసులు తెలిపారు.అనంతరం బొల్లారం వైపు వస్తున్న TG08JR5762 నంబర్ గల టాటా నెక్సాన్ కారు కూడా ఫార్చ్యూనర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఫార్చ్యూనర్‌లోని ఒకరు, టాటా నెక్సాన్ కారులో డ్రైవర్ పక్కన కూర్చున్న మరో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించబడ్డారు.ఘటనపై సమాచారం అందుకున్న అమీన్‌పూర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- అరెస్ట్ చేసిన ఉద్యంకారులని వెంటనే విడుదల చేయాలి .
- డంపింగ్ యార్డ్ కోసం మా న్యాయమైన ఉద్యమాని అడ్డుకుంటే చూస్తూ ఊరుకోమ్
- చిన్నోళ్ల అనంతయ్య సామజిక ఉద్యమ నాయకులు

**షాద్ నగర్ ప్రజా వాణి జులై 18:**పచ్చని పంట పొలాల్లో డంపింగ్ యార్డ్ నిర్మించి ప్రజల ఆరోగ్యం తో అట లాడుకంటే ప్రభుత్వపై తిరగభడుతాం. ప్రజా సమస్య లపై గొంతు ఎత్తి మాట్లాడితే సంకెళ్లు వేయడం పోలీసులకు ఇది తగునా అని అడుగుతున్నాం.సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ కోసం పోరాడుతున్న ఉద్యమ కారులను అక్రమ అరెస్ట్ చేయడం సరియైంది కాదు ప్రజాస్వామ్యం లో ఎన్నో రకాలుగా నిరసనలు తెలుపె హక్కు ప్రజలకు ఉంది . ప్రజలకు జరుగుతున్న అన్యాయని ప్రభుత్వనికి తెలియజేయడానికి వెళ్తున్న సిద్దాపూర్ దంపంగ్ యార్డ్ పోరాట కమిటీ సభ్యులను అక్రమ అరెస్ట్ చేసి నిర్భందించడాని మేము తీవ్రంగా కండిస్తున్నాం.



# చలో సరూర్ నగర్

- షాద్ నగర్ నుండి బయలుదేరిన గులాబీ దళం
- జండా ఊపి వాహన శ్రేణి ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
- సుమారు 150 వాహనాలలో బయలుదేరిన గులాబీ శ్రేణులు
- నియోజకవర్గం నలుమూలల నుండి భారీగా పాల్గొని నిరుద్యోగ సంగ్రామ యాత్ర కు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- జై తెలంగాణ, జై కేటీఆర్ అంటూ మర్మోగిన షాద్ నగర్ రహదారులు
- బాణాసంచాలతో దద్దరిల్లిన షాద్ నగర్ చౌరస్తా





**షాద్ నగర్ ప్రజా వాణి జులై 18:**హైదరాబాద్ నగరం సరూర్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న నిరుద్యోగ యువ సంగ్రామ యాత్ర లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈరోజు ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అధ్యర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని అన్ని మండలాలు, గ్రామాల నుండి భారీగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.


# సి సి రోడ్డు నిర్మాణనికి భూమి పూజ చేసిన సర్పంచ్ ధర్మతేజ

**ప్రజావాణి ప్రతినిధి బీర్కూర్:** బీర్కూర్ మండల కేంద్రంలోని రామాలయం ఎదురుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అరిగే ధర్మతేజ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే గ్రామపంచాయతీ లక్ష్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీర్కూర్ తహసీల్దార్ సవాయి సింగ్, సొసైటీ చైర్మన్ కొల్లి గాంధీ, ఉప సర్పంచ్ పరమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, మాజీ ఎంపీపీ రఘు, వార్డు సభ్యులు నవీన్, భాస్కర్, హైమద్, మహేష్, విజయ్ ప్రకాష్, ఆనంద్ పటేల్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు



# కొన్ని రకాల వైరస్‌లు ఇతర జీవుల్లోనే ఉంటాయి
# మనుషులకు సోకవు.. ఎందుకు..?

జంతువుల్లో ఉండే కొన్ని వైరస్‌లు ఎందుకు మనుషులకు సోకవు ? మరికొన్ని మాత్రం మనుషులకు వ్యాపించి తీవ్రమైన వ్యాధులకు ఎందుకు కారణమవుతాయనే ప్రశ్నలకు తాజా పరిశోధన కొత్త సమాధానాలను అందించింది. వైరస్ జన్యువులో జరిగే ఒక్క చిన్న మార్పు (మ్యూటేషన్) కూడా అది జంతువులకే పరిమితం అవుతుందా లేదా మనుషులకు వ్యాపించి ప్రమాదకరంగా మారుతుందా అనే విషయాన్ని నిర్ణయించగలుగుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. భవిష్యత్తులో మహమ్మారులను ముందుగానే గుర్తించి నివారించడంలో ఈ పరిశోధన ఉపయోగపడే అవకాశం ఉందని వారు భావిస్తున్నారు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా–శాన్ ఫ్రాన్సిస్కో తోపాటు ఇతర సంస్థలకు చెందిన పరిశోధకులు నిర్వహించిన ఈ అధ్యయనం సెల్ హోస్ట్ అండ్ మైక్రోబ్ జర్నల్‌లో ప్రచురితమైంది. ఇందులో కోవిడ్–19కు కారణమైన సార్స్–కోవ్–2 వైరస్‌ను, గబ్బిలాల్లో కనిపించే దానికి అత్యంత సమీప సంబంధం ఉన్న కరోనా వైరస్ ర్యాట్‌జీ13 తో పోల్చి విశ్లేషించారు.



### ప్రయోగాల్లో ఏం తేలిది..

జన్యుపరంగా ఈ రెండు వైరస్‌లు చాలా వరకు ఒకేలా ఉన్నప్పటికీ, అవి తమ తమ ఆతిథ్య జీవుల్లో (హోస్ట్‌లలో) పూర్తిగా భిన్నంగా ప్రవర్తిస్తున్నాయని పరిశోధకులు గుర్తించారు. మనుషుల కణాలు, గబ్బిలాల కణాల్లో వైరస్‌లు రోగనిరోధక వ్యవస్థతో ఎలా స్పందిస్తాయో పరిశీలించగా, ఒక్క జన్యు మార్పే వైరస్ ప్రవర్తనను పూర్తిగా మార్చగలుగుతుందని తేలింది. ఈ పరిశోధన కోసం శాస్త్రవేత్తలు కరోనా వైరస్‌లను మోసుకెళ్లే గ్రేటర్ హార్స్‌షూ బ్యాట్ జాతికి చెందిన గబ్బిలం ఊపిరితిత్తుల కణాలను ప్రయోగశాలలో తొలిసారిగా విజయవంతంగా పెంచి అధ్యయనం చేశారు. అనంతరం ఈ కణాల్లో సార్స్–కోవ్–2, ర్యాట్‌జీ13 వైరస్‌లు ఎలా ప్రవర్తిస్తున్నాయో విశ్లేషించారు. పరిశోధనలో వైరస్‌లోని నాతీటదీ9 అనే ప్రోటీన్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ప్రోటీన్ వైరస్, ఆతిథ్య జీవి రోగనిరోధక వ్యవస్థ మధ్య జరిగే పరస్పర చర్యల్లో కీలక పాత్ర పోషిస్తుంది. ఆశ్చర్యకరంగా సార్స్–కోవ్–2, ర్యాట్‌జీ13 వైరస్‌లలోని నాతీటదీ9 ప్రోటీన్లు దాదాపు ఒకేలా ఉన్నాయి. ఈ ప్రోటీన్‌లోని సుమారు 100 అమైనో ఆమ్లాల్లో కేవలం ఒక్క అమైనో ఆమ్లం మాత్రమే భిన్నంగా ఉన్నప్పటికీ, ఆ చిన్న తేడా వైరస్ ప్రవర్తనపై భారీ ప్రభావం చూపినట్లు తేలింది.

### మనుషులు, గబ్బిలాల్లో భిన్నంగా కణాలు..

మనుషుల ఊపిరితిత్తుల కణాల్లో సార్స్–కోవ్–2లోని 9 ప్రోటీన్ శరీరంలోని ముఖ్యమైన రోగనిరోధక రక్షణ వ్యవస్థను అణచివేయగలిగింది. సాధారణంగా ఈ వ్యవస్థ వైరస్ దాడిని గుర్తించి శరీరాన్ని అప్రమత్తం చేస్తుంది. అయితే ఈ రక్షణ వ్యవస్థను నిర్వీర్యం చేయడం వల్ల వైరస్ మనుషుల కణాల్లో వేగంగా విస్తరించే అవకాశం లభిస్తుందని పరిశోధకులు గుర్తించారు. దీనికి భిన్నంగా ర్యాట్‌జీ13 వైరస్‌లోని నాతీటదీ9 గబ్బిలాల ఊపిరితిత్తుల కణాల్లో రోగనిరోధక వ్యవస్థను అణచివేయకుండా, వైరస్‌ను నియంత్రించే రక్షణాత్మక ప్రోటీన్‌ను యాక్టివేట్ చేసింది. దీంతో వైరస్ గబ్బిలాల్లో తీవ్రమైన నష్టం కలిగించకుండా నియంత్రణలో ఉండగలిగిందని అధ్యయనం వెల్లడించింది. జంతువుల నుంచి మనుషులకు వైరస్ వ్యాపించే ప్రక్రియను శాస్త్రవేత్తలు స్పిల్‌ఓవర్ గా పేర్కొంటారు. కోవిడ్–19, సార్స్, మెర్స్ వంటి అనేక అంటువ్యాధులు మొదట జంతువుల్లో ఉద్భవించి తరువాత మనుషులకు వ్యాపించినవేనని ఇప్పటికే భావిస్తున్నారు. తాజా అధ్యయనం ప్రకారం వైరస్ జన్యువులో జరిగే అతి చిన్న మార్పు కూడా ఈ స్పిల్‌ఓవర్‌కు కారణమయ్యే అవకాశముందని తేలింది.

### ముందుగానే విశ్లేషిస్తే..

వన్యప్రాణుల్లో సంచరిస్తున్న వైరస్‌ల జన్యు లక్షణాలను ముందుగానే విశ్లేషించడం ద్వారా ఏ వైరస్‌లు భవిష్యత్తులో మనుషులకు ముప్పుగా మారే అవకాశం ఉందో గుర్తించవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. ముఖ్యంగా వైరస్ ప్రోటీన్లు వివిధ జాతుల రోగనిరోధక వ్యవస్థలతో ఎలా పరస్పర చర్యలు జరుపుతున్నాయో అర్థం చేసుకోవడం ద్వారా భవిష్యత్ మహమ్మారులకు ముందస్తు హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు.

ఈ తరహా పరిశోధనలు భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా వ్యాధుల పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా మార్చడంతోపాటు, కొత్త వైరస్‌లు మనుషులకు వ్యాపించే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి ప్రజారోగ్య వ్యవస్థలు తగిన సన్నద్ధతతో ఉండేందుకు దోహదపడే అవకాశముందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ఉపయోగపడే
# యోగాసనాలు ఇవే.. రోజూ వేస్తే ఎంతో మేలు..

ఊపిరితిత్తులు శరీరానికి అవసరమైన ఆక్సిజన్‌ను అందించడంతోపాటు కార్బన్ డయాక్సైడ్‌ను బయటకు పంపే కీలక అవయవాలు. ఊపిరితిత్తుల సామర్థ్యం (లంగ్ కెపాసిటీ) బాగుంటే రోజువారీ పనులు, వ్యాయామం, మెట్లు ఎక్కడం, నడక, నిద్ర వంటి కార్యకలాపాల సమయంలో శ్వాస సులభంగా ఉంటుంది. అయితే కాలుష్యం, ధూమపానం, శారీరక శ్రమ లేకపోవడం, ఒత్తిడి, తప్పు భంగిమ (పోశ్చర్) వంటి కారణాల వల్ల కాలక్రమేణా ఊపిరితిత్తుల పనితీరు తగ్గే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో కొన్ని యోగా ఆసనాలను క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల ఛాతీ విస్తరి ంచి, శ్వాసక్రియ మెరుగుపడటంతోపాటు ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని నిపుణు లు సూచిస్తున్నారు. భుజంగాసనం (కోబ్రా పోజ్) ఊపిరితిత్తుల ఆరోగ్యానికి ఉపయోగకరమైన ఆసనాల్లో ఒకటి. ఈ ఆసనంలో పొట్టపై పడుకుని నెమ్మదిగా ఛాతీని పైకి ఎత్తడం వల్ల ఛాతీ భాగం విస్తరించి, ఊపిరితిత్తులకు ఎక్కువ స్థలం లభిస్తుంది. దీంతో లోతుగా శ్వాస తీసుకునే అలవాటు ఏర్పడటంతోపాటు ఛాతీ, వెన్నెముక కండరాలు బలపడతాయి.



### మత్స్యాసనం, సేతు బంధాసనం..

మత్స్యాసనం (ఫిష్ పోజ్) ఛాతీ, గొంతు భాగాన్ని విస్తృతంగా తెరిచే ఆసనం. ఈ భంగిమలో శరీరాన్ని వెనుకవైపు వంచడం వల్ల ఛాతీ విస్తరించి, ఊపిరితిత్తుల్లోకి గాలి సులభంగా చేరుతుంది. పక్కటెముకల మధ్య కండరాలు సాగి లోతైన శ్వాస తీసుకోవడానికి దోహదపడతాయి. అంతేకాకుండా శరీర భంగిమను మెరుగుపరచడంలో కూడా ఇది సహాయపడుతుంది. సేతు బంధాసనం (బ్రిడ్జ్ పోజ్)లో వెనుక భాగంపై పడుకుని మోకాళ్లను మడిచి నడుమును పైకి ఎత్తుతారు. దీంతో ఛాతీ విస్తరించి, ఊపిరితిత్తులు, డయాఫ్రామ్‌కు తగినంత స్థలం లభిస్తుంది. ఈ ఆసనం ఛాతీ, వెన్ను, పొత్తికడుపు కండరాలను బలపరచడమే కాకుండా రక్తప్రసరణను మెరుగుపరచి శరీరమంతా ఆక్సిజన్ సరఫరాను సమర్థవంతంగా జరిగేలా చేస్తుంది. అర్ధ మత్స్యేంద్రాసనం (సీటెడ్ స్పైనల్ ట్విస్ట్) వెన్నెముకకు మెలిక ఇచ్చే ఆసనం. ఈ భంగిమలో ఛాతీ ఒకవైపు ఒత్తిడికి గురికాగా, మరోవైపు విస్తరిస్తుంది. మళ్లీ సాధారణ స్థితికి వచ్చినప్పుడు ఊపిరితిత్తుల్లోకి గాలి మరింత సమర్థవంతంగా ప్రవేశిస్తుంది. దీంతో శ్వాసక్రియపై అవగాహన పెరగడంతోపాటు ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడుతుంది.

### ధనురాసనం..

ధనురాసనం (బో పోజ్)లో పొట్టపై పడుకుని కాళ్ల మడమలను పట్టుకుని ఛాతీ, కాళ్లను పైకి ఎత్తుతారు. ఈ భంగిమ ఛాతీ భాగాన్ని పూర్తిగా విస్తరించి శ్వాసకోశ కండరాలను బలోపేతం చేస్తుంది. అలాగే ఛాతీ, భుజాల వశ్యతను పెంచి లోతైన శ్వాస తీసుకోవడాన్ని సులభతరం చేస్తుంది. తాడాసనం (మౌంటెన్ పోజ్) సాధారణంగా కనిపించినప్పటికీ శ్వాసక్రియను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. నిటారుగా నిలబడి వెన్నెముక, భుజాలు, ఛాతీ సరైన స్థితిలో ఉండేలా చేయడం వల్ల ఊపిరితిత్తులు సహజంగా విస్తరించడానికి అవకాశం ఉంటుంది. ఈ ఆసనంలో నెమ్మదిగా, లోతుగా శ్వాస తీసుకోవడం ద్వారా శ్వాస విధానం మెరుగుపడుతుంది.

### సుఖాసనం..

సుఖాసనంలో (ఈజీ పోజ్) నిటారుగా కూర్చొని లోతైన శ్వాసాభ్యాసం చేయడం కూడా ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది. నెమ్మదిగా శ్వాసను లోపలికి తీసుకుని, నియంత్రితంగా బయటకు వదలడం వల్ల శ్వాసకోశ కండరాలు బలపడతాయి. అదే సమయంలో ఒత్తిడి తగ్గి, ఊపిరితిత్తుల పనితీరు మెరుగుపడుతుంది.

అయితే ఆస్తమా, క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ), గుండె సంబంధిత వ్యాధులు లేదా ఇతర శ్వాస సమస్య లు ఉన్నవారు ఈ యోగా ఆసనాలను ప్రారం భించే ముందు వైద్యులు లేదా శిక్షణ పొందిన యోగా నిపుణుల సలహా తీసుకోవడం మంచి ది. సరైన పద్ధతిలో, క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంతోపాటు శరీరానికి అవసరమైన ఆక్సిజన్ సరఫరా కూడా మెరుగుపడుతుంది.

# ప్రోటీన్‌కు ప్లేస్ ఇవ్వండి..

నేడు ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతున్న, ఎక్కువ సెర్చ్ చేస్తున్న పదాల్లో ప్రోటీన్ అగ్రభాగాన ఉంటున్నది. మజిల్ బిల్డింగ్, శక్తి సంగ్రహణ కంటే కూడా ఈ పదమే ఎక్కువ పాపులర్ అంటే నమ్ముతారా? శరీరాన్ని బాగు చేయడమే కాదు మెటబాలిక్ ప్రక్రియకు, రోగనిరోధక శక్తిలో కీలక పాత్ర పోషిస్తుంది ప్రోటీన్. ఇన్ని లాభాలున్నాయనే ప్రోటీన్‌ను ఎక్కువ మంది ఖరీదు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. ఇది సంపన్నులకు మాత్రమేనా? సామాన్యులకు కూడా ఈ లాభాలు చేకూరే అవకాశం లేకపోలేదు.


పప్పులు, వేయించిన శనగలు, మొలకెత్తిన విత్తనాల్లో పుష్కలంగా ప్రోటీన్ దొరుకుతుంది. పాలు తీసుకుంటే క్యాల్షియంతోపాటు ప్రోటీన్ వస్తుంది. పెరుగుతో మంచి బ్యాక్టీరియా అందుతుంది. అలానే కేవలం గోధుమ పిండికి బదులుగా రాగి, శనగ, సోయాబీన్స్ కలిపిన మల్టీగ్రెయిన్ గోధుమపిండిని ఉపయోగించండి. పల్లీలు, బాదం, నువ్వులు, ఫ్లాక్‌సీడ్స్, గుమ్మడి గింజలను సలాడ్స్‌లో, ఓట్స్‌లో చేర్చి తీసుకోండి.



ఇక మాంసాహారులు గుడ్లు, చికెన్, చేపలు, సోయా ఉత్పత్తులు రోజూవారీ ఆహారంలో చేర్చుకోవడంతో అందుబాటు ధరలో ఉండే అధిక ప్రోటీన్‌ను పొందవచ్చు. ప్లేట్‌లో ప్రోటీన్ రిచ్ ఫుడ్‌ని చేర్చుకోవడం వల్ల కావాల్సిన శక్తి లభిస్తుంది. దాంతోపాటు ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంటుంది. దీనివల్ల చిరుతిళ్ల గొడవ ఉండదు. మరెందుకు ఆలస్యం మీ డైట్‌లో తగినంత ప్రోటీన్ ఉండేలా ప్రణాళికలు అమలు చేయండి.

# బయటి ఆహారం ఎక్కువగా తింటున్నారా.. అయితే జాగ్రత్త..

వర్షాకాలంలో జీర్ణాశయ, పేగుల ఇన్‌ఫెక్షన్ల ప్రమాదం గణనీయంగా పెరుగుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ కాలంలో అతిసారం, వాంతులు, కడుపు నొప్పి, ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలతో ఆస్పత్రులకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వర్షాల కారణంగా తాగునీటి వనరులు కలుషితమవడం, బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు వేగంగా వ్యాప్తి చెందేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడటం ఇందుకు ప్రధాన కారణాలుగా ఉంటాయి. వర్షాకాలంలో అధిక తేమ, తడి వాతావరణం కారణంగా సూక్ష్మజీవులు వేగంగా వృద్ధి చెందుతాయి. భారీ వర్షాల సమయంలో మురుగునీరు తాగునీటిలో కలిసిపోవడం వల్ల జీర్ణాశయ సంబంధిత ఇన్‌ఫెక్షన్ల ప్రమాదం మరింత పెరుగుతుంది. పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఈ ఇన్‌ఫెక్షన్లకు ఎక్కువగా గురవుతారు. వర్షాకాలంలో ఆహారం సులభంగా కలుషితమవుతుంది. సరిగా నిల్వ చేయని ఆహారం, పూర్తిగా ఉడకని పదార్థాలు లేదా అపరిశుభ్ర పరిస్థితుల్లో తయారైన ఆహారంలో బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది.



### బయటి ఆహారంతో ముప్పు..

రోడ్ల పక్కన అపరిశుభ్రంగా విక్రయించే ఆహారం, ముందే కోసి బహిరంగంగా ఉంచిన పండ్లు, శుభ్రంగా కడగని పచ్చి కూరగాయలు, సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయని పాల ఉత్పత్తులు ఈ కాలంలో కలుషితమయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వర్షాల సమయంలో నిల్వ నీరు, పారిశుద్ధ్య లోపాలు, రద్దీ ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం కూడా ఇన్‌ఫెక్షన్ల వ్యాప్తికి దోహదం చేస్తాయి. ముఖ్యంగా వర్షపు నీటికి గురయ్యే స్ట్రీట్ ఫుడ్‌పై ఈగలు, దుమ్ము, కలుషిత నీటి ప్రభావం ఎక్కువగా ఉండటంతో వాటిని తీసుకోవడం ప్రమాదకరం. పేగు ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు తరచూ విరేచనాలు, వికారం, వాంతులు, కడుపు నొప్పి లేదా మంట, ఉబ్బరం, అజీర్ణం, జ్వరం, ఆకలి తగ్గడం, నీరసం, డీహైడ్రేషన్ వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు రెండు రోజులకుపైగా కొనసాగినా, తీవ్ర డీహైడ్రేషన్, మలంలో రక్తం లేదా అధిక జ్వరం ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలి.

### తెలియని చోట్ల నీళ్లను తాగొద్దు..

వర్షాకాలంలో తాగునీటి విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఫిల్టర్ చేసిన, మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటినే తాగాలి. వరదలు లేదా నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో తెలియని వనరుల నుంచి నీరు తాగకూడదు. చేతుల పరిశుభ్రత కూడా అత్యంత కీలకం. భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత, బయట నుంచి ఇంటికి వచ్చిన వెంటనే సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా అనేక ఇన్‌ఫెక్షన్లను నివారించవచ్చు. వర్షాకాలంలో స్ట్రీట్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. బయట బహిరంగంగా ఉంచిన, ముందే కోసిన లేదా మూత లేకుండా విక్రయించే ఆహారాన్ని తినకూడదు. వీలైనంత వరకు తాజాగా వండిన వేడి ఆహారాన్నే తీసుకోవడం సురక్షితం.

### బయటి ఆహారాన్ని నివారించాలి..

పండ్లు, కూరగాయలను శుభ్రమైన నీటితో బాగా కడిగి తినాలి. సాధ్యమైనంత వరకు పండ్ల తొక్క తీసి తినడం మంచిది. తేమ ఎక్కువగా ఉండే ఈ కాలంలో ఆహారం త్వరగా పాడవుతుంది. అందువల్ల ఎక్కువసేపు బయట ఉంచిన ఆహారం లేదా వండిన తరువాత చాలాసేపు నిల్వ ఉంచిన వంటకాలను తినకుండా, తాజాగా వండిన ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వాలి.

పాలు, మాంసాహార పదార్థాలు, వండిన ఆహారం వంటి త్వరగా పాడయ్యే పదార్థాలను వెంటనే ఫ్రిజ్‌లో నిల్వ చేయాలి. సరైన నిల్వ విధానం బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుని ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, ప్రోబయోటిక్స్ అధికంగా ఉండే సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీంతో రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది. ముఖ్యంగా విరేచనాలు ఉన్నప్పుడు శరీరంలో నీటి లోపం రాకుండా తగినంత ద్రవాలు తీసుకోవడం ఎంతో అవసరం. ఈ సీజన్‌లో ముఖ్యంగా బయట ఆహారాన్ని నివారించడం వల్ల అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# పేగుల్లో మంచి బ్యాక్టీరియా ఎక్కువగా ఉంటే
# పెద్ద పేగు క్యాన్సర్ ముప్పు దాదాపు లేనట్లే..



పేగుల్లో ఉండే సూక్ష్మజీవుల (గట్ మైక్రోబయోమ్) నిర్మాణం, ఆహారపు అలవాట్లు, కొలొరెక్టల్ క్యాన్సర్ (పెద్దపేగు క్యాన్సర్) మధ్య కీలక సంబంధం ఉందని తాజా అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా ఆహారంలో పీచు (డైటరీ ఫైబర్) తక్కువగా తీసుకునే వారిలో క్యాన్సర్‌కు సంబంధించిన గట్ మైక్రోబయోమ్ లక్షణాలు ఎక్కువగా కనిపించగా, పీచు పదార్థాల వినియోగాన్ని పెంచడం వల్ల ఈ ప్రమాదకర సూక్ష్మజీవుల నమూనా తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ అధ్యయన ఫలితాలు సెల్ హోస్ట్ అండ్ మైక్రోబ్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. పరిశోధన ప్రకారం పీచు అధికంగా ఉండే ఆహారం పేగుల్లోని సూక్ష్మజీవుల సమతుల్యతను మెరుగుపరచడం ద్వారా కొలొరెక్టల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో, వ్యాధి పురోగతిని నియంత్రించడంలో లేదా నివారణలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని సూచించింది.

### 6,779 వివరాల అధ్యయనం..

ఈ పరిశోధనలో భాగంగా శాస్త్రవేత్తలు గతంలో ప్రచురితమైన 27 అధ్యయనాలకు చెందిన మొత్తం 6,779 గట్ మైక్రోబయోమ్ సీక్వెన్సింగ్ వివరాలను మళ్లీ విశ్లేషించారు. అలాగే 906 పేగు కణజాల నమూనాలను పరిశీలించి, మల నమూనాల్లో కనిపించే సూక్ష్మజీవుల సంకేతాలను ట్యూమర్ కణజాలంలో నేరుగా ఉన్న సూక్ష్మజీవులతో పోల్చారు. ఈ విశ్లేషణలో కొలొరెక్టల్ క్యాన్సర్‌తో సంబంధం ఉన్న ఒక స్థిరమైన సూక్ష్మజీవుల నమూనాను (మైక్రోబయోమ్ సిగ్నేచర్) పరిశోధకులు గుర్తించారు. పేగు కణజాల నమూనాల్లో ఈ సూక్ష్మజీవులను క్యాన్సర్ ప్రారంంభ దశలోనే గుర్తించగా, మల నమూనాల్లో మాత్రం ప్రారంభ దశ క్యాన్సర్ లేదా పెద్దపేగు పైభాగంలో ఉన్న ట్యూమర్ల విషయంలో గుర్తించే కచ్చితత్వం కొంత తక్కువగా ఉన్నట్లు తేలింది. పరిశోధకుల ప్రకారం, మొత్తం 34 వేర్వేరు అధ్యయన సమూహాల నుంచి సేకరించిన 6,779 మల నమూనాలు, 906 పేగు కణజాల నమూనాల ఆధారంగా నిర్వహించిన అతిపెద్ద మైక్రోబయోమ్ మెటా–విశ్లేషణల్లో ఇది ఒకటిగా నిలిచింది.

### ఫైబర్ తీసుకుంటే తగ్గిన ముప్పు..

అధ్యయనంలో పీచు పదార్థాల వినియోగం, కొలొరెక్టల్ క్యాన్సర్ మైక్రోబయోమ్ స్కోర్ మధ్య స్పష్టమైన విలోమ సంబంధం ఉన్నట్లు గుర్తించారు. అంటే పీచు ఎక్కువగా తీసుకునే వారిలో క్యాన్సర్‌కు సంబంధించిన మైక్రోబయోమ్ లక్షణాలు తక్కువగా కనిపించాయి. క్యాన్సర్ రోగులతోపాటు ఆరోగ్యవంతులలో కూడా ఇదే ధోరణి కనిపించింది. అలాగే ఆహారంలో పీచు పరిమాణాన్ని పెంచే చర్యలు చేపట్టినప్పుడు కొలొరెక్టల్ క్యాన్సర్ మైక్రోబయోమ్ స్కోర్ తగ్గినట్లు పరిశోధనలో వెల్లడైంది. ఇది ఆహారపు అలవాట్లు పేగు సూక్ష్మజీవుల నిర్మాణాన్ని ప్రభావితం చేయడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే అవకాశాన్ని సూచిస్తుందని పరిశోధకులు తెలిపారు. ఈ అధ్యయనంలో ఉపయోగించిన విధానం వల్ల ఒకే ప్రాంతం, ఒకే వయసు వర్గం లేదా ఒకే సీక్వెన్సింగ్ పద్ధతికి పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా వర్తించే కొలొరెక్టల్ క్యాన్సర్ మైక్రోబయోమ్ సిగ్నేచర్‌ను గుర్తించగలిగారు. ప్రారంభ వయసులో వచ్చే క్యాన్సర్‌తో పాటు వృద్ధాప్యంలో వచ్చే కొలొరెక్టల్ క్యాన్సర్ కేసుల్లో కూడా ఇదే నమూనా కనిపించినట్లు వెల్లడైంది.

### మరింత లోతుగా అధ్యయనం..

పరిశోధనలో వినియోగించిన మెషిన్ లెర్నింగ్ అల్గోరిథమ్‌ను ఇప్పటికే అందుబాటులో ఉన్న మైక్రోబయోమ్ డేటాపై కూడా ప్రయోగించవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. దీంతో ఆహారం, జీవనశైలి వంటి అంశాలు పేగు సూక్ష్మజీవులపై చూపే ప్రభావాన్ని మరింత లోతుగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే వేలాది మంది ప్రజలకు సంబంధించిన ఓపెన్ మైక్రోబయోమ్ డేటాను సమగ్రంగా విశ్లేషించడం ద్వారా ఒక్కో అధ్యయనంలో గుర్తించలేని ముఖ్యమైన నమూనాలను వెలికితీయగలిగామని పరిశోధకులు తెలిపారు. భవిష్యత్తులో కొలొరెక్టల్ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, నివారణ చర్యలను మెరుగుపరచడం వంటి అంశాల్లో ఈ అధ్యయనం ఉపయోగపడే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు

# పేగుల్లో నులి పురుగుల సమస్యతో జాగ్రత్త..
# అసలు ఇది ఎందుకు వస్తుంది, ఏం చేయాలి..?

వర్షాకాలం వేడి నుంచి ఉపశమనం కలిగించినప్పటికీ, ఇదే సమయంలో అనేక రకాల ఇన్‌ఫెక్షన్ల ప్రమాదం కూడా పెరుగుతుంది. అధిక తేమ, నీరు నిల్వ ఉండటం, కలుషిత తాగునీరు, పరిశుభ్రత లోపించడం వంటి కారణాలతో బ్యాక్టీరియా, వైరస్‌లతో పాటు పరాన్నజీవులు కూడా వేగంగా వ్యాపిస్తాయి. ముఖ్యంగా టేప్‌వార్మ్ (పేగు నులిపురుగు) ఇన్‌ఫెక్షన్లు ఈ కాలంలో ఎక్కువగా కనిపించే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కలుషిత ఆహారం లేదా తాగునీరు తీసుకోవడం, సరిగా ఉడకని మాంసాహారం తినడం, అపరిశుభ్రంగా తయారుచేసిన ఆహారం తీసుకోవడం వల్ల టేప్‌వార్మ్ ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. చాలా సందర్భాల్లో ఈ ఇన్‌ఫెక్షన్ స్వల్ప లక్షణాలతోనే ఉంటుంది. అయితే నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.



సరైన వైద్యుల సూచనతో మాత్రమే డీవార్మింగ్ మందులు తీసుకోవాలని సూచిస్తున్నారు. వర్షాకాలంలో భారీ వర్షాల కారణంగా మురుగునీరు తాగునీటి వనరుల్లో కలిసే ప్రమాదం ఉంటుంది. వరదల వల్ల ఆహారం కూడా కలుషితం అవుతుంది.

# భారత తుది జట్టులో మార్పులు

● తుది జట్టులోకి కేఎల్ రాహుల్



మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య ఆదివారం మూడో వన్డే జరగనుంది. తొలి వన్డేలో భారత్ గెలిస్తే.. రెండో వన్డేలో ఇంగ్లండ్ నెగ్గింది. దాంతో సిరీస్ విజేత మూడో వన్డేలో తేలనుంది. క్రికెట్ మక్కాగా పిలిచే లార్డ్స్‌లో ఈ పోరు జరగనుంది. , ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు భారత తుది జట్టులో మార్పులు జరిగే అవకాశం ఉంది. రెండో వన్డేకు దూరమైన కేఎల్ రాహుల్ మూడో వన్డే కోసం తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అనారోగ్యం కారణంగా అతడు రెండో వన్డేకు దూరమయ్యాడు. అతడు ఫిట్‌గా ఉంటే మాత్రం మూడో వన్డే ఆడటం పక్కా. అదే జరిగితే ఇషాన్ కిషన్ పక్కకు తప్పుకోవాల్సిందే. ఇక మరో మార్పు కూడా జరగనుంది. రెండో వన్డే మ్యాచ్ ఆడుతున్న సమయంలో వాషింగ్టన్ సుందర్ తొడ కండరాల గాయానికి గురయ్యాడు. గాయం తీవ్రత దృష్ట్యా అతను మూడో వన్డేలో ఆడే అవకాశాలు లేవు. అతడి స్థానంలో హర్ష్ దూబే తుది జట్టులో ఆడతాడని బీసీసీఐ అధికారికంగా తెలిపింది. రెండో వన్డేలో వాషింగ్టన్ సుందర్ కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఈ విషయాన్ని గిల్ పరోక్షంగా ప్రస్తావించాడు. ఇక ప్రిన్స్ యాదవ్‌ను ఆడించాలనుకుంటే మాత్రం ప్రసిధ్ కృష్ణ తప్పుకోవాల్సి ఉంటుంది. అయితే అది జరుగుతుందా లేదా అనేది చూడాల్సి ఉంది. ఇక మరోవైపు రోహిత్ శర్మపై కూడా చాలా వార్తలే నడుస్తున్నాయి. చివరి వన్డే అంటూ కొందరు.. అబ్బే అదేం లేదంటూ బీసీసీఐ ఖండించడం చకచకా జరిగిపోయాయి. ఇప్పటికే రోహిత్ శర్మ పేరెంట్స్ లండన్ చేరుకున్నారని సమాచారం. ఏదో జరుగుతుందని లేకపోతే పేరెంట్స్ ఎందుకు వెళ్తారంటూ సరికొత్త ప్రచారం మొదలైంది. టీమిండియా తుది జట్టు (అంచనా): శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, శివమ్ దూబే, హర్ష్ దూబే, అక్షర్ పటేల్, బుమ్రా, గుర్నూర్ బ్రార్, ప్రసిధ్ కృష్ణ/ప్రిన్స్ యాదవ్

# రోహిత్ రిటైర్ ప్రచారంలో నిజం లేదు

● బీసీసీఐ ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియా

తొలి రెండు వన్డేల్లో రోహిత్ శర్మ విఫలం అయ్యాడు. దాంతో అతడి రిటైర్మెంట్‌పై వార్తలు జోరుగా వచ్చాయి. మూడో వన్డే చివరిదంటూ కూడా వార్తలు వచ్చాయి. ఇప్పటికే బీసీసీఐ పెద్దలతో రోహిత్ శర్మ సమావేశం అయినట్లు.. వన్డే ప్రపంచకప్ 2027 ప్రణాళికల్లో రోహిత్ శర్మ లేనట్లుగా వార్తలు వచ్చాయి. ఇదే విషయాన్ని రోహిత్ శర్మకు బీసీసీఐ తెలిపినట్లు.. మూడో వన్డే అనంతరం రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వీటిపై బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, 'హిట్‌మ్యాన్' రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలకబోతున్నాడంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై భారత క్రికెట్ నియంత్రణ మండలి స్పష్టత ఇచ్చింది. ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరగనున్న మూడో వన్డే మ్యాచ్ తర్వాత రోహిత్ రిటైర్ అవుతాడంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని బీసీసీఐ ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. మీడియాలో వస్తున్నవన్నీ కేవలం అవాస్తవాలని ఆయన కొట్టిపారేశారు. రోహిత్ శర్మ భవిష్యత్తు గురించి జరుగుతున్న చర్చలపై దేవజిత్ సైకియా పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. "ఆదివారం లార్డ్స్‌లో జరిగే మ్యాచ్ రోహిత్ కెరీర్‌లో చివరి మ్యాచ్ కాదు. జట్టు మేనేజ్‌మెంట్ కూడా ఆ దిశగా ఎలాంటి చర్చలు జరపలేదు. రోహిత్ భారత్ తరపున వన్డేల్లో కొనసాగుతాడు. రాబోయే సిరీస్‌లకు కూడా అతడు అందుబాటులో ఉంటాడు" అని తెలిపారు. వన్డే జట్టులో రోహిత్ రెగ్యులర్ సభ్యుడని, సోషల్ మీడియాలో వచ్చే ఊహాగానాలను అభిమానులు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జట్టు ప్రణాళికల్లో ఉన్నంత కాలం రోహిత్ సేవలు



టీమిండియాకు అందుతాయని స్పష్టం చేశారు. మరోవైపు, రోహిత్ శర్మ భవిష్యత్తుకు సంబంధించిన అంతర్గత సమాచారం మీడియాకు లీక్ కావడంపై బీసీసీఐ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ జట్టుకు సంబంధించిన విషయాలపై మీడియాతో సంభాషించవద్దని బోర్డు సెలక్టర్లకు గట్టిగా సూచించింది. ఇప్పటికే టెస్టులు, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ.. 2027 వన్డే ప్రపంచ కప్ గెలవడమే తన తదుపరి లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇప్పటికే కెప్టెన్‌గా టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలను అందించిన రోహిత్, ఆటగాడిగా వన్డే ప్రపంచ కప్‌ను కూడా ముద్దాడాలని చూస్తున్నాడు. అయితే, 40 ఏళ్లకు చేరువవుతున్న రోహిత్ శర్మ స్థానంలో, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను వన్డే జట్టులో సిద్ధం చేయాలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ భావిస్తున్నట్లు ప్రచారం సాగింది. దీనికి తోడు గత రెండు వన్డే మ్యాచ్‌ల్లో రోహిత్ పెద్దగా రాణించకపోవడంతో, గంభీర్-రోహిత్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని, అందుకే లార్డ్స్ వన్డే తర్వాత రోహిత్ వీడ్కోలు పలుకుతాడని ఊహాగానాలు జోరందుకున్నాయి. ప్రస్తుతానికి బీసీసీఐ ఇచ్చిన వివరణతో రోహిత్ భవిష్యత్తుపై అభిమానుల్లో ఉన్న అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి.

# జపాన్ ఓపెన్‌లో చరిత్ర సృష్టించిన పీవీ సింధు



భారత బ్యాడ్మింటన్ స్టార్, తెలుగు తేజం పీవీ సింధు జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నీలో చరిత్ర సృష్టించింది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ చరిత్రలో ఫైనల్‌కు చేరిన తొలి భారత మహిళా షట్లర్‌గా సింధు అరుదైన ఘనత సాధించింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో చైనాకు చెందిన మాజీ ఒలింపిక్ ఛాంపియన్ చెన్ యుఫీయ్‌ను ఓడించి సింధు ఫైనల్‌లో అడుగుపెట్టింది. రెండేళ్ల తర్వాత బీడబ్ల్యూఎఫ్ టూర్ ఫైనల్‌కు చేరడం కూడా సింధుకు ఇదే తొలిసారి కావడం విశేషం. సెమీఫైనల్లో సింధు ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. తొలి గేమ్‌లో చెన్ యుఫీయ్ నుంచి గట్టి పోటీ ఎదురైనా కీలక సమయంలో అద్భుత ఆటతో 21-19 తేడాతో గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లో కూడా ఆధిపత్యం కొనసాగించిన సింధు 15-10 ఆధిక్యంలో ఉండగా యుఫీయ్ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో ఇబ్బంది పడింది. చివరకు ఆమె రిటైర్డ్ హర్ట్‌గా మ్యాచ్ నుంచి తప్పుకోవడంతో సింధు విజేతగా నిలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఈ విజయంతో సింధు మరో ముఖ్యమైన రికార్డును కూడా తన ఖాతాలో వేసుకుంది. చెన్ యుఫీయ్‌పై ఆమె చివరిసారి 2019లో విజయం సాధించింది. ఆ తర్వాత వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇప్పుడు జపాన్ ఓపెన్ సెమీస్‌లో గెలిచి ఆ పరాజయాల పరంపరకు తెరదించింది. దాదాపు ఏడేళ్ల తర్వాత యుఫీయ్‌పై మరోసారి విజయం నమోదు చేయడం సింధుకు ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచింది. మ్యాచ్ ప్రారంభంలో యుఫీయ్ కొంత ఆధిక్యం సాధించినా సింధు వెంటనే పుంజుకుంది. వరుసగా నాలుగు పాయింట్లు సాధించి 10-5తో ముందంజ వేసింది. అయితే చైనా స్టార్ కూడా పోరాటాన్ని కొనసాగిస్తూ స్కోరును సమం చేసే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య 51 షాట్లతో సాగిన సుదీర్ఘ ర్యాలీ ప్రేక్షకులను అలరించింది. మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో స్కోరు 19-19 వద్ద సమమైంది. అలాంటి ఒత్తిడి పరిస్థితుల్లో సింధు తన అనుభవాన్ని ప్రదర్శించి వరుస రెండు పాయింట్లు సాధించి తొలి గేమ్‌ను గెలుచుకుంది. రెండో గేమ్‌లో సింధు మరింత దూకుడుగా కనిపించింది. నెట్ దగ్గర చురుకైన ఆటతో పాటు క్రాస్ డ్రాప్ షాట్లతో యుఫీయ్‌ను ఇబ్బంది పెట్టింది. విరామ సమయానికి 11-7తో ఆధిక్యంలో నిలిచిన సింధు, ఆ తర్వాత కూడా అదే జోరు కొనసాగించింది. స్కోరు 15-10 వద్ద ఉండగా యుఫీయ్ గాయం తీవ్రత పెరగడంతో మ్యాచ్‌ను కొనసాగించలేక వెనుదిరిగింది. ఈ విజయంతో పీవీ సింధు రెండేళ్ల నిరీక్షణకు ముగింపు పలికింది. ఆమె చివరిసారి 2024లో సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ టోర్నీలో ఫైనల్ ఆడి టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత పలు టోర్నీల్లో మంచి ప్రదర్శనలు చేసినప్పటికీ ఫైనల్‌కు చేరలేకపోయింది. ప్రస్తుతం జపాన్ ఓపెన్‌లో ఫైనల్‌కు చేరడం ద్వారా మళ్లీ తన పాత ఫామ్‌ను అందుకుంటున్న సంకేతాలు ఇచ్చింది.

# ఫుట్‌బాల్ చరిత్రలో కొత్త అధ్యాయం



ఫిఫా అధికారిక ప్రకటన ప్రకారం, జులై 19న న్యూయార్క్-న్యూజెర్సీ స్టేడియంలో జరిగే స్పెయిన్ జం అర్జెంటీనా ఫైనల్ విజేత జట్టు సభ్యులు బెస్పోక్ (కస్టమ్) చాంపియన్‌షిప్ రింగ్స్‌ను అందుకోనున్నారు. ఇవి ఫిఫా పోటీల్లో ఇప్పటివరకూ ఎప్పుడూ ఇవ్వని మొదటి రింగ్స్. రింగ్ ఒక వైపు ఫిఫా వరల్డ్ కప్ ట్రోఫీనీ, మరో వైపు విజేత జట్టు గుర్తింపును ప్రతిబింబించేలా డిజైన్ చేశారు. బంగారు రంగులో, నీలి సఫైర్స్, డైమండ్స్‌తో అలంకరించిన ఈ రింగ్స్ అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. మొత్తం 2,026 లిమిటెడ్ ఎడిషన్ రింగ్స్ తయారుచేశారు. వీటిలో 30 రింగ్స్.. విజేత జట్టు సభ్యుల (ప్లేయర్స్, స్టాఫ్) కోసం రిజర్వ్ చేశారు. మిగిలిన సుమారు 1,996 రింగ్స్ ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ కోసం అమ్మబోతున్నారు. ఇప్పటి వరకు అధికారిక ధర ప్రకటించలేదు. ఒక్కో రింగ్ సుమారు వి25,000 (సుమారు ?21 లక్షలు) ఉండవచ్చని అంచనా ఉంది. బంగారు, డైమండ్స్, సఫైర్స్‌తో తయారైన లగ్జరీ రింగ్ కాబట్టి ధర ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ప్రతి రింగ్ ఇండివిడ్యువల్‌గా నంబర్ చేసినది. ఇది టోర్నమెంట్‌ను స్మరించుకోవడానికి ఒక ప్రత్యేక సంకేతం. ఫిఫా ఈ చర్యను అమెరికన్ స్పోర్ట్స్‌లోని చాంపియన్‌షిప్ రింగ్స్ సంప్రదాయం నుంచి ప్రేరణ పొంది ప్రవేశపెట్టింది. ఈ అప్‌డేట్ ఫుట్‌బాల్ ప్రపంచాన్ని కదిలించింది. కొందరు ఫ్యాన్స్ దీనిని స్వాగతించగా, మరికొందరు ఫుట్‌బాల్‌కు అమెరికన్ ఇన్‌ఫ్లుయెన్స్ అని విమర్శించారు. అయినప్పటికీ, విజేతలు.. ట్రోఫీ, గోల్డ్ మెడల్స్‌తో పాటు ఈ రింగ్స్‌ను కూడా అందుకోవడం చరిత్రాత్మకం అవుతుంది. రింగ్ డిజైన్‌లో ఫిఫా వరల్డ్ కప్ లోగో, తద్వారా ఈ రింగ్ ప్రత్యేకమైనదిగా గుర్తింపు పొందుతుంది. ఈ ప్రకటన ఫిఫా ఆర్గనైజేషన్ ద్వారా జూలై 16-17న వెలువడింది. ఈ టోర్నమెంట్.. హోస్ట్ దేశాలైన కెనడా, మెక్సికో, ఖూూలో జరుగుతోంది. ఫైనల్‌లో స్పెయిన్ (యూరో చాంపియన్స్), అర్జెంటీనా (డిఫెండింగ్ చాంపియన్స్) మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. ఈ రింగ్స్ విజేతల గౌరవాన్ని మరింత పెంచుతాయని ఫిఫా తెలిపింది. ఫ్యాన్స్ ఈ రింగ్స్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇవి కలెక్టర్స్ ఐటెమ్‌గా మారవచ్చు. ఫిఫా ఈ కొత్త ట్రెండ్‌తో వరల్డ్ కప్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాలని భావిస్తోంది. మొత్తంగా, ఇది ఫుట్‌బాల్‌లో ఆధునికీకరణకు ఉదాహరణ.

# రామ్‌చరణ్-సుకుమార్ కాంబో

## ఆర్‌సీ 17 పట్టాలకెక్కనుందని ప్రచారం



ఈ ఏడాది పెద్ది సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్న రాంచరణ్ మరోమారు సుకుమార్‌తో సినిమాకు సిద్దం అవుతున్నారు. వీరి కాంబో రంగస్థలం బాక్సాఫీస్‌ను షేక్ చేసిందని తెలిసిందే. ఈ ఇద్దరి క్రేజీ కాంబోలో మరోసారి ఆర్‌సీ 17సందడి చేసేందుకు రెడీ అవుతోంది. మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఆర్‌సీ17 మూవీ ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయింది. మేకర్స్ త్వరలోనే గ్రాండ్‌గా ఈ సినిమాను షురూ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అన్నీ అనుకున్నట్టు కుదిరితే వచ్చే సెప్టెంబర్‌లోనే సినిమా లాంచ్ కానుందట. అంతేకాదు నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. రంగస్థలం తర్వాత సుకుమార్–రాంచరణ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని వార్తలు రాగా.. మరోవైపు ధురంధర్ శశ్వత్ సచ్‌దేవ్ పేరు కూడా తెరపైకి వచ్చింది. రాంచరణ్ నిర్మాతగా నిఖిల్ హీరోగా నటిస్తోన్న ఇండియా హౌస్ చిత్రానికి కూడా శశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందిస్తున్నాడు.

# ప్రియాంక చోప్రా బర్త్‌డే

## విషెస్ చెబుతూ వారణాసి లుక్ విడుదల



మహేశ్ బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న చిత్రం 'వారణాసి'లో మహేశ్‌కు జోడీగా బాలీవుడ్ నటి ప్రియాంక కనిపించనున్న విషయం తెలిసిందే. మందాకిని పాత్రలో ఆమె సందడి చేయనున్నారు. శనివారం ఆమె పుట్టినరోజు సందర్భంగా సినిమా సెట్‌లోని ఫొటోలను విడుదల చేస్తూ రాజమౌళి పోస్ట్ పెట్టారు. 'ఆమె నవ్వితే అందం.. నవ్వకపోతే నిప్పు కణిక' అనే క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్ కూడా ప్రియాంకకు విషెస్ చెప్పారు. 'మా ఒకే ఒక్క మందాకినికి హ్యాపీ బర్త్‌డే..' అని పోస్ట్ పెట్టారు. ప్రియాంక 'వారణాసి' కోసం 14 నెలల నుంచి షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఇందులో అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చేసినట్లు ఆమె చెప్పారు. ఇక ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ప్రపంచంతో పాటు కాలాల్ని చుట్టేసే సాహసికుడి కథగా ఇది ముస్తాబవుతున్నట్లు తెలిసిందే. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈ ఏడాది అక్టోబర్ నాటికి చిత్రీకరణ పూర్తి చేసి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ప్రియాంక చోప్రా ఫొటోస్ రిలీజ్ నేపథ్యంలో సోషల్ మీడియాలో మరోసారి ఆసక్తికర ప్రచారం మొదలైంది. మహేశ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 9న వారణాసి తొలి గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు అభిమానులు, ఫ్యాన్ పేజీలు పెద్ద ఎత్తున పోస్టులు చేస్తూ హల్‌చల్ చేస్తున్నాయి. 'బాబు బర్త్‌డేకు భారీ సర్‌ప్రైజ్', 'బాబు బర్త్‌డేకు గ్లింప్స్ లోడింగ్'. 'ఆగస్టు 9న ఇంతకుముందెన్నడూ చూడని హైప్ చూడబోతున్నారు' అంటూ అభిమానులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు షేర్ చేస్తున్నారు. దీంతో హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండింగ్‌లో ఉన్నాయి.

# ఇన్‌స్టాలో దుమ్మురేపిన ఫౌజీ

## ఫస్ట్‌లుక్ విడుదల కాగానే 5.33 లక్షల లైక్స్



రెబల్ స్టార్ ప్రభాస్ సినిమా అంటే థియేటర్లలో మాత్రమే కాదు, సోషల్ మీడియాలోనూ అభిమానుల సందడి ఏ స్థాయిలో ఉంటుందో మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలైన ఫౌజీ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును నమోదు చేసి, భారతీయ సినీ ప్రమోషన్లకు కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. తాజా గణాంకాల ప్రకారం, 'ఫౌజీ' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తొలి 24 గంటల్లోనే ఏకంగా 5.33 లక్షల షేర్లు సాధించింది. దీంతో ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధికంగా షేర్ చేయబడిన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌గా ఇది కొత్త రికార్డును సృష్టించింది. అభిమానులు ఈ పోస్టర్‌ను భారీ స్థాయిలో షేర్ చేస్తూ సోషల్ మీడియాలో ఒక డిజిటల్ వేడుకలా మార్చేశారు. ఈ రికార్డు ప్రభాస్ డిజిటల్ క్రేజ్‌కు మరో నిదర్శనంగా మారింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈసారి ప్రభాస్ మరో హీరో రికార్డును కాదు, తన సొంత రికార్డునే బద్దలు కొట్టారు. గతంలో 'స్పిరిట్' ఫస్ట్ లుక్ పోస్టర్ 5.19 లక్షల షేర్లతో అగ్రస్థానంలో ఉండగా, ఇప్పుడు 'ఫౌజీ' దానిని అధిగమించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో సోషల్ మీడియాలో ప్రభాస్ ఆధిపత్యం మరింత బలపడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పోస్టర్ అభిమానులను అంతగా ఆకట్టుకోవడానికి ప్రధాన కారణం అందులో కనిపించిన ప్రభాస్ లుక్. ఒక వార్ ÷ట్ లో గాయాలతో కూర్చుని ఉన్న ఆ రూపం చాలా క్రేజీగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి అప్‌డేట్‌కు సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఫస్ట్ లుక్‌తో వచ్చిన ఈ రికార్డు సినిమా చుట్టూ ఉన్న హైప్‌ను మరింత పెంచింది. ప్రభాస్ అభిమానులతో పాటు, సినీ ప్రేక్షకులు కూడా ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పీరియడ్ వార్ డ్రామాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ప్రభాస్ పవర్‌ఫుల్ రోల్ లో తెరకెక్కుతున్న ఈ మూవీ డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, సోషల్ మీడియాలో ఇప్పటికే 'ఫౌజీ' సృష్టిస్తున్న సంచలనం చూస్తుంటే, ఈ సినిమా కోసం అభిమానులు ఎంత ఆసక్తిగా

# మరోమారు వార్తల్లో నటి నమిత

## స్లిమ్‌గా మారిన ఫోటోలతో నెటిజన్ల ఆసక్తి



ఒకప్పుడు టాలీవుడ్, కోలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించిన నమిత ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటూ కుటుంబ జీవితంలో బిజీగా గడుపుతున్న ఆమె.. తాజాగా తన ఫిట్‌నెస్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు.ఒకప్పుడు బొద్దుగా కనిపించిన నమిత.. ఇప్పుడు పూర్తిగా స్లిమ్‌గా మారి అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నారు. జిమ్‌లో కఠినంగా వర్కౌట్స్ చేస్తున్న వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. మీ మనసు ఏదైతే నమ్ముతుందో.. మీ శరీరం దానినే అనుసరిస్తుంది అనే సందేశాన్ని కూడా ఆ వీడియోకు జత చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో అభిమానులు, నెటిజన్లు వరుసగా కామెంట్లు చేస్తున్నారు. ఇంత స్లిమ్‌గా మారారు ఏంటి?, నిజంగా ఇది నమితేనా?, స్టైలిష్ లుక్ అదిరిపోయింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. చాలా మంది ఆమె కొత్త లుక్‌ను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నమిత సినీ ప్రయాణాన్ని పరిశీలిస్తే.. కన్నడ, తమిళ, తెలుగు, హిందీ భాషల్లో పలు చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగులో 'సొంతం' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఆమె.. 'ఒక రాజు ఒక రాణి', 'ఓ రాధ ఇద్దరు కృష్ణుల పెళ్లి', 'బిల్లా', 'నాయకుడు', 'సింహా', 'మన్యం పులి' వంటి చిత్రాల్లో నటించారు. ముఖ్యంగా బాలకృష్ణ నటించిన 'సింహా' సినిమాలో ఆమె గ్లామర్, నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పెళ్లి అనంతరం సినిమాలకు విరామం ఇచ్చిన నమిత గత కొన్నేళ్లుగా పూర్తిగా కుటుంబ జీవితానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే తాజాగా ఆమె ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టి సరికొత్త లుక్‌లో కనిపించడంతో.. త్వరలోనే మళ్లీ వెండితెరపై రీఎంట్రీ ఇవ్వబోతున్నారా? అనే చర్చ సినీ వర్గాల్లో మొదలైంది. అయితే దీనిపై నమిత నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# బేబీ బంప్‌తో రెబా మోనికా



తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సామజవరగమన' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న మలయాళ ముద్దుగుమ్మ రెబా మోనికా జాన్. తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, సహజమైన నవ్వుతో సౌత్ ఇండియాలో ప్రత్యేకమైన క్రేజ్ సంపాదించుకున్న ఈ నటి, తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. థాయిలాండ్‌లోని పుకెట్ బీచ్ రిసార్ట్‌లో రెడ్ కలర్ ప్రింటెడ్ మ్యాక్సీ డ్రెస్ ధరించి, తన బేబీ బంప్‌ను చూపిస్తూ ఆమె దిగిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.ఆ హీరోయిన్ స్ట్రాంగ్ మెసేజ్ పెళ్లి తర్వాత కూడా కెరీర్‌లో దూకుడు: మోడలింగ్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న రెబా మోనికా జాన్ ట్రెడిషనల్ శారీస్ అయినా, మోడ్రన్ వెస్ట్రన్ వేర్ అయినా చాలా స్టైలిష్‌గా క్యారీ చేస్తుంది. ఈమె 2022 జనవరిలో తన చిరకాల మిత్రుడు జోమోన్ జోసెఫ్‌ను వివాహం చేసుకున్నారు. ఇక ఇక పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో ఎంతో యాక్టివ్‌గా ఉంటున్న ఈ బ్యూటీ, తెలుగులో సామజవరగమన తో పాటు మృత్యుంజయ్, మ్యాడ్ స్క్వేర్ వంటి క్రేజీ చిత్రాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంది.ప్రస్తుతం ప్రెగ్నెంట్‌గా ఉన్న రెబా, ద నాకా పుకెట్ రిసార్ట్‌లో వెకేషన్‌ను ఫుల్‌గా ఎంజాయ్ చేస్తోంది. అక్కడ బీచ్ ఒడ్డున వైబ్రెంట్ రెడ్ ప్రింటెడ్ స్ట్రాపీ మ్యాక్సీ బీచ్ డ్రెస్ ధరించి సరికొత్తగా ఫోటోలకు పోజులిచ్చింది. హై లెగ్ స్లిట్ ఉన్న ఈ డ్రెస్‌లో ఆమె తన మెటర్నిటీ లుక్‌ను ఎంతో కాన్ఫిడెంట్‌గా ప్రదర్శించింది. ఇక ఇక ఆమె ముఖంలో కనిపిస్తున్న ప్రెగ్నెన్సీ గ్లో చూసి అభిమానులు మురిసిపోతున్నారు. "ప్రెగ్నెన్సీ గ్లో అనేది నిజంగానే అద్భుతం" అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# నాని ప్యారడైజ్‌కు భారీ డిమాండ్



నాచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో భారీ రికార్డ్స్ సృష్టిస్తుంది. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని మరోసారి జతకట్టడంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తుంది. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం.. 'ది ప్యారడైజ్' నైజాం థియేట్రికల్ హక్కులను మైత్రీ డిస్టిబ్యూటర్స్ రూ.37 కోట్లకు సొంతం చేసుకుంది. నాని కెరీర్‌లో ఇప్పటివరకు ఏ చిత్రానికీ ఈ స్థాయిలో నైజాం బిజినెస్ జరగకపోవడంతో ఇది రికార్డు డీల్‌గా నిలిచింది. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీ ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఓటిటిలోకి బాలన్..ది బాయ్



'మంజుమ్మల్ బాయ్స్' చిత్రంతో మలయాళంతో పాటు తెలుగులోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు చిదంబరం. ఆయన దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'బాలన్ - ది బాయ్'. చందు సలీమ్ కుమార్, టొవినో థామస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జులై 31 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది. మలయాళంతో పాటు తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో అందుబాటులోకి రానుంది. హత్య కేసులో జైలుకు వెళ్లిన మహిళ అక్కడ ఓ అబ్బాయికి జన్మనిస్తుంది. శిక్ష పూర్తయి బయటకు వచ్చాక తన గతం గురించి ఎవరికీ చెప్పకుండా మారుపేర్లతో అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఉంటుంది. కల్లోలభరితమైన బాల్యం, ఆ తర్వాత అదృశ్యమైన తన తల్లి కోసం వెతుకుతున్న ఒక టీనేజ్ అబ్బాయి కథగా 'బాలన్ - ది బాయ్' రూపొందింది. మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. సినీ ప్రముఖులు సూర్య, నాగచైతన్య తదితరులు ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com